26-8Pg1exHMNWJQEf.qxd:26-8Pg1exHMNWJQEf.qxd 1/1/02 6:24 AM Page 1

సాహితీ గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 208 పేజీలు: 12 వెల: 6.50


100 ఫైటర్‌జెట్లతో వేల రాకెట్ లాంచర్లు ధ్వంసం

ప్రకంపనలు రేపుతున్న హేమ కమిటీ నివేదిక

5లో

# ఇసుక కొరత రానివ్వం


## • పట్టాభూముల్లో తవ్వుకునే అవకాశం • ఉచిత పంపిణీ విధానాలపై కసరత్తు • పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి అవసరం • గనులశాఖ పోర్టల్ సిద్ధం: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇసుక కొరత లేకుండా అన్ని అవకాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఇసుక ఉచిత పంపిణీ విధానంపై సిఎం చంద్రబాబు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. నిఘా చర్యలను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు, జాతీయ హరిత ట్రెబ్యునల్‌లలో కేసులు కొనసాగుతున్నాయి. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారమే ఇసుక తవ్వకాలు జరగాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఆ నిబంధనల ప్రకారం మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలు త్వరలో మొదలుకానున్నాయి. యంత్రాలతో అక్టోబరు నుంచి ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు అనుమతులు తీసుకుంటున్నారు.. ఈలోపు అన్ని జిల్లాల్లో ఇసుక నిల్వలు తగ్గుతుండటంతో వెంటనే నిల్వలు పెంచడంలో భాగంగా పట్టా భూముల్లో ఇసుకపై గనులశాఖ దృష్టిపెట్టింది.

గతంలో ఎపిఎండిసి ఆధ్వర్యంలో పట్టా భూముల్లో ఇసుక తవ్వి, విక్రయించారు. ఇప్పుడూ అలాగే పట్టా భూముల్లో ఇసుక తవ్వి విక్రయించాలి, ఆ పట్టాదారు టన్నుకు 66 చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. నదీగర్భంలో ఉండే పట్టా భూముల్లోని ఇసుకను ఆ జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయం మేరకు గనులశాఖ ద్వారా తవ్విస్తారు. ఇందులో పట్టాదారులకు చెల్లించే రూ.66, సీనరేజ్ చార్జీలు 88, తవ్వకాలకు అయిన నామమాత్రపు ఖర్చు తీసుకుంటారు. నదీ గర్భంలో పట్టా భూములు ఉండి, అందులో ఇసుక మేటలు ఉన్నవాళ్లు సమ్మతం తెలిపితే వాటిలో ఇసుక తవ్వుతారు. వీటికి పర్యావరణ సంస్థ కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ అనుమతుల అంశాన్ని ఆ జిల్లా గనులశాఖ చూసుకుంటుంది.

నదిగర్భం బయటఉండే పట్టా భూముల్లో ఇసుకను పట్టాదారు తవ్వివిక్రయించుకోవచ్చు. అయితే గనులశాఖ జారీచేసే ఆన్‌లైన్ పర్మిట్ల ద్వారా ఈ ఇసుక విక్రయించాలి. ఎంత ధరకు విక్రయించాలనేది కలెక్టర్ నేతృత్వంలో ఉండే జిల్లాస్థాయి ఇసుక కమిటీ నిర్ణయిస్తుంది. ఈ అంశాన్నే సిఎం చంద్రబాబు రాష్ట్రంలో ఇసుక కొరత తీర్చేందుకు పట్టా భూముల్లో ఇసుక తవ్వేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పట్టా భూముల్లో మేట వేసిన ఇసుకను తవ్వి వినియోగదారులకు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు గనులశాఖ ప్రతిపాదన సిద్ధం చేయగా దీనికి ఈ నెల 28న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తీసుకోనున్నారు. ఆయా స్థానిక సంస్థల ఖాతాలకు వెళ్తుంది. వీటికి పట్టాదారుడే పర్యావరణ అనుమతులు కాలుష్య నియంత్రణ మండలికి ఫీజులు చెల్లించి >>2



## రాష్ట్రంలో 38వేల చెరువుల అభివృద్ధి

### కరవు రహితంగా మార్చేందుకు ప్రణాళికలు

### చెరువులను నదులు, రిజర్వాయర్ల నీటితో నింపేందుకు సమగ్ర కార్యాచరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జలనవరుల శాఖను ప్రణాళికల రూపకల్పన దిశలో ఆదేశాలు జారీ చేసారు. అన్ని చెరువులను నీటితో నింపాలని జలవనరుల శాఖకు దిశానిర్దేశం చేస్తున్నారు. పభుత్వ లక్ష్యాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను బేరీజు వేసుకొని, ఏం చేస్తే అన్ని చెరువులను నింపొచ్చు తద్వారా సాగు, తాగునీటిని అందుబాటులోకి తేవచ్చో అధికారులతో చర్చించారు. అక్కడ వ్యక్తమైన ఆలోచనల మేరకు అన్ని జిల్లాల్లోని మంచినీటి చెరువులను సమీపంలోని నదులు, రిజర్వాయర్ల జలాలతో >>2



## అమరావతిలో 4 మెగా పార్కులు

### -మంత్రి నారాయణ

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో నాలుగు మెగా పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం పనులు డిసెంబరులో ఆరంభమవుతాయన్నారు. వీటిని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. అమరావతితో పాటు సీఆర్డీఏ పరిధిలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. అమరావతి తొలిదశ నగర నిర్మాణానికి రూ.50వేల కోట్లు అంచనా వేస్తు >>2



ఆదివారం మహారాష్ట్రలోని జలగాన్‌లో లఖ్‌పతిదీదీ కార్యక్రమంలో మహిళలతో సంభాషిస్తున్న ప్రధాని మోదీ

# మగోన్మాదులకు కళ్లెం

**న్యూఢిల్లీ,ఆగస్టు 25:** దేశంలో మహిళలపై అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించారు. అటువంటి నేరాలకు పాల్పడేవారిని విడిచిపెట్టబోమని హెచ్చరించారు. మహారాష్ట్రలోని లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన మోడీ మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా శిక్షపడేలా చేస్తామని అన్నారు. ఇందుకోసం కఠిన చట్టాలను మరింత పటిష్టపరుస్తున్నామని చెప్పారు. కోల్‌కత్తా వైద్యవిద్యార్థిని హత్యాచారం, బద్లాపూర్ పాఠశాలలో లైంగిక వేధింపుల ఘటనలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి స్పందించారు. మహిళల భద్రత ఎంతో ముఖ్యమైనదని మహిళలపై నేరాలు క్షమించరానివని ప్రతి రాష్ట్రానికి చెపుతున్నానని అన్నారు. నేరస్థులు ఎవ్వరైనా సరే వారిని విడిచిపెట్టేప్రసక్తేలేదు. మహిళలపై నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా శిక్షించేందుకు చట్టాలను మరింత పటిష్టపరుస్తున్నాం అని ప్రధానిమోడీ పేర్కొన్నారు. 2014 వరకూ స్వయం సహాయక సంఘాల ద్వారా >>2

### చట్టాలకు మరింత పదును

### మహిళలపై నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా వదలం: ప్రధాని మోడీ

# రాష్ట్రంలో 'స్పేస్ పార్క్'



ఆదివారం స్పేస్‌కిడ్జ్ ప్రతినిధులతో భేటీ అయిన డి.సిఎం పవన్ కల్యాణ్

### అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశనుంచే అవగాహన పెంపొందిస్తాం

### స్పేస్‌కిడ్జ్ ఇండియా ప్రతినిధులతో డి.సిఎం పవన్ కల్యాణ్ భేటీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్త ప్రతినిధి:** అంతరిక్ష పరిశోధన ఫలాలను సక్రమంగా వినియోగించుకుంటే దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని అటవీ,పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖలను చూస్తున్న రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అటవీ,పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల అభ్యున్నతిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఎపి నుంచి వ్యోమగాములను తీర్చిదిద్దే దిశలో సహకారం అందిస్తామన్నారు.

ఆదివారం సాయంత్రం రష్యాకు చెందిన వ్యోమగామి సెర్గికోర్సకోవ్, స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి అంతరిక్ష పరిశోధనలు,వారు రూపొందించిన శాటిలైట్లు గురించి వివరించారు. ఇటీవల రూపొందించిన అతి చిన్న శాటిలైట్ డిస్ప్లయిర్‌ను చూపించారు. అది ఏలా పనిచేస్తోందో వివరించారు. ఎపిలో అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలంటే స్పేస్ పార్కు ఏర్పాటు చేయాలని స్పేస్‌కిడ్జ్ ఇండియా వ్యవస్థాపకురాలు, సిఇఒ డాక్టర్ కేశన్ కోరారు. స్పేస్ పార్క్ నాసాలో మాత్రమే ఉందని,మన దేశంలో ఎక్కడా లేదన్నాని ఆమె పవన్ వివరించారరు. ఏపీలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అంతరిక్షంపై >>2

## 3 నెలలుగా జీతాల్లేని ఉద్యోగులు

### సంక్షేమంలో సంక్షోభం

**నాయుడుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సంక్షోభం ఏర్పడింది. గురుకులంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతుల్లో పనిచేసే ఉద్యోగులు మూడు నెలలుగా జీతాలందక అష్టకష్టాలు పడుతున్నారు. ఇంటి అద్దె, వ్యక్తిగత అవసరాలు తీర్చుకోలేక తీవ్ర సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొంటూ కుటుంబ బతుకులను >>2



ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో తెలంగాణ టిడిపి నేతలతో సమావేశమైన సిఎంచంద్రబాబు

# తెలంగాణ టిడిపి బలోపేతానికి కృషి

### పాత కమిటీలు రద్దు, త్వరలో కొత్తవి ఏర్పాటు

### ఆన్‌లైన్‌లోనే సభ్యత్వ నమోదుకు శ్రీకారం

### పలువురు నేతలతో చంద్రబాబు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** తెలంగాణలో టిడిపి బలోపేతానికి కృషి చేయనున్నట్లు టిడిపి జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన ఆయన తెలంగాణ టిడిపి నేతలతో సమావేశమయ్యారు. తెలంగాణలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై నేతలతో మాట్లాడారు. పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణలో పార్టీ సభ్యత్వాల సంఖ్యను పెంచడంపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీపై నేతలపై >>2



కౌలాలంపూర్‌లో విజయలక్ష్మి జాడకోసం గాలిస్తున్న దృశ్యం. ఇన్‌సెట్లో విజయలక్ష్మి (ఫైల్)

## మలేసియాలో జాడలేని కుప్పం మహిళ

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కుప్పం మున్సిపల్ పరిధి అనిమిగానిపల్లికి చెందిన విజయలక్ష్మి (40) అనే మహిళ మలేషియా రాజధాని కౌలాలంపూర్ నగరంలో మ్యాన్ హోల్‌లో పడి గల్లంతైన విషయం విదితమే. అయితే విషయం తెలుసుకున్న సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇమ్మిగ్రేషన్ అధికారులతో చర్చించి విజయలక్ష్మి ఆచూకీ కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఆదివారం నాడు సైతం విజయలక్ష్మి ఆచూకీ కోసం కౌలాలంపూర్‌లో అక్కడి ప్రభుత్వ అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. జెసిబి యంత్రాల సాయంతో అక్కడి అధికారులు మ్యాన్‌హోల్‌లో దిగి విజయలక్ష్మి జాడ కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. కాగా విజయలక్ష్మికి చెందిన చెప్పు ఒకటి బురదలో అంటుకుపోయి లభ్యమైనట్లు తెలిసింది.

**బ్రతుకు తెరువుకై వెళ్లి :**

అనిమిగానిపల్లి గ్రామంలో ఉండే ప్రజలు చాలా వరకు జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లి అక్కడ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని >>2

# 'కరెంటు' వెతలను పరిష్కరించండి



ఆదివారం అనంతపురంలో జరిగిన సమావేశంలో తిరుపతిలో జరిగే ధర్నా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

### కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

### సమాన పనికి సమాన వేతనాలివ్వాలి

### సెప్టెంబర్ 5న తిరుపతి సిఎండి కార్యాలయం వద్ద ధర్నా

### యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూరిబాబు

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో :** విద్యుత్ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు డిమాండ్ చేశారు. ఆదివారం అనంతపురంజిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. యునైటెడ్ ఎలక్ట్రిషిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్,నబబి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు సూరిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్ర కుమార్, యూనియన్ నాయకులతో కలిసి సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతిలో సిఎండి >>2

## కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. వాతావరణ ప్రభావంతో కోస్తాంధ్ర రాయలసీమ జిల్లాల్లో వర్షాలు పడనున్నాయని తెలిపింది. వచ్చే 24 గంటల్లో కోస్తా జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. సముద్ర తీరం వెంబడి 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులువ వీచే అవకాశం ఉందని ఐఎండీ సూచించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. కాగా అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరిజిల్లాలు, కర్నూలు, విజయ నగరం, బాపట్ల జిల్లాల్లో భారీ >>2

26-8pg2exHMNWJQE.qxd:26-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:04 AM Page 1





ఆదివారం మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం షిండే

# వేతలను పరిష్కరించండి

>>కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ రంగం మూడు డిస్కంలో ఇపిడిసిఎల్ విశాఖపట్నం, సిపిడిసిఎల్ విజయవాడ, ఎస్పీడిసిఎల్ తిరుపతి పరిధిలో 23500 కాంటాక్ట్ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. పిఎస్ రేట్ కార్మికులు, మీటర్ రీడర్లు, బిల్ కలెక్షన్ ఏజెంట్లు, ఎస్పీఎం హమాలీలు, ట్రాన్స్‌ఫారం రిపేరింగ్ కార్మికులు 6వేల మంది కార్మికులు పని చేస్తున్నారని ట్రాన్స్‌కో జన్కో, డిస్కం మూడు డిస్కంలో పరిధిలో 17500 మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. వీరందరికీ థర్డ్ పార్టీ ద్వారా వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే ఈ కార్మికులందరినీ విలీనం తీసుకుని నేరుగా వారికే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగా రిక్రూట్‌మెంట్ చేసిన పిస్ట్ ఆపరేటర్లకు పాత కార్మికులకు ఇస్తున్న వేతనాలు వీరికి కూడా సమాన వేతనాలు చెల్లించాలన్నారు.

తెలంగాణప్రభుత్వం అమలుచేస్తున్న విధానాన్ని రాష్ట్రంలోకూడా అమలు చేసి కాంట్రాక్ట్ కార్మికులందరినీ విలీనం చేసుకుని వేతనాలు, డి.ఎ, హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాచ్‌మెన్లను ప్రతి సబ్ స్టేషన్లలో నియమించాలని కోరారు. నైపుణ్యత లేని వాచ్‌మెన్లను ఫీల్డ్‌లో వినియోగించడంవల్ల ఎక్కువగాప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాచ్‌మెన్‌లను సబ్‌స్టేషన్‌లనే పని చేయించాలని కోరారు. ఇపిఎఫ్ ఈఎస్‌ఐ చట్టాలు అమలు చేయాలని కార్మికులకు ఈపీఎఫ్ ఈఎస్ఐ చెల్లించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని వారి కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా స్టోర్‌లో పనిచేస్తున్న హమాలీలు ఎనిమిది సంవత్సరాలుగా పని చేస్తున్నారని వారిని పని చేసుకునేలా అప్పగించాలని డిమాండ్ చేశారు. విఆర్‌లు పని చేస్తున్న బిల్ కలెక్టర్లు, రెవెన్యూ క్యాషియర్లకు ఎలాంటి ప్రభుత్వ సెలవులు మంజూరు చేయకుండా పని ఒత్తిడి వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సెలవుల్లో పని చేస్తే క్యాంపెన్సర్ లెటర్ ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్న వాటిని అధికారులు తుంగలోపు తొక్కడం సరికాదన్నారు. వారికి ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 1998, 2002 సంవత్సరాలలో సిఐటియు అనుబంధ సంఘం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటం చేయడం వల్ల 6వేల మందిని రెగ్యులర్ చేశారని, 2007లో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి హయాంలో 7014 మందిని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేశారని గుర్తు చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే దిశలో అడుగులు వేస్తోందని అదాని అంబానీవంటి కార్పొరేట్ దిగజాలకు అప్పగించేందుకు కుట్ర చేస్తోందన్నారు. విద్యుత్ రంగం ప్రైవేటీకరణ జరిగితే ప్రజలపై భారాల పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ రంగం కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగం ఎంతో కీలకమైన వ్యవస్థని వాటిని పటిష్టం చేసేందుకు ప్రభుత్వాలు కృషిచేయాలని తెలిపారు. సాధించడానికి సమస్యలు పరిష్క రించుకోవడానికి ఐక్యపోరాటాలే మార్గమని కార్మి కులు అందరూ ఐక్యంగా పోరాడాలని సెప్టెంబర్ 5న తిరుపతిలో సీఎండి కార్యాలయం ఎదుట చేపడుతున్న ధర్నాకు హాజరై విజయవంతం చేయాలనిడిమాండ్ చేశారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.

# ఇసుక కొరత రానివ్వం

>> అనుమతులు తెచ్చుకోవాలి. తర్వాత తవ్వకాలు మొదలవుతాయని గనులశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇసుక అవసరమైనవాళ్లు ఆన్‌లైన్ ద్వారానే బుకింగ్ చేసుకునేలా గనులశాఖ పోర్టల్‌ను సిద్ధం చేస్తోంది. వచ్చే నెల 11 నుంచి దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సాధారణ వినియోగదారులు బల్క్‌గా ఇసుక అవసరమైన గుత్తేదారులు, బిల్డర్లకు వేర్వేరుగా బుకింగ్ ఆప్షన్ కల్పించనున్నారు. సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సగటున 75-80 వేల టన్నుల ఇసుక వినియోగం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం సగటున నిత్యం 40వేల టన్నుల ఇసుక వినియోగదారులు తీసుకెళ్తున్నారు. వర్షాలు తగ్గాక నవంబరు డిసెంబరు నుంచి ఇసుకకుడిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు.

# రాష్ట్రంలో 'స్పేస్ పార్క్'

>> అవగాహన పెంచవచ్చని అన్నారు. వారితో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అందుకు తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఆధునీక వైజ్ఞానిక అభివృద్ధి సిఎం చంద్రబాబు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. వైజ్ఞానిక రంగంలో ఏపీ అనేక ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. నైపుణ్య రంగాల్లో యువతకు శిక్షణను అందిస్తుందన్నారు. తద్వారా వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీస్తుందన్నారు. రష్యా వ్యోమగామి సెర్గికోర్స కోవ్ పవన్ సత్కరించి. చంద్రయాన్-3 రాకెట్ నమునాను అందించారు. స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు యజ్ఞసాయి. ఎస్‌బి అర్జునర్, సాయితన్య తదితరులను డి.సిఎం పవన్ కల్యాణ్ ఘనంగా సత్కరించారు.

# 3 నెలలుగా జీతాల్లేని ఉద్యోగులు

>> ఛిద్రం చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 185 సాంఘిక సంక్షేమ గురుకులాల్లో లక్షమందికి పైగా బాలబాలికలు విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు తల్లిదండ్రుల పాత్రను సైతం పోషిస్తున్న 20 వేల మంది ఉద్యోగులు గడచిన జూన్, జూలై మాసాలతో పాటు ఆగస్టు నెల పూర్తి కావస్తున్నా జీతాల జాడ కనుచూపు మేరకు కనిపించకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారాయి. దీంతో ఇంటి అద్దె, కిరాణా షాపుల్లో సామానులు కూడా కొనుగోలు చేయలేని దయనీయ పరిస్థితి ఎదుర్కొంటూ దుర్భర జీవనం గడుపుతున్నారు. గురుకులంలో విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన గురువులు ఎక్కడ అప్పులు పుడతాయని ఎదురు చూడటం పట్ల పలువురు కన్నీటి పర్యంతమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నిరకాల ఉద్యోగులకు ప్రతినెలా 1 నుంచి 5వ తేదీలోగా జీతాలిస్తామన్న మాటలు ఆచరణలో అమలు కాకపోవడంతో గురుకుల ఉద్యోగులు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పనిచేసే సిబ్బందికి తక్షణం జీతాలు విడుదల చేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని పార్టీలకు అతీతంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.



ముంబయిలో నవరాత్రి ఉత్సవాలకు భారీ గణేశ ప్రతిమలను తరలిస్తున్న దృశ్యం

# 4 మెగా పార్కులు

>> న్నట్లు స్పష్టం చేసారు. రాజధానిలో ఆహ్లాదకరమైన ఉద్యానవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజధానికి వచ్చే వారికి ఆహ్లాదాన్ని పంచేందుకు బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో పర్యాటక ప్రాజెక్టులను చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఆరు నెలలో రాజధానిలో నాలుగు పెద్ద పార్క్‌లు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 300 ఎకరాల్లో శాఖమూరులో సెంట్రల్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. శాఖమూరు, అనంతవరం, నీరుకొండ ప్రాంతాల్లో సుందరమైన రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. శాఖమూరు సెంట్రల్ పార్క్‌లో బోటింగ్‌కు అనువుగా 50 ఎకరాల్లో రిజర్వాయర్‌ను నిర్మించి పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నీరుకొండలో 500 ఎకరాల్లో వాటర్ లేక్స్ ఏర్పాటుకు సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సచివాలయం ముందు 21 ఎకరాల్లోక మల్కాపురం పార్కులను ఏర్పాటు చేసి వీటిలో విభిన్న రకాల ఔషద మొక్కలను పెంచుతున్నామని మంత్రి నారాయణ వివరించారు.

# టిడిపి బలోపేతానికి కృషి

>> చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కాగా, తెలంగాణ టిడిపిలో ఇప్పుడున్న అన్ని కమిటీలను రద్దు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో కొత్త కమిటీలను నియమిస్తామని తెలిపారు. ఆన్‌లైన్‌లో సభ్యత్వాల నమోదుకు కార్యకర్తలు ఉత్సాహం చూపించాలని పిలుపునిచ్చారు. టిడిపిలో యువతను ప్రోత్సహిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. యువరక్తంతో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి హైదరాబాద్ వస్తానని అందరి అభిప్రాయాలు తీసుకుంటానని తెలిపారు. కష్టపడిన వారికే పార్టీలో ప్రాధాన్యత అని తేల్చి చెప్పారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చంద్రబాబు వెల్లడించారు.

# భారత్ నెట్ మౌలిక వసతుల కల్పన పెంచండి

## కేంద్రాన్ని కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత్ నెట్ మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు 35 లక్షల కస్టమర్ ప్రిమిసెస్ ఎక్విప్‌మెంట్ బాక్సుల్ని సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరినట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో భారత్‌నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక అందజేశారు. భారత్‌నెట్ ఫేజ్ 2లో భాగంగా ఐపీ మల్టీప్రోటోకాల్ లేబుల్ స్విచ్చింగ్ టెక్నాలజీ కోసం కేంద్రం రూ.635 కోట్లు రియింబర్స్ చేయనున్నట్లు తెలిపారు. ఈ పెండింగ్ బిల్లుల్ని మంజూరు చేయాలని కోరారు. ఎపిఎస్‌ఎఫ్‌ఎల్ కింద 9.7 లక్షల కనెక్షన్లు ఉన్నాయని వాటిలో 5 లక్షలు క్రియాశీలకంగా ఉన్నట్లు తెలిపారు ఇవికాకుండా 6200 పాఠశాలలు, 1978 ఆరోగ్య కేంద్రాలు, 11254 పంచాయతీలకు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కంద్రాన్ని కోరింది. భారత్ నెట్ ద్వారా గ్రామీణ, పట్టణ, నగరాలల్లో సాంకేతికపరమైన అభివృద్ధికి మంచి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.. ఇందుకు సంబంధించి కేంద్రసహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు క్రియాశీలక బాధ్యతను అప్పగించామన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల నుంచి అంటే క్షేత్ర స్థాయి నుంచి రాజధాని వరకు అన్ని స్థాయిలో శాస్త్ర సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేస్తామన్నారు. 'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు ఈ విషయాన్ని తెలిపారు. ప్రతి రంగంలో సాంకేతిక సమాచార వ్యవస్థను క్రియాత్మకంగా అభివృద్ధి చేస్తామన్నారు. భూములు విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్‌మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్‌లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయింటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆక్రమణకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. సిఎం చంద్రబాబు నాయుడుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్‌తో పారిశ్రామికవేత్తలకు పాజిటివ్ సంకేతం ఇప్పటికే వెళ్లిందన్నారు. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 313370
2nd Prize Rs.7000/- 21677
3rd Prize Rs.3500/-
02076 13954 20890 22743 28518
29566 32610 66160 75213 88181
4th Prize Rs.200/-
0049 1231 1822 2656 4168
4536 4746 6482 7858 8630
5th Prize Rs.100/-
1150 1489 3019 4927 5430
6256 6915 7991 8299 8746
6th Prize Rs.50/-
0058 1613 2991 5270 6635 8418
0083 1620 3134 5321 6949 8431
0325 1648 3138 5335 7073 8528
0388 1751 3142 5399 7085 8749
0480 1818 3256 5418 7234 8816
0532 1930 3448 5523 7274 8935
0611 2147 3702 5533 7362 8984
0643 2242 3929 5637 7401 9126
0650 2407 4041 5639 7518 9421
0738 2518 4319 5689 7692 9485
0765 2581 4707 6065 7734 9500
0877 2583 4804 6066 7747 9599
0895 2655 4851 6124 7926 9790
1114 2718 4978 6175 7960 9909
1151 2835 5073 6362 7975 9936
1356 2985 5147 6522 8016
1592 2990 5231 6611 8148

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 854806
2nd Prize Rs.7000/- 78257
3rd Prize Rs.3500/-
01390 02792 11992 24343 68454
73757 77523 80438 91808 93461
4th Prize Rs.200/-
0200 1867 2161 3136 5543
5948 7769 8553 9800 9949
5th Prize Rs.100/-
0000 0377 0640 2947 4341
6305 6475 8498 9050 9691
6th Prize Rs.50/-
0084 2219 3474 4480 6253 8719
0249 2372 3556 4689 6448 8938
0286 2383 3572 4984 6523 8952
0535 2409 3708 5264 6591 8965
0793 2587 3740 5280 7002 9069
0865 2638 3749 5362 7028 9080
0874 2688 3785 5438 7216 9188
0926 2785 3864 5476 7291 9299
0975 2801 3884 5529 7409 9412
1089 2809 3997 5535 7557 9597
1255 2833 4113 5692 7561 9729
1554 2944 4200 5715 7707 9796
1733 3030 4226 5962 7843 9822
1876 3115 4232 6074 7898 9917
1932 3137 4373 6089 8103 9921
1944 3155 4424 6195 8324
2129 3418 4431 6209 8502

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 926285
2nd Prize Rs.7000/- 44344
3rd Prize Rs.3500/-
06373 10613 12623 21752 31453
34047 38496 61196 83545 86624
4th Prize Rs.200/-
1959 2235 3258 4807 4905
5778 6536 7590 8594 9865
5th Prize Rs.100/-
2221 2322 2429 3160 5402
5814 6838 8314 9516 9572
6th Prize Rs.50/-
0064 2077 3893 5065 6583 8194
0076 2115 3969 5171 6723 8240
0271 2158 4019 5361 6799 8289
0663 2248 4026 5520 6898 8653
0673 2332 4130 5548 6911 8757
0890 2375 4202 5632 6936 8776
1010 2633 4270 5645 6978 8818
1017 2676 4299 5660 7058 8853
1051 2789 4345 5683 7127 8950
1136 3141 4462 5699 7208 9048
1188 3173 4501 5944 7295 9309
1316 3312 4594 5945 7350 9318
1322 3338 4642 6000 7440 9556
1404 3356 4694 6150 7447 9665
1629 3574 4843 6329 7715 9733
1935 3743 5048 6443 7865
2001 3864 5060 6496 8056

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 474987
2nd Prize Rs.7000/- 31920
3rd Prize Rs.3500/-
08217 16592 22669 32802 44982
52218 78232 95076 98039 99096
4th Prize Rs.200/-
2157 2477 3444 3999 6619
7298 7594 8716 9728 9958
5th Prize Rs.100/-
0147 1844 2296 2863 3791
6330 7879 7908 8969 9842
6th Prize Rs.50/-
0065 2688 4683 6327 7319 9093
0315 2827 4687 6332 7370 9118
0360 2918 4715 6371 7484 9133
0424 2955 5015 6399 7485 9146
0783 3101 5045 6465 7664 9183
0787 3359 5062 6634 7783 9197
0795 3633 5121 6767 7827 9200
0884 3687 5196 6786 7858 9307
0910 3996 5240 6841 7935 9368
0986 4001 5271 6912 8023 9409
1131 4007 5335 6995 8438 9413
1142 4252 5421 7001 8458 9450
1253 4278 5501 7081 8695 9832
1771 4460 5510 7137 8873 9880
2591 4468 5710 7178 8929 9887
2602 4507 5884 7189 8999
2605 4573 6104 7291 9040

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 315675
2nd Prize Rs.7000/- 38853
3rd Prize Rs.3500/-
13553 27411 33832 40810 55195
67822 72031 76047 77244 96327
4th Prize Rs.200/-
0018 0026 1364 4459 4631
4655 5307 7019 7779 9245
5th Prize Rs.100/-
0129 2603 3092 4480 7445
8654 8741 8985 9502 9902
6th Prize Rs.50/-
0015 1647 2928 4822 6186 7703
0149 1651 2959 4841 6465 7741
0382 1722 3025 4999 6556 7773
0721 1746 3119 5040 6560 7831
0724 1874 3177 5137 6675 7992
0801 1951 3319 5161 6759 8054
0811 2080 3363 5190 6863 8107
0848 2118 3414 5281 6934 8141
0994 2229 3879 5388 6968 8264
1011 2258 3989 5497 7153 8372
1079 2476 4046 5511 7250 8651
1138 2583 4140 5517 7395 8795
1168 2693 4147 5598 7454 9128
1209 2713 4150 5688 7468 9134
1302 2826 4232 5978 7494 9296
1598 2876 4500 6028 7562
1644 2915 4780 6110 7584

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 589294
2nd Prize Rs.7000/- 55543
3rd Prize Rs.3500/-
00586 04053 08398 14630 39383
40461 50903 86984 94389 95849
4th Prize Rs.200/-
0037 0507 1350 1797 3912
6289 7959 8306 8411 9032
5th Prize Rs.100/-
0002 0022 0100 3654 5484
6872 7474 9230 9591 9699
6th Prize Rs.50/-
0174 2296 3776 5462 6952 8331
0226 2391 3827 5467 6982 8353
0353 2416 3836 5624 7027 8493
0425 2537 3951 5679 7099 8550
0441 2574 4012 5985 7105 8626
0529 2912 4041 6083 7190 8672
0616 2982 4206 6088 7390 8790
0677 2985 4397 6095 7464 8816
0827 3106 4431 6217 7493 8823
1007 3191 4498 6480 7531 8936
1096 3366 4578 6488 7656 9090
1521 3525 4599 6620 7675 9095
1856 3596 4985 6621 7807 9122
1858 3597 5139 6657 7818 9520
1916 3650 5156 6690 8063 9633
1943 3719 5277 6691 8156
2161 3756 5434 6749 8159

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 754126
2nd Prize Rs.7000/- 38238
3rd Prize Rs.3500/-
01717 09674 24373 31024 48604
50172 54340 70794 72257 89914
4th Prize Rs.200/-
0049 0117 1396 1783 2282
4545 5850 6082 8284 9364
5th Prize Rs.100/-
0202 1803 3608 4079 4146
4558 4713 5637 6522 9060
6th Prize Rs.50/-
0158 2353 3996 5757 7197 8382
0253 2564 4022 5981 7291 8554
0356 2712 4044 6013 7306 8620
0400 3136 4218 6074 7408 8865
0544 3290 4219 6270 7442 8940
0597 3446 4305 6382 7588 8954
0709 3456 4322 6384 7768 9054
0731 3550 4357 6397 7783 9104
0889 3651 4567 6480 7791 9144
1009 3685 4735 6712 8002 9166
1122 3755 4821 6771 8043 9435
1327 3765 4833 6826 8139 9471
1347 3797 4890 6827 8180 9482
1401 3819 5027 6841 8213 9516
2012 3980 5321 6901 8296 9624
2105 3984 5411 6934 8317
2342 3994 5487 7166 8332

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 923848
2nd Prize Rs.7000/- 54033
3rd Prize Rs.3500/-
02157 02669 09577 16770 21698
40597 65758 72446 74801 76604
4th Prize Rs.200/-
1015 1411 1584 2743 4960
5114 6335 8074 8737 9553
5th Prize Rs.100/-
1076 1268 1807 2089 2849
3971 4179 8452 9341 9723
6th Prize Rs.50/-
0036 1382 2516 4041 6177 8608
0224 1397 2598 4327 6388 8799
0289 1405 2613 4432 6408 8808
0461 1431 2709 4570 6418 8931
0554 1458 2813 4581 6552 9040
0577 1522 2870 4646 6781 9160
0689 1566 3026 4768 6954 9175
0744 1740 3089 4799 7026 9202
0848 1750 3344 4857 7414 9250
0931 1915 3418 5097 7428 9418
1032 1940 3518 5117 7563 9549
1068 2010 3667 5284 7709 9829
1146 2184 3713 5294 7881 9842
1260 2271 3723 5438 7998 9917
1274 2370 3724 5627 8259 9969
1317 2401 3761 5769 8482
1340 2475 3951 6095 8523

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 885469
2nd Prize Rs.7000/- 83214
3rd Prize Rs.3500/-
00868 45405 50367 52040 56216
57950 63266 64289 93751 98428
4th Prize Rs.200/-
1177 2621 2814 3445 3866
6204 6902 8800 9502 9512
5th Prize Rs.100/-
0491 1153 1773 2350 4019
4746 4809 4838 9180 9662
6th Prize Rs.50/-
0174 1807 3886 5935 7025 8337
0211 2013 3951 6021 7047 8456
0222 2109 4131 6023 7206 8516
0351 2402 4189 6078 7247 8521
0847 2435 4339 6108 7269 8560
1006 2439 4344 6413 7417 8621
1009 2513 4461 6496 7563 8854
1078 2713 4555 6587 7633 8983
1080 2873 4771 6652 7642 9107
1173 2948 4801 6723 7851 9202
1221 2965 5113 6731 7863 9356
1268 3487 5242 6765 7868 9494
1289 3521 5450 6801 7915 9496
1340 3658 5559 6815 7917 9848
1455 3827 5602 6818 8109 9883
1610 3841 5837 6940 8150
1637 3882 5856 6989 8199

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 685282
2nd Prize Rs.7000/- 41977
3rd Prize Rs.3500/-
17851 28335 39428 41627 52796
63687 74407 85799 96185 96718
4th Prize Rs.200/-
0161 0665 1579 1620 1729
2003 2092 3428 4265 5127
5th Prize Rs.100/-
3642 3776 4412 4450 7126
7173 7787 7969 8332 8647
6th Prize Rs.50/-
0044 1684 3802 5279 6726 8465
0288 2001 3920 5295 6829 8638
0289 2109 3949 5328 6873 8804
0393 2127 4078 5485 6934 8812
0438 2252 4182 5530 7049 9114
0444 2336 4221 5599 7084 9214
0657 2471 4280 5610 7220 9339
0769 2847 4281 5675 7302 9520
0773 3118 4403 5862 7354 9606
0960 3285 4638 5868 7741 9616
1022 3462 4748 6012 7742 9625
1038 3558 4758 6024 7755 9708
1083 3632 4770 6101 7834 9740
1095 3734 4861 6122 7897 9819
1493 3769 5109 6321 8018 9905
1511 3774 5194 6560 8255
1523 3775 5239 6643 8289

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 173835
2nd Prize Rs.7000/- 27866
3rd Prize Rs.3500/-
16323 27430 38452 49381 49854
51661 62728 73693 84776 95686
4th Prize Rs.200/-
1438 2083 2094 2206 2460
3032 3238 5903 9258 9546
5th Prize Rs.100/-
0032 0585 1094 1106 4306
5546 5727 6333 6413 7347
6th Prize Rs.50/-
0028 1425 2900 4434 6281 8579
0037 1506 2995 4505 6328 8628
0191 1514 3011 4554 6370 8722
0307 1656 3119 4679 6401 8763
0322 1761 3174 4770 6511 8875
0423 1785 3258 4832 6865 8894
0548 2060 3303 5150 6952 8944
0645 2124 3505 5305 7136 8959
0821 2292 3526 5316 7345 9121
0825 2442 3624 5495 7364 9133
0839 2453 3643 5527 7502 9144
0908 2468 3810 5630 7803 9289
1065 2469 3903 5654 8011 9878
1218 2636 3905 5669 8175 9913
1243 2751 4105 5733 8183 9989
1321 2851 4408 6035 8249
1390 2854 4433 6142 8268

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 922133
2nd Prize Rs.7000/- 65504
3rd Prize Rs.3500/-
31852 32985 41225 43389 45217
49125 54538 57072 87634 93172
4th Prize Rs.200/-
0953 1807 2710 4358 4948
6195 6669 8514 9670 9998
5th Prize Rs.100/-
0595 0698 0880 2485 3944
4245 4506 6153 9501 9615
6th Prize Rs.50/-
0057 1019 2437 4514 6216 8317
0102 1115 2471 4544 6244 8333
0198 1299 2563 4653 6345 8694
0331 1309 2587 4674 6365 8746
0386 1358 2606 4738 6405 8902
0458 1473 2884 4860 6588 9205
0632 1481 3460 4909 6774 9223
0649 1485 3464 4917 6834 9295
0666 1512 3788 4979 6882 9315
0767 1600 3983 5105 6972 9369
0811 1749 4061 5274 7754 9455
0834 1776 4079 5358 7925 9647
0836 1871 4112 5590 7948 9690
0933 1926 4155 5659 7976 9868
0945 2082 4243 5673 7983 9973
0968 2286 4298 5972 7995
0976 2311 4464 6168 8259

# మగోన్మాదులకు కళ్లెం

>> మహిళలకు 25 వేల కోట్లకంటే తక్కువే ఇచ్చారు. కానీ గత పదేళ్లలో రూ.9 లక్షలకోట్లు ఇచ్చామని అన్నారు. లఖ్‌పతి దీదీ కార్యక్రమం కేవలం మహిళల ఆదాయాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్తు తరాలను శక్తివంతంచేసేందుకు ఉద్దేశించిందని మోడీ అన్నారు. 4.3 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 48 లక్షలమంది లబ్దిదారులకోసం రూ.2500 కోట్ల నిధులను ప్రధానమంత్రి విడుదలచేసారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకోవడంలో మహిళలది కీలక పాత్ర అనిమోడీ వెల్లడించారు. కుటుంబశ్రేయస్సు కోసం మహిళగా ఎంతో తోడ్పాటును అందించినావారికి తగిన సహాయం లభించదన్నారు.

ఇటువంటి పరిస్థితుల్లోనే మహిళల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం ఏటా ప్రయత్నాలుచేస్తోందని ఈక్రమంలో మూడు కోట్లమంది సోదరీమణులను లక్షాధికారులను చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామన్నారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల్లో పనిచేసేవారి వార్షిక ఆదాయం రూ.లక్ష దాటుతుందని అన్నారు. మహిళలపై నేరాలు ఘోరాలు క్షమించరానివాని ప్రతి రాష్ట్రానికి ఈ వేదికద్వారా స్పష్టంచేస్తున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలోని జలగాంవ్‌లో జరిగిన లఖ్‌పతిదీదీ సమ్మేళన్‌లో పాల్గొని ప్రసంగించారు. నాలుగు వ్యవసాయ సీజన్ల రాబడులను సగటున లెక్కించడం లేదా బిజినెస్ సైకిల్స్ గణించితే సగటున నెలకు పది వేలరూపాయలు కనిష్టరాబడి మహిళలకు ఉండాలని ఆవిధంగా మహిళలు స్వయంసాధికారతకు తాము కృషిచేస్తున్నట్లు చెప్పారు.

మహిళలపై నేరాలకు పాల్పడేవారికి చట్టాలను కూడా మరింత శక్తివంతంచేస్తున్నట్లు మోడీ వెల్లడించారు. స్థిరమైన ప్రభుత్వం రావాలన్నా, మరింత ప్రగతిదశలోకి మహారాష్ట్ర వెళ్లాలన్నా మహాయుతి ప్రభుత్వాన్నే మళ్లీ ఎన్నుకోవాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు మరింతప్రకాశించాలంటే మరింతగా పెట్టుబడులు రావాలని, మరింతగా ఉపాధి కల్పన పెరగాలని మోడీ పేర్కొన్నారు.

# చెరువుల అభివృద్ధి

>> నింపేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28,445 చిన్న చెరువులుండగా వీటిలో నీటి నిల్వ సామర్థ్యం 206.22 టిఎంసిలు. ఈచెరువుల కింద సాగయ్యే ఆయకట్టు 25.60 లక్షల ఎకరాలు. ఈ ఏడాది ఆగస్టు ముగియవచ్చినా, రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసినా ఈ చెరువులన్నీ పూర్తిగా నిండలేదు. వీటిలో 76.54 టిఎంసిల నీళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మొత్తం నిల్వ సామర్థ్యంలో ఇది 37.12 శాతం మాత్రమే. ఈ పరిస్థితుల్లో చెరువులన్నీ నింపగలిగితే వాటి పరిధిలోని ఆయకట్టు సాగుకు డోకా ఉండదని, సమీపంలో భూగర్భ జలాలు పెరుగుతాయని పచ్చదనం విస్తరిస్తుందని ప్రభుత్వం యోచిస్తోంది.

చెరువులు నింపేందుకు అధికారులు భిన్న మార్గాలను ప్రతిపాదిస్తున్నారు. తదనుగుణంగా తాజాగా ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ చిన్నవీటి వనరుల విభాగం అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. రాష్ట్రంలో 108 భారీ, మధ్య తరహా ప్రాజెక్టులుండగా వీటి నుంచి సాగు, తాగునీటి సరఫరాకు ప్రత్యేకంగా కాలువల వ్యవస్థ ఉంది. ఈ కాలువల నుంచే నీటిని మళ్లించి సమీప చెరువులను నింపాలన్నది ప్రణాళిక. చెరువుకు సమీపంలో 5 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ప్రధాన కాలువలు ఎక్కడెక్కడ ఉన్నాయో, గుర్తించి అక్కడి నుంచి చెరువు వరకు పిల్ల కాలువలు తవ్వాలి గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించాలి. కొత్తగా తవ్వే కాలువల మార్గంలో రైల్వే లైను, జాతీయ రహదారులను దాటాల్సిన పరిస్థితి రాకూడదు. అటవీ ప్రాంతాలున్నా సాధ్యంకాదు. ఇలాంటి అడ్డంకుల్లేకుండా ప్రభుత్వ భూముల్లోంచే చిన్న కాలువలు పోయేలా భౌగోళికంగా పరిశీలించనున్నారు.

అవసరాన్ని బట్టి కొంత భూసేకరణ చేయడం, తక్కువ ఖర్చుతో నీటిని ఎత్తిపోయడం వంటి అవకాశాలనూ పరిశీలిస్తున్నారు. దీని వలన రాష్ట్రం వలన 38000 చెరువులకు మహర్దశను కలిగించే దిశలో చర్యలు చేపట్టారు.

# భారీ వర్ష సూచన

>> వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. తీర ప్రాంతంలో అలల వేగం పెరుగుతుందన్నారు. అంతర్వేది నుంచి పెరుమల్లపురం, కృష్ణాతీరంలో నాచుగుంట నుంచి పెద్ద గొల్లపాలెం వరకు అతివేగంగా అలలు వస్తాయని వెదర్ డిపార్ట్‌మెంట్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే, నెల్లూరు తీరంలో కోరమాండల్ నుంచి వట్టూరుపాలెం వరకు పశ్చిమ గోదావరి తీర ప్రాంతం అంతటా అతివేగంతో అలలు వాస్తయనిపేర్కొంది. ఈ క్రమంలో మత్స్యకారులు అలర్ట్‌గా ఉండాలని వేటకు వెళ్లొద్దని ఐఎండి అధికారులు సూచనలు చేశారు.

# కుప్పం మహిళ

>> జీవించేవారు. అయితే కోవిడ్ తర్వాత ఈ గ్రామ ప్రజలు విదేశాలకు వెళ్లడం తగ్గించేశారు. ఇటీవలే విజయలక్ష్మితో పాటు ఐదారు మంది పొట్టకూటి కోసం కౌలాలంపూర్ వెళ్లారు. అక్కడ విజయలక్ష్మి ఫ్యాన్సీ ఐటమ్స్ విక్రయించేవారు. అయితే మూడు రోజుల క్రితం విజయలక్ష్మి కౌలాలంపూర్‌లో రోడ్డుపై నడుచుకుని వెళ్తుండగా ఉన్నట్టుండి మ్యాన్‌హోల్‌లో పడిగల్లంతైంది. కాగా విజయలక్ష్మితో పాటు కౌలాలంపూర్ వెళ్లిన వారు కూడా ఆమె జాడకోసం విశేషంగా శ్రమి స్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.2.20,
కృత్తిక మ.3.54,
వర్జ్యం ఉ.7.43-9.18
దు.ము.12.43-1.33,
2) మ.3.14-4.04
రాహుకాలం - ఉ.7.30-9.00

## వారఫలం

మేషం : ఉద్యోగాలలో ప్రమోషన్లు పొందుతారు. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

వృషభం : సంఘంలో గౌరవం పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

మిథునం: ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆస్తి వ్యవహారాలలో అగ్రిమెంట్లు కుదురుతాయి.

కర్కాటకం : రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

సింహం: ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు ఏర్పడుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

కన్య : పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. చర్చ గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

తుల : భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృశ్చికం:పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. శుభవార్తలు.

ధనుస్సు: బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

మకరం: శ్రమాధికంతో కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలం.

కుంభం: పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

మీనం : ఉద్యోగాలలో ఎదురైన చిక్కులు తొలగుతాయి. సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

### ఏపీ మెడ్‌టెక్ జోన్ ఘనత

# మంకీపాక్స్ నిర్ధారణ కిట్

**విజయవాడ ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖనలోని ఏపీ మెడ్‌టెక్ జోన్ మంకీపాక్స్ నిర్ధారణ కిట్‌ను రూపొందించి,అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఈ విషయాన్ని ఆ సంస్థ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించింది. తమ భాగస్వామి ట్రాన్సేషియా దయాగ్నస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎంపాక్స్ వ్యాధి నిర్ధారణకు ఆర్టీ పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. ఎర్బాఎండీఎక్స్ మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ పేరిట కిట్‌ను అభివృద్ధి చేసింది.దీనికి ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి ధ్రువీకరణతో పాటు కేంద్ర ఆరోగ్య కుటుంబసంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి అత్యవసర అనుమతులు మంజూరయ్యాయి ఎంపాక్స్ నిర్ధారణకు దేశీయంగా రూపొందించిన తొలి టెస్టింగ్ కిట్‌ను ఇదేనని శనివారం ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణల్లో భారతదేశం ముందంజలో ఉందనే విషయాన్ని ఇది ప్రతిబింబిస్తోందని మెడ్‌టెక్ జోన్ సీఈఓ డా.జితేంద్ర శర్మ పేర్కొన్నారు. ఆరోగ్యరంగంలో భారతదేశ ప్రతిభను ఇదే తార్కాణమాన్నరు. ఇది రెండు వారాల్లో మార్కెట్లలోకి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొవిడ్ విపత్తు సమయంలో మెడ్‌టెక్ జోన్ ఆరోగ్యరంగానికి అవసరమైన కాన్సంట్రేటర్లు, 100 వెంటిలేటర్లు ఇక్కడ తయారయ్యాయి.

### సీమ మీదుగా

### బెంగళూరు-గుల్బర్గా మధ్య

# వినాయక చవితి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 25 ప్రభాతవార్త:** రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ బెంగళూరు- గుల్బర్గా-బెంగుళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06589 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 05, 06, 07 తేదీల్లో బెంగుళూరు నుంచి రాత్రి 9:15 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:40 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06590 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 06, 07, 08 తేదీల్లో గుల్బర్గా నుంచి ఉదయం 9:35 గంటలకు బయల్దేరి, అదే రోజు రాత్రి 8:00 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం రోడ్, రాయచూరు, యాద్గిర్, వాడి, షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

### టిటిడి పరిపాలన భవనంలో

# అగ్నిప్రమాదానికి వారంరోజులు!

## అసలు కారణాలు తెలియని వైనం



**తిరుపతి,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** మినీ సచివాలయం టిటిడి తిరుపతిలోని ప్రధాన పరిపాలన భవనంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (బైపాస్‌రోడ్డు సబ్‌డివిజన్) కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగి వారంరోజులు కావస్తున్నా అసలు కారణాలు సమాధానం లేని ప్రశ్నగానే మారాయి. గత శనివారం 17వతేదీ మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో పూజల పేరుతో దీపం వెలిగించారని చెప్పిన మాటలు నమ్మశక్యంగా లేకపోగా ఆ సమయంలో పూజలు చేయడం వల్ల దీపం క్రిందజారి మంటలు వ్యాపించాయనే ఘటనపై కూడా ఇప్పటికీ స్పష్టత లేకపోతోంది. అసలు ఈ ప్రమాదం జరగడానికి బాధ్యులెవరనేది విజిలెన్స్,పోలీసుల విచారణ ఎంతవరకు వచ్చిందో కూడా రహస్యమే. ఈ ప్రమాదానికి కారకులెవరు? బాధ్యులెవరనేది? సమాధానం లేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయనేది టిటిడి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో 1,500కోట్లకుపైగా నిధులు దుర్వినియోగం, పక్కదారిపట్టించారని, కమీషన్లు దండుకున్నారనే ఆరోపణలు వేళ, ప్రభుత్వ విజిలెన్స్ విచారణసాగుతున్న సమయంలో టిటిడి డిఇఇ ఎన్.భాస్కర్ 5వ నంబర్ కార్యాలయంలో దీపం వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో ఫైళ్ళు పాక్షికంగా కాలిపోయాయని అధికారులు చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. టిటిడి నిధులతో రోడ్ల నిర్మాణంపై నిధులు వ్యయం, దుబారా నిధుల ఫైళ్ళు కాలిపోయాయానేది సందేహాలు. అయితే ఈ వివరాలన్నీ కంప్యూటరీకరణ చేయడం, ఇ ఫైలింగ్ విధానంలో భద్రంగానే ఉన్నాయని సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఓ శ్రీధర్ అదేరోజు మీడియాకు వెల్లడించడం కొంత ఊరట కలిగిస్తుందా అనేది అర్థంకాని ప్రశ్న.

# భక్తులకు అసౌకర్యం లేకుండా లడ్డూ ప్రసాదాల విక్రయాలు

### మాడవీధుల్లో ప్రవేశ, నిష్క్రమణ సాఫీగా ఏర్పాటు

### అదనపు ఇఒ వెంకయ్య చౌదరి తనిఖీలు




**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి రోజూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు దర్శనానంతరం అసౌకర్యం లేకుండా లడ్డూలు కొనుగోలుచేసేలా చూడాలని ,అందుకు అవసరమైన రీతిలో సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల రద్దీ సమయంలో కూడా లడ్డూకౌంటర్ల వద్ద నిరీక్షణ లేకుండా త్వరితగతిన లడ్డూలు అందించాలన్నారు. అలాగే రానున్న అక్టోబర్‌లో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో మాఢవీదుల్లోకి గ్యాలరీల్లోకి భక్తులు ప్రశాంతంగా ప్రవేశించేలా, తిరిగి బయటకు వెళ్ళేలా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఉండాలన్నారు. ఇక్కడ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. టిటిడి అదనపు ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆదివారం ఉదయం వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ అల్లంసురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్‌తో కలసి లడ్డూకౌంటర్లు, మాఢవీధులను తనిఖీ చేశారు. ఇక్కడ భక్తులు అందుకుంటున్న లడ్డూలు, ఉదయం వేళ కొన్ని కౌంటర్లు పనిచేయకపోవడం, కళ్యాణలడ్డూలు, వడలు భక్తులకు విక్రయాలు తదితరవాటిని నిశితంగా గమనించారు. ఉదయంనుండి రాత్రి వరకు అన్ని కౌంటర్లు పనిచేయాలని పోటు ఎఇఒ శ్రీనివాసులును ఆదేశించారు. లడ్డూకౌంటర్ల వద్ద భక్తుల రద్దీని నియంత్రించేలా చూడాలని ఏవిఎస్ఒను ఆదేశాలిచ్చారు. గరుడసేవరోజు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి సాఫీగా వాహ నసేవతోబాటు మూలవిరాట్టును దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. లడ్డూలను త్వరగా భక్తులకు విక్రయించాలన్నారు.

# సిఎం చంద్రబాబుతో మందకృష్ణ భేటీ



**విజయవాడ ఆగస్టు 25 ప్రభాత వార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మార్యదపూర్వంగా కలిశారు. ఎక్స్‌వేదికగా మందకృష్ణ ఈ విష యాన్ని వెల్లడించారు. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో శనివారం ఈ భేటీ జరి గింది. ఈ సందర్భంగా కృష్ణ మాదిగను సత్కరించారు. ఎస్సీ వర్గీకరణ తాజా రాజకీయ పరిస్థితులపై ఇద్దరూ చర్చించారు.సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఏపీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని మంద కృష్ణ చంద్రబాబును అభ్యర్దిం చారు.గతంలో ఉమ్మడి ఏపీలో చంద్రబాబు నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసారు. న్యాయపరమైన అంశాల రీత్యా మధ్యలో నిలిపి వేసారు.ఈ నేపథ్యంలో ఏస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలరీతిలో తీర్పును ఇచ్చింది. ఈ అంశంపై కొన్ని మార్గదర్శకాలు రూపొందించి అమలు చేస్తామని చంద్రబాబు మంద కృష్ణకు స్పష్టం చేసారు.

# మాదిగల సమస్యల పరిష్కారానికి చర్యలు: మంత్రి మండిపల్లి



మాదిగల ఆత్మీయ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాయచోటి పట్టణం బస్టాండు సమీపంలోని ఎన్జీవో హోంలో ఆదివారం జరిగిన మాదిగల ఆత్మీయ సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్లకు ఎలాంటి భంగం కలగకుండా ఎమ్మార్పీఎస్‌కు కేటాయించిన ఉద్యోగాలు మీకే దక్కేటట్లు చర్యలు చేపడతామన్నారు. మాదిగల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. రాబోయే రోజుల్లో రాయచోటి పట్టణంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.



## కొత్తపేటలో సందడి చేసిన సినీ హీరో బాలకృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదివారం అం బేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో సందడి చేశారు. స్థానిక ఆర్.ఎస్.బీసీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఒక వివాహ రిసెప్షన్ వేడుకకు ఆయన హాజరయ్యారు. పుల్లేటికుర్రుకు చెందిన ప్రముఖ సిద్ధాంతి కారుపర్తి నాగేశ్వరరావు కుమారుడు రిసెప్షన్ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన బాలకృష్ణను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఈ సందర్భంగా ఆయనకు కొత్తపేట ఎమ్మె ల్యే బండారు సత్యానందరావు, టిడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేనపార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ తదితరులు వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి చిత్ర పటం అందజేసి స్వాగతం పలికారు.

స్వాగతం పలికిన వారిలో కరుటూరి నరసింహారావు, సర్పంచ్ బూసి జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# చిరస్మరణీయులు ఆధునిక మహార్షి నరసింహారావు మాష్టారు

### నరసింహారావు సంస్మరణ సభలో పలువురు ప్రముఖులు




కెఆర్‌ఎల్ నరసింహారావు సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** అధ్యయనం, భోదలతోపాటు ఆచరణను ఆదర్శంగా అందిస్తూ వేలాదిమంది శిష్యుల హృదయాల్లో కొలువుతీరిన మహామనిషి, ఆధునిక మహర్షి నరసింహారావు మాష్టారు అంటూ పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు శ్లాఘించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాలలో హెడ్‌ఆఫ్‌ఇంగ్లీష్ అధ్యాపకునిగా పనిచేసి విశ్రాంత జీవితం గడుపుతూ ఇటీవల కన్నుమూసిన కెఆర్‌ఎల్ నరసింహారావు సంస్మరణ సభ ఆదివారం ఉదయం గం.11ల నుండి మధ్యాహ్నం గం.3ల వరకు కొనసాగింది. వేలాదిమంది విద్యార్థులకు ఆంగ్ల విద్యతోపాటు ఆధ్యాత్మిక విద్య, సునిశితమైన జీవన విధానం, సత్య నిర్ధారణ, ఆత్మపరిశీలన వంటి అమూల్య విషయాలను అత్యంత సులభంగా అవగతమయ్యేట్లు బోధిస్తూ దేవుడు మాష్టారుగా కీర్తి గడించిన నరసింహారావు మాష్టారు నిగర్వి్గా, నిత్యశోధకునిగా, విద్యార్థులపట్ల, సత్యాన్వేషికులపట్ల ఆయన చూపే శ్రద్ధ, పారమార్థిక సత్యాలను సులభతరమైన భావాలతో, తదనుగుణమైన ఉపమానాలతో ఆంగ్ల, సంస్కృత, తెలుగు భాషల్లో అనర్గళంగా ఉపన్యశిస్తూ ప్రతిఒక్కరిపట్ల ఆయన చూపిన ప్రేమాభిమాల గురించి సభలో వక్తలు కొనియాడుతూ సజల నేత్రాలతో అశ్రుతాంజలి ఘటించారు. 2001వ సంవత్సరంలో పదవీ విరమణ చేసిన తర్వాత జగ్గయ్యపేట మిట్టగూడెంలో ఒక స ంస్థను స్థాపించి ప్రోపగాండా ఆఫ్ హ్యూమన్ వాల్యూస్, కల్చర్, లిటరేచర్, కెరియర్ గైడెన్స్, ఇండియన్ హెరిటేజ్, అరబిందో సైసైటీ స్థాపించి యువతకు మర్గదర్శకత్వం చేసిన అనేక కార్యక్రమాల గురించి సభలో వక్తలు గుర్తుచేసు కున్నారు. ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ మాష్టారు చిరస్మరణీయులుగా కీర్తిస్తూ సంతాప సందేశం పంపారు. రచయిత, ఉపాధ్యాయులు సుశర్మ సంపాదకీయంలో రూపొందించిన కెఆర్‌ఎల్‌ఎన్ సంస్మరణ సంచికలను ఆయన సతీమణి విజయలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

సభకు విద్యావేత్త వడ్డేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సభలో మాష్టారి సతీమణి విజయలక్ష్మి, కుమారుడు మురళీకృష్ణ, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ విప్ సామినేని ఉదయభాను, స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాత య్య), కళాశాల పాలకవర్గ సభ్యులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది గెంటేల అశోకచక్రవర్తి, కోదాడ ప్రాంత సాహితీవేత్త సుశర్మ, కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్స్ మేజర్ ఎస్‌వివి సత్యనారాయణ, డాక్టర్ ఈశ్వరయ్యశెట్టి, డాక్టర్ జిడివి ప్రసాద్, కళాశాల ఏఓ కె సత్యనా రాయణ రావు, విశ్రాంత అధ్యాపకులు షేక్ అబ్బాస్‌అలీ, లక్ష్మీనారాయణ, అధ్యాపకులు హాసీమ్, రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పిరాట్ల శ్రీశైలశాస్త్రి అసంఖ్యాక శిష్యులు, స్నేహితులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## గోవిందుని సన్నిధిలో రేపు గోకులాష్టమి ఆస్థానం

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపర యుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మదినాన్ని గోపికలు, ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగా జరగనుంది. 27వతేదీ మంగళవారం (రేపు) శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భవ్ డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయ మర్ధనుడికివిశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారు వాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పి స్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమం జనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశా రాధనం చేస్తారు.

**ఎల్లుండి ఉట్లోత్సవం:** గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటు చేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణ స్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో 28వతేదీ బుధవారం సాయంత్రంఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.



## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం

### పలువురు ప్రముఖుల ఆకాంక్ష

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం భారత క్రికెటర్ ఉమేష్‌యాదవ్ కుటుంబం, సినీ గీత రచయిత రామజోగయ్యశాస్త్రి కుటుంబం, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారి ఆలయంలోనికి చేరుకున్నారు. మూల విరాట్టును దర్శించుకుని స్వామి వారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయం లోపల స్వామివారి దర్శనం బాగా జరిగిందని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.



## అలిపిరి తనిఖీ కేంద్రంవద్ద భద్రత మరింత పటిష్టం

### వాహనాలు,లగేజీ చెకింగ్‌పై డిఎస్పీ విజయశేఖర్ స్వయం పరిశీలన

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు ప్రధాన ప్రవేశమార్గం తిరుపతి అలిపిరిలోని సప్తగిరి తనిఖీకేంద్రం వద్ద భద్రతను మరింత పటిష్టం చేయాలని తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ సూచించారు. ఇక్కడ తనిఖీలు ఆదరాబాదరా చేస్తుండటం వల్ల కొంతమంది తనిఖీలను తప్పించుకుని అన్యమత స్టిక్కర్లు, నిషేధిత వస్తువులు తిరుమలకు తీసుకు వచ్చేస్తున్నారన్నారు. అంతేగాక తిరుమలకు వచ్చే యాత్రికుల లగేజీలను, వాహనాలను మరింత నిశితంగా తనిఖీ చేయాలన్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవదేవుని బ్రహ్మోత్సవాలకు ముందు కొండకు నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా, భక్తులు ప్రశాంతంగా తిరుమలకు చేరుకునేలా చూడటంలో భాగంగా తిరుమల డిఎస్పీ విజయశేఖర్ ఆదివారం ఉదయం అలిపిరి తనిఖీ కేంద్రంలో పరిశీలించారు. ఇక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్‌పిఎఫ్, టిటిడి సెక్యూరిటీ, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించే అంశాలను స్వయంగా పరిశీలించారు. లగేజీ స్కానర్ల వద్ద తనిఖీలు గమనించారు. ఇక్కడ యాత్రికులకు అసౌకర్యం లేకుండా తనిఖీలు చేసి త్వరగా ముందుకు కదిలేలా చూడాలని సూచనలు చేశారు.

ఈ తనిఖీల్లో అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్, భద్రత సిబ్బంది ఉన్నారు.



## భక్తుల భద్రతే ధ్యేయంగా విధులు

### ఆలయాల వద్ద అనుక్షణం అప్రమత్తత

**తిరుమల,ఆగస్ట్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల,తిరుపతిలోని పలు ప్రధాన ఆలయాల సందర్శనకు దేశవిదేశాలనుండి తరలివస్తున్న యాత్రికులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రత్యేకంగా ఆక్టోపస్ దళాలు పహరాకాస్తున్నాయి. నిత్యం ఆక్టోపస్ దళాలు డేగకళ్ళతో ఆలయాల పరిసరాల్లో, ఆలయాల వద్ద గస్తీ ఉంటున్నారు. తిరుచానూరులోని పద్మావతిఅమ్మవారి ఆలయానికి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతున్న సమయంలో భక్తులకు భద్రత కల్పించడమే, ఆలయ రక్షణకు ఆక్టోపస్ దళాలు గస్తీ చేస్తున్నాయి. ఆదివారం వేకువజామున ఆలయం పరిసరాల్లో తమ విధుల్లో భాగంగా ఏదేని ఉపద్రవం కలిగినపుడు భక్తులను ఎలా రక్షించాలి అనే విషయాలను మాక్‌డ్రిల్ ద్వారా చూపారు.

ఆక్టోపస్ దళాలు ఏటా మాక్‌డ్రిల్ నిర్వహణలో భాగంగా ఆదివారం ఉదయం టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది విఎస్ఒ నందకిశోర్, ఏవిఎస్ఒ సతీష్‌తో కలసి ఆక్టోపస్ దళాలు మాక్‌డ్రిల్ చేశాయి.

వార్త


రాపిడిలేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.

-చార్లెస్ డీగాల్

# యుద్ధభూమిలో 'శాంతి' కపోతం!

ప్రధాని నరేంద్ర మోడీ ఈ వారంలో నిర్వహించిన యూరోప్ పర్యటనలో భారత్‌కొత్త విదేశాంగ విధానానికి తెరలేపిందన్న సూచన కనిపించింది. ఇది మంచి విధానమాకాదా అన్నది ముమ్ముందు నిర్ధారణ అవుతుంది. అయితే ఈపర్యటన ద్వారా తాము ఎవ్వరికీ దూరం కాదు. ఎవ్వరికీ చేరువకూడా కాదన్న వైఖరిని ప్రదర్శించింది. స్పష్టంగా చెప్పాలంటే తాము తటస్థ వైఖరితోనే ఉన్నామని ప్రధాని నరేంద్రమోడీ పర్యటన రుజువుచేసింది. యూరోప్‌లోని పోలండ్, ఉక్రెయిన్ దేశాల్లో మోడీపర్యటన ముఖ్యంగా ఉక్రెయిన్ పర్యటన ఇప్పుడు ప్రపంచదేశాలను ఆకర్షించింది. ప్రత్యేకించి అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు ఈ పర్యటనను ముందు విమర్శించినా తర్వాత పరిశీలనాత్మక దృక్పథంతో వ్యవహరించాయి. పోలెండ్ పర్యటన సర్వసాధారణంగానే కనిపించినా ప్రధాని ఉక్రెయిన్ పర్యటనమాత్రం ప్రపంచనేతల దృష్టిని భారత్‌వైపు మళ్లించేలా చేసింది. వాస్తవానికి నాటోకూటమిలో పోలెండ్ చేరిన తర్వాత ఈరెండు దేశాల్లోను భారత ప్రధానులుకానీ అధ్యక్షులు కానీ పర్యటించలేదు. పోలెండ్ నాటోలో చేరిన తర్వాత భారత్ ప్రధాని తొలిసారి నిర్వహించిన పర్యటన అని చెప్పాలి. అలాగే 26 ఏళ్లక్రితం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన ఉక్రెయిన్‌లోను భారత ప్రధానులు పర్యటించలేదు. ఉక్రెయిన్‌పై ప్రకటించిన దండయాత్ర తర్వాత గడచిన మూడేళ్లుగా ఉక్రెయిన్ మరుభూమిని తలపిస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధవిరమణకు జోక్యంచేసుకోవాలని వాస్తవానికిభారత్‌పై పశ్చిమదేశాల ఒత్తిడికూడా తీవ్రస్థాయిలోనే ఉంది. అయినప్పటికీ భారత్ తటస్థంగానే ఉంటూ వచ్చింది. యుద్ధాలశకం ముగిసిందని, చర్చలు, సంప్రదింపులు, దౌత్యపరంగానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెపుతూ వచ్చింది. యుద్ధంవల్ల నష్టంతప్ప ఒరిగేదేమీ లేదని కూడా భారత్ చెపుతూ వచ్చింది. అయితే ఇప్పుడు ప్రధానిగా మూడోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత మోడీ నిర్వహించిన యూరోప్ పర్యటన మొట్టమొదటి పర్యటనగానే భావించాలి. అందులోనూ యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో చేసిన పర్యటన అక్కడి పరిస్థితులను భారత్ కూడా స్వయంగా పరిశీలించినట్లవుతుంది. పోలెండ్‌లో తన పర్యటనను ముగించుకున్న ప్రధాని ఎకాఎకీన 11 గంటలపాటు రైలులోనే ప్రయాణించి మొత్తం యుద్ధభూమిని సందర్శించగలిగారు. అనంతరం జరిగిన ద్వైపాక్షిక భేటీలోకూడా రెండుదేశాలు ముందు పరస్పరం చర్చించుకోవాలని, శాంతి నెలకొల్పేందుకు భారత్‌సర్వత్రా సంసిద్ధంగా ఉంటుందని ప్రకటించి మోడీ ఇప్పుడు ప్రపంచ దేశాలకు మార్గదర్శకులయ్యారు. గతంలోఇటలీ, టర్కీ వంటి దేశాలు కూడా మధ్యవర్తిత్వానికి ముందుకు వచ్చాయి. అలాగే మరొకదశలో చైనాకూడా మధ్యవర్తిత్వానికి ముందుకువచ్చింది. కానీ పరిస్థితులు అప్పటికే చేయిదాటిపోయాయి. ఒకరిపై ఒకరు క్షిపణులతో దాడులకు ఉపక్రమించడం, ప్రపంచంలోనే అతిపెద్ద అణుకేంద్రంగా ఉన్న ఝపోరిఝియాపైనా క్షిపణుల దాడులు జరగడం వంటివి ఎదురవుతున్న ముప్పును ప్రపంచదేశాలు గుర్తించాయి. నాటోకూటమి 75ఏళ్ల వార్షికోత్సవం సందర్భంలో ప్రధానిమోడీ రష్యాలో పర్యటించడం అమెరికాకు ఒకింత ఆగ్రహం కలిగించినా తర్వాత అమెరికా ఆగ్రహాన్ని కూడా భారత్ చల్లార్చగలిగింది. పాశ్చాత్యదేశాలతో సత్వరమే రష్యాను ఉక్రెయిన్ సులువుగా జయిస్తుందని భావించిన అమెరికా ఆశలు కూడా అడుగంటాయి. అందువల్లనే ఇప్పుడు చర్చలవైపు భారత్‌ను దూతగా పంపించిదన్న సంకేతాలు కూడా వెలువడుతున్నాయి. గతంలో చైనా శాంతిదూతగా వ్యవహరించేందుకు ముందుకువచ్చినా ఆ ప్రతిపాదనల్లో ఎక్కువ రష్యాకు అనుకూలంగానే ఉన్నాయన్న విమర్శలతో వెనకడుగు వేసింది. ఈసమయంలో భారత్‌పై ఆశలు పెరగడం రెండు దేశాలు, అటు నాటో కూటమికి కూడా సహజమే. ఇదే అదనుగా భారతప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించి ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీభుజం తట్టారు. ఉక్రెయిన్ గడ్డమీది నుంచే రష్యా, ఉక్రెయిన్ దేశాలు రెండూ ముందు పరస్పర చర్చలకు రావాలని, అందుకు నాటోకూటమి వేదిక సిద్ధం చేస్తే భారత్ అందుకు అన్నివిధాలా సహకరిస్తుందని హింసను వీడాలని, పౌర నష్టంతోపాటు ఆస్తినష్టం, ఆర్థికనష్టం పెచ్చుమీరిపోతున్న ఉక్రెయిన్ ఈ ప్రతిపాదనను అంగీకరించేందుకు ముందుకు వచ్చినా ఆధునిక నియంతగా పేరుతెచ్చుకున్న పుతిన్ అంగీకరిస్తారన్నది అనుమానమే. అందువల్లనే ఇప్పుడు అగ్రరాజ్యాలన్నీ ఏకమై భారత్‌పై ఈ గురుతర బాధ్యతను మోపాయని పరోక్షంగా అర్థం అవుతోంది. భారత ప్రధాని ఉక్రెయిన్ జాతీయ జెండా దినోత్సవం సందర్భంగా ఆదేశ అధ్యక్షుడు ఆహ్వానం మేరకు వెళ్లినట్లు అధికారికంగా ప్రకటించినా శాంతిచర్చలవైపు ఆదేశాన్ని కూడా సమాయత్తం చేయడానికేనని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. రెండున్నరేళ్లుగా యుద్ధం కొనసాగుతున్న తర్వాత ఇటలీ, జర్మనీల్లో జరిగిన జి-7 సదస్సుల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ప్రధానిమోడీ కలిసారు. అయితే ఇప్పుడు మోడీ పర్యటనను కొందరు వ్యతిరేకిస్తున్నా అధికశాతం ఆమోదిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా రెండుదేశాల మధ్యయుద్ధ వాతావరణం సద్దుమణుగుతుందన్న ఆశలు ప్రపంచ దేశాల్లో పెరుగుతున్నాయి. రష్యాలోకి ఉక్రెయిన్ పెద్ద ఎత్తున చొరబడుతున్న దశలో రష్యా ప్రతిదాడులు తీవ్రం గానే ఉంటాయని ఈతరుణంలోమోడీ పర్యటన ఉక్రెయిన్‌కు ప్రతికూలమే అవుతుందన్న వాదనలు కూడా ఉన్నాయి. భారత ప్రస్తుతవిదేశాంగ విధానం సరైనదేనని, యూరోప్ దేశాలతో అనుసరిస్తున్న విదేశాంగ విధానం కొత్తవ్యవస్థకు బీజం వేస్తుందనికూడా పెద్దలు అంగీకరిస్తున్నారు. అయితే యుద్ధవిరమణకు భారత్‌పై ఒత్తిడి ఎంతమాత్రం లేదన్న అంశాన్ని మాత్రం కొట్టివేస్తున్నారు. అదే సందర్భంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతిస్థాపనకు మధ్యవర్తిగా మోడీ కృషిఫలిస్తే భారత ప్రతిష్ట మరింతగా విశ్వవ్యాప్తం అవుతుందనడంలో అతిశయోక్తిలేదు.

మన సమస్యలకు పరిష్కారాలు మన దగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.



షేక్స్పియర్

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

# ఒబిసి వర్గీకరణ ఎప్పుడు?

*బ్రిటిషు ప్రభుత్వకాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాలవారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసుకొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాల వారీగా బిసివర్గాల జనాభావివరాలు సేకరించాలన్న డిమాండ్‌ను కేంద్రంలోని బిజెపికూటమి ప్రభుత్వం స్వార్థ రాజకీయాలతో ఖాతరు చేయడంలేదు. దేశంలోని పౌరులందరూ సమానమనే భావన కేంద్రంలోని కూటమి ప్రభుత్వానికి ఉన్నట్లయితే రోహిణి కమిషన్ నివేదికను తక్షణం బహిర్గతం చేసి ఒబిసి వర్గీకరణ చేయాలి. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జనాభా వివరాల సేకరణలో భాగంగా ఒబిసి కులాల గణన కూడా చేసిదేశంలోని అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ సమానంగా దక్కేలా చేయాల్సిన అవసరం ఉంది.*



అన్నవరపు బ్రహ్మయ్య

వెనుకబడిన తరగతులు (ఒబిసి) విభజనకు సంబంధించి ఉత్తర్వుల కోసం దేశవ్యాప్తంగా బిసి వర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలకు సంబంధించిన వర్గీకరణకు సుప్రీంకోర్టు ధర్మాసనం సానుకూలంగా తీర్పురావడంతో ఒబిసి వర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. పిబి మండల్ కమిషన్ సిఫారసుల మేరకు 1990 లో అప్పటి ప్రధాన మంత్రి వి.పి సింగ్ పుణ్యమా అని ఒబిసిలకు కేంద్రప్రభుత్వ శాఖలలో విద్య, ఉద్యోగ విషయాలలో 27 శాతం రిజర్వేషన్ల అమలు చేయడం ప్రారంభమైంది. కేంద్రప్రభుత్వం మాత్రం ఒబిసి రిజర్వేషన్‌లను అమలు చేసే సమయంలో ఒబిసిలందరిని ఒకే కేటగిరిగా పరిగణిస్తోంది. ఒబిసి జాబితాలో 2,600 కుపైగా కులాలు ఉన్నాయి. అయినా రిజర్వేషన్ ఫలాలను మాత్రం అభివృద్ధి చెందిన నాలుగైదు బిసి కులాలవారే అందిపుచ్చుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఒబిసి జాబితాలోని అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా ఒబిసి వర్గీకరణ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను ఢిల్లీ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ జి.రోహిణి నేతృత్వంలో అక్టోబరు 2,2017న కమిషన్ ఏర్పాటు చేశారు. ఆనాడు నిర్ణయించిన ప్రకారం ఈ కమిషన్ 12వారాల నివేదిక సమర్పించాల్సి ఉంది. కాని దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత కమిషన్ ఎట్టకేలకు 2023, జులై 21వ తేదీన నివేదిక సమర్పించింది. కానీ నేటి వరకు బహిర్గతం కాలేదు. ఇతర వెనుకబడిన తరగతుల వర్గీకరణ అంశం రాజకీయ పార్టీల ఓట్ల సమీకరించే సాధనంగా వినియోగించుకుంటున్నారనే కానీ ఆచరణలో మాత్రం మొండిచేయి చూపిస్తున్నారు. రాజకీయాలలో కూడా ఇదే పరిస్థితి. మండల కమిషన్ నివేదిక ప్రకారం దేశ జనాభాలో 52 శాతం బిసి సామాజిక వర్గాలున్నప్పటికీ చట్టసభలలో బిసి సభ్యుల సంఖ్యఏనాడూ 20 శాతానికి మించలేదు. అగ్రకులాలు ప్రాధాన్యత కలిగిన హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో బిసి పార్లమెంటు సభ్యుల సంఖ్య 12శాతానికి మించడం లేదు. రాజకీయ పార్టీలు ఎన్నికలకు ముందు సీట్ల కేటాయింపుల్లో బిసిలకు ప్రాధాన్యత ఇస్తామంటూ ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆచరణలోకి వచ్చేసరికి గెలుపు గుర్రాలు, సామాజిక సమీకరణల నేపథ్యంలో తగిన సీట్లు కేటాయించలేకపోతున్నారు. ఇటువంటి అనేక సమస్యలకు జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక ద్వారా పరిష్కారం లభిస్తుందనే భావన వ్యక్తం అవుతోంది. జస్టిస్ రోహిణి కమిషన్ ఒబిసిల కేంద్ర జాబితాలో చేర్చబడిన వివిధ కులాలు, వర్గాలసాపేక్ష జనాభాను నిర్ణయించడమే కాకుండా ఆయా వర్గాల విద్య, ఉపాధి, ఆర్థికస్థితి గురించి సమాచారాన్ని కూడా అందిస్తుంది. జస్టిస్ రోహిణి కమిషన్ సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం ఒబిసి కులాలలో దాదాపు 900 బిసి కులాలు విద్య, ఉద్యోగం, స్వయంఉపాధి వంటి అంశాలలో ఒక్క ప్రయోజనం కూడా పొందలేదని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలలో మొత్తం జనాభాలో 52శాతం బిసిలు ఉన్నారంటూ రాజకీయ పార్టీల నేతలు పదేపదే వ్యాఖ్యానిస్తుంటారు. ఆ స్థానాలను కూడా సంఖ్యాపరంగాను, ఆర్థికంగా ముందు



న్న కులాలకు చెందిన వారికి మాత్రమే కేటాయిస్తున్నాయి. సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు సీట్లు ఇస్తే చాలు. మిగిలిన బిసి కులాలను ఖాతరు చేయాల్సిన అవసరం లేదనే భావనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. కులాల సంఖ్యను కలిపితే 52 శాతం బిసి జనాభాలో 30నుంచి 32శాతం ఉంటారు. కాని విడివిడిగా ఆయా కులాల సంఖ్యాబలం తక్కువగా ఉండటం వల్ల వారిని పట్టించుకొనే స్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒబిసి కులాలకు అమలు చేస్తున్న 27 శాతం కోటా కోసం మొత్తం 2,633 ఉమ్మడిగా పోటీ పడుతున్నాయి. జస్టిస్ రోహిణి కమిషన్‌ను నివేదికలో మొత్తం 27శాతం రిజర్వేషన్‌ను మొత్తంగా మూడు విభాగాలుగా విభజించినట్లు తెలుస్తోంది. ఆప్రకారం ఉద్యోగాలు, విద్య వంటి అంశాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను 10:10:7 నిష్పత్తిలో మొత్తం ఒబిసిలను ఎక్స్‌ట్రీమ్ బ్యాక్‌వర్డ్ క్లాస్, మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్, బ్యాక్‌వర్డ్ క్లాస్ అనే మూడు కేటగిరిలుగా విభజించాలని సూచినట్టు తెలుస్తోంది. సామాజిక రాజకీయ అంశాలలో ఇదేతరహా రిజర్వేషన్లను అమలుకు ప్రతిపాదన చేసే అవకాశంఉంది. ప్రతిపాదనలను కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ అంగీకరించినట్లయితే దేశ రాజకీయాలలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకొంటాయి. అయితే రెండు తెలుగు రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాల విద్య, ఉద్యోగ విషయాలలో మాత్రమే బిసిరిజర్వేషన్లను ఎబిసిడిఇ వర్గాలుగా విభజన చేసి అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో స్థానికసంస్థల ఎన్నికలసందర్భంగాఎటువంటి వర్గీకరణను అమలుచేయడంలేదు. దాంతో తెలుగు రాష్ట్రాల్లో మైనార్టీలతో కలిపిదాదాపు 139 వెనుకబడిన తరగతులకు చెందినవారు ఉన్న ప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో యేడెనిమిది కులాలకు చెందినవారే పదవులను కైవసం చేసుకొంటున్నారు. గ్రామాలలో సంఖ్యాపరంగా తక్కువగా ఉండే, చిన్నకులాలకు చెందవలసిన పదవులు అందకుండాపోతున్నాయి. పాలకవర్గం కులాలతో పోల్చినప్పుడు తాము వెనుకబడి ఉన్నందున ఒబిసి రిజర్వేషన్ విధానం ముందుకు తీసుకువచ్చినప్పుడు బిసి సామాజికవర్గాల మధ్య ఉన్న అంతరాలను తొలగించడానికి వీలుగా ఒబిసి వర్గీకరణ చేయడం కూడా అనివార్యమని ఎందుకు గుర్తించడం లేదో అర్థంకావడం లేదు. ఇప్పటివరకు చట్టసభలో అడుగుపెట్టని కులాలను దృష్టిలో పెట్టుకొని ఎంబిసి ప్రాస్తవన తీసుకువచ్చినప్పుడు కొంత మంది బిసి నేతలు అయిదారు కులాలకు చెందినవారు బిసిలలో విభజన తీసుకురావడం మంచిది కాదంటున్నారు. నిజమే బిసిలలో విభజన తీసుకురావడం మంచిదికాదు. అలాగని ఏడుదశాబ్దాలుగా చట్టసభలో అడుగుపెట్టని కులాలకు చెందిన ఎప్పటికీ ఓటువేసే వారిగానే ఉండాలా? సమాజంలో 52శాతం ఉన్న బిసిలకు అన్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించేవారు ఇప్పటివరకు చట్టసభలో అడుగుపెట్టని కులాలకు జరుగుతున్న అన్యాయం ఎందుకు ప్రశ్నించరు? ఇటువంటి అనేక ప్రశ్నలకు రోహిణి కమిషన్ నివేదికద్వారా సమాధానం లభించే అవకాశం కలుగుతుంది. అంతేకాకుండా స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకు శాస్త్రీయం వెనుకబడిన కులాల వివరాలను సేకరించలేదు. బ్రిటిషు ప్రభుత్వకాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాలవారీగా జనాభాగణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ ఈ కమిషన్‌కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసుకొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాల వారీగా బిసివర్గాల జనాభావివరాలు సేకరించాలన్న డిమాండ్‌ను కేంద్రంలోని బిజెపికూటమి ప్రభుత్వం స్వార్థ రాజకీయాలతో ఖాతరు చేయడంలేదు. దేశంలోని పౌరులందరూ సమానమనే భావన కేంద్రంలోని కూటమి ప్రభుత్వానికి ఉన్నట్లయితే రోహిణి కమిషన్ నివేదికను తక్షణం బహిర్గతం చేసి ఒబిసి వర్గీకరణ చేయాలి. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జనాభా వివరాల సేకరణలో భాగంగా ఒబిసి కులాల గణన కూడా చేసిదేశంలోని అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ సమానంగా దక్కేలా చేయాల్సిన అవసరం ఉంది. •

# ప్రకృతికి ముప్పు తలపెడుతున్న మానవాళి

బుగ్గన మధుసూదనరెడ్డి

అడవులలో ఆహారం కరవై వన్యప్రాణులు జనావాసాలపై దూసుకువచ్చి మానవాళిపై, పశువులపై భీకర దాడులకు పాల్పడుతున్న దయనీయస్థితి. ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా వన్యప్రాణులు అయినటువంటి క్రూర మృగాలు ఎక్కడో ఒక చోట పశువులపైనో, మనుషులపైనో దాడులకు పూనుకుంటూ చివరకు అడవిలో ఆహారం కరవై తమ కడుపు నింపుకునేందుకు వాటికి తటస్థ పడిన ఏ పశువు అయినా, మనిషి అయినా చంపుకు తినేందుకు వెనుకంజ వేయడం లేదు. అంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో మనం ఇట్టే ఊహించవచ్చు. అందుకు తాజా ఉదాహరణ ఈ మధ్యకాలంలో అనేక సందర్భాలలో తిరుమల తిరుపతికి కాలి నడక మార్గాన వెళ్లే దారిలో, అదే మాదిరి శ్రీశైలం క్షేత్రానికి వెళ్లే దారిలో క్రూరమృగాలైన పులులు సంచరిస్తూ ఆ దారిన వెళ్లే భక్తులను భయభ్రాంతులకు గురి చేయడమే కాదు, ఒక్కొక్కసారి భక్తులపై దాడులకు పాల్పడుతూ వారిని తీవ్ర ఆందోళనకు గురి చేయడమే కాదు వారిలో ఎనలేని ప్రాణభయాన్ని రేకెత్తిస్తుండటంఅనేది ఒక పరిపాటిగా మారడం ఎంతైనా శోచనీయం అనే మాట సత్యదూరం కాదు. మరికొన్ని చోట్ల అయితే ఏనుగులు, అడవుల్లో నుంచి ఒక మందంగా దూసుకువచ్చి ఎడాపెడా చేతికి వచ్చిన రైతన్నల పంట పొలాలను నాశనం చేయడం, అడ్డువచ్చిన మనుషులను, పశువులను సైతం నిర్దాక్షిణ్యంగా తొక్కివేసి వారిని, వాటి ప్రాణాలను అర్ధాంతరంగా ఈ గజరాజులు బలిగొంటున్న వైనం మనందరికీ నిత్యం తెలుస్తున్న ఉదంతాలే. ఈ దారుణ దయనీయ పరిస్థితులు ఏర్పడడానికి గల కారణాలను ఒక్కసారి విశ్లేషించాల్సి వస్తే మన మానవజాతే చేజేతులారా అడవిలో ఉన్న వృక్షసంపదను తమ స్వార్థానికి, లాభాపేక్షకు ఆశపడి సర్వనాశనం చేయడాన్ని ఒక అలవాటుగా చేసుకోవడమే ప్రస్తుతం తలెత్తిన ఈ దుస్థితికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులే. ఎలాగంటే అటు ప్రభుత్వం, ఇటు మానవాళి అభివృద్ధి పేరిట ఇష్టానుసారంగా అడవులను నరికివేస్తూ పారిశ్రామిక అభివృద్ధికి వినియోగిస్తుండటంతో రోజు రోజుకు అడవుల విస్తీర్ణం తగ్గిపోతూ అంతిమంగా వన్యప్రాణుల మనుగడే ప్రశ్నార్థకమయ్యే స్థాయికి చేరుకోవడం ఎంతైనా బాధాకరమైన విషయం. ఈ దారుణ, దయనీయ సంక్లిష్ట పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలంటే అటు ప్రభుత్వం ఇటు మానవాళి మానవతాదృక్పథంతో చేయాల్సిన తక్షణ కర్తవ్యం పని ఒక్కటే. 'వృక్షో రక్షితి రక్షిత' అనే నానుడికి కట్టుబడి ఇకనుంచి చెట్ల, వృక్ష సంరక్షణకు నడుం బిగించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అంటే దీని ఉద్దేశం ప్రతిచోట మొక్కలు నాటే కార్యక్రమానికి స్వీకారం చుట్టడం. అది ప్రభుత్వ కార్యాలయం కావొచ్చు. మన ఇంటి ఆవరణలో కావొచ్చు. ఇందులో భాగంగా పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే ఈ బృహత్తర కార్యక్రమానికి నడుం బిగించి తమ వంతుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికైనా అందరూ చల్లటి గాలులతో, పచ్చటి పైర్లతో జీవనం సాగించాలన్నా, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలకు మంచి పాడిపంటలు పండాలన్నా చేయాల్సిన తక్షణ కర్తవ్యం ప్రకృతి మాతకు ప్రణవిల్లడమే. అంటే ప్రకృతి సంప దను కాపాడటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపది కన అవిరళ కృషి ఆరంభించాలి. ప్రకృతి వినాశనానికి బ్రేక్ వేసి ప్రకృతి సంరక్షణ, ప్రకృతి సంపద పెంపుదల దిశగా ముందడుగు వేస్తే అది ప్రస్తుత, రాబోయే తరాల వారికి ఎనలేని మేలు జరుగుతుంది. •

# 'విలీన రాజకీయం'లో బలపడేది ఎవరు!



డాక్టర్ తిరునాహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లు రాజకీయ ఆధిపత్యంకోసం వేస్తున్న ఎత్తుగడలలో భాగమే శాసనసభ ఎన్నికలకు ముందు బీ టీం రాజకీయం, లోక్‌సభ ఎన్నికల తరువాత విలీన రాజకీయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈ దశాబ్దకాలంలో జరిగిన మూడు శాసనసభ ఎన్నికలలో మొదటి రెండు పర్యాయాలు శాసనసభ ఎన్నికలలో గెలిచిఅధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ మూడోసారి జరిగిన శాసనసభ ఎన్నికలలో ఓడిపోవడం, తరువాత జరిగినలోక్‌సభ ఎన్నికలలో ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలవని దారుణ ఓటమి, తరువాత రాష్ట్రంలో రెండు జాతీయ పార్టీలు వేస్తున్న రాజకీయ ఎత్తుగడలతో ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ ఒక రకంగా ఉక్కిరిబిక్కిరి అవుతుందనే చెప్పాలి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల నుండి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల వరకు పార్టీని వదిలి వెళుతుండడంతో బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే వార్తలు కూడా ఆపార్టీని ఆత్మరక్షణలోకి నెట్టాయనే చెప్పాలి. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బిటీం అని కాంగ్రెస్ ఆరోపణ చేస్తే బిజెపి కూడా ఆ ఆరోపణలను తిప్పికొడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌పార్టీకి బిటీం అని ప్రచారంచేసింది. కానీ బిఆర్ఎస్ పార్టీ మేము ఎవరికీ బీటీం, ఏటీం కాదని చెప్పినా జాతీయపార్టీలు చేసిన బీటీం ప్రచారంతో బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందని శాసనసభ ఎన్నికల ఫలితాల సరళిలో స్పష్టమైంది. ఇక లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు పూర్తిగా పక్కన పెట్టేశారనేచెప్పాలి. 17వ లోక్‌సభ స్థానాలలో రెండు లోక్‌సభ స్థానాలలో మాత్రమే రెండవ స్థానం, 8లోక్‌సభ స్థానాలలో డిపాజిట్లు కోల్పోవడం, 14వ లోక్‌సభ స్థానాలలో మూడోస్థానం ఒక్క లోక్‌సభ స్థానంలో కూడా విజయం సాధించకపోవడం శాసనసభ ఎన్నికల తరువాత లోక్‌సభ ఎన్నికల నాటికి 20శాతం ఓటు బ్యాంకు కోల్పోవటంతో బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా మరింత స్పష్టపరిచిందనే చెప్పాలి. కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఈడి, సిబిఐ కేసులోల అరెస్ట్, బీహార్ జైలుకుతరలింపు, బెయిల్ దొరకని నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలలో బిఆర్ఎస్ దారుణమైన ఓటమి నేపథ్యంలో మీడియా రంగంలో ఒక జర్నలిస్టు మొదటిసారిగా విలీనంవార్తలను తెరపైకి తేవడంతోబిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే విశ్లేషణలు, చర్చలు రాజకీయవర్గాల్లో జరుగుతున్నాయి. అగ్నికి ఆజ్యం పోసినట్లు బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుంది. కెసిఆర్‌కి గవర్నర్ పదవి, కెటిఆర్‌కి కేంద్రమంత్రిపదవి, హరీష్‌రావుకి రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడిహోదా, కవితకి బెయిల్‌తో పాటు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వాలనే ఒప్పందం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడటంతో అనుమానాలకు ఊహాగానాలకు మరింత బలంచేకూరినట్లయింది. బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే ప్రచారం ఎవరికిలాభం, ఎవరికి నష్టంఅనే చర్చకూడా జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో విలీనం ప్రచారం కచ్చితంగా అధికార కాంగ్రెస్‌కిఅనుకూలించే పరిణామమే. అలాగే విలీనం ప్రచారం బిజెపికి బిఆర్ఎస్‌కి నష్టం చేస్తాయని భావించాలి. ఈవిలీన ప్రచారం బిఆర్ఎస్‌ని రాజకీయంగా మరింత దెబ్బతీస్తుంది. పార్టీ శ్రేణులలో గందరగోళానికి దారితీస్తుంది. అలాగే బిజెపి స్థానిక రాష్ట్ర నాయకత్వంలో అభద్రతను పెంచుతుంది. కాబట్టి అటు బిజెపికి ఇటు బిఆర్ఎస్‌కి ఈ విలీనప్రచారం నష్టంచేస్తుంది. కాబట్టి ఈ ప్రచారంపై బిఆర్ఎస్‌పార్టీ, రాష్ట్ర బిజెపి పార్టీ ఘాటు గానే స్పందిస్తున్నాయి. ఈ ప్రచారంతో ఆ రెండు పార్టీలలో గందరగోళాన్ని సృష్టించి రాజకీయంగా ప్రయోజనం పొందాలనే ఎత్తుగడలోభాగంగా ముఖ్యమంత్రి కూడా విలీనం ప్రచారంపై మాట్లాడారని భావించాలి. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి ఎనిమిది లోక్‌సభ స్థానాలలో గెలవడానికి బిఆర్ఎస్ సహకరించిందనే ప్రచారంకూడా ప్రజల్లోకి బాగా వెళ్లిన నేపథ్యంలో విలీనప్రచారానికి బలం చేకూరుతుంది. ఒకవేళ బిఆర్ఎస్‌పార్టీ బిజెపిలో విలీనమైతే లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకారంగా ఆ రెండు పార్టీల బలం 52శాతానికి, కాంగ్రెస్ బలం 40శాతానికి పరిమితం అవు తుంది. విలీన ప్రచారంపై స్థానిక బిజెపి నాయకత్వం ప్రతిస్పందిస్తుంది కానీ బిజెపి కేంద్రనాయకత్వం స్పందించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. 24 సంవత్సరాల పార్టీ, బలమైన సంస్థాగత నిర్మాణం, రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన పార్టీ, 39 శాసనసభ్యులు గెలిచిన పార్టీ, నలుగురు రాజ్యసభ సభ్యులను కలిగిన పార్టీ ఒక్కసారి ఓటమితో ఒక్క బెయిల్ కోసమో విలీనం అవుతుందని భావించలేము కానీ రాజకీయంగా నిలదొక్కుకోవడానికి నిలబడటానికి ఇతర పార్టీలతో అవగాహనకి రావడానికిగల అవకాశాలను కొట్టిపారవేయలేం. అలాంటి అవకాశం బిఆర్ఎస్ నుండి బిజెపికి వస్తే బిజెపి ఎలా వదులుకుంటుంది. కర్ణాటకలో జేడిఎస్‌తో అవగాహన ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేనతో, తమిళనాడులో ఎనిమిది చిన్న పార్టీలతో అవగాహన మాదిరిగానే దక్షిణాదిలో ఒక ప్రధానరాష్ట్రమైన తెలంగాణలో వచ్చేఅవకాశాన్ని బిజెపి ఎందుకు కాలదన్నుకుటుంది. తెలంగాణలో బిజెపికి కాంగ్రెస్ ఓటమి తాను బలపడటమే ముఖ్యం అనే విషయాన్ని గమనించాలి. ఎవరికైనా ముఖ్యంగా రాజ కీయపార్టీలకు రాజకీయ అవసరాలు, అవగాహనలే ముఖ్యం. తెలంగాణ ఇస్తే పార్టీని విలీనం చేస్తా అనే ప్రతిపాదనను నాడు ఉద్యమ సమయంలో స్వయంగా కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంచారు. కానీ విలీనప్రతిపాదన బిజెపి ముందు ఉంచే బలమైన కారణంలేదనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. నరేంద్ర తెలంగాణ సాధన సమితి, విజయశాంతి తల్లి తెలంగాణ పార్టీ, దేవేందర్ గౌడ్ నవ తెలంగాణపార్టీ, షర్మిల వైయస్సార్ తెలంగాణపార్టీ, ఇలాంటి చిన్న పార్టీలు విలీనమైన చరిత్ర ఉంది. అలాగే ఆంధ్రలో 16 శాసనసభ స్థానాలు తెలంగాణలో రెండు శాసనసభ స్థానాలు గెలిచిన చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ విలీనమైనాయి. వారి పరిస్థితి ఇప్పుడు ఏమిటి? ఆయా పార్టీలలో వారి పరిస్థితి ఎలా ఉందో కనిపిస్తూనే ఉన్నది. కాబట్టి సుదీర్ఘ రాజకీయ అనుభవం కల కెసిఆర్ విలీనం లాంటి నిర్ణయా లు తీసుకుంటాడా అనే సందేహాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ గడ్డ పరిస్థితిని ఎదుర్కొంటుంది అనేదివాస్తవం. దీని నుండి బయటపడటా నికి గతంలో ఓడిపోయి మళ్లీఅధికారంలోకి వచ్చిన బలమైన పునాదులు కల డి.ఎం.కె, తృణమూల్ కాంగ్రెస్, బిజుజన తాదళ్ పార్టీల నిర్మాణాన్ని అధ్యయనం చేయాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఒక్క ఓటమితో మరే ఇతర కారణాల చేతనో విలీనమైతే అది ఆ పార్టీకి ఆత్మ హత్య సదృశ్యమే. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మరెన్ని మలుపులు తిరుగుతాయో ఏ పార్టీది పై చేయి అవుతుందో కాలమే నిర్ణయిస్తుంది. •

# ప్రజావాక్కు



## ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లలో మరుగుదొడ్ల పర్యవేక్షణ నిమిత్తం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఐ.ఎం.ఎం.ఎస్ యాప్ ప్రధానోపాధ్యాయులు రోజూ టాయిలెట్ ఫొటోలు తీనవసరం లేదు. కానీ ప్రతి సోమవారం, గురువారం వారి గ్రామ సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ పాఠశాలనుసందర్శించి టాయిలెట్ ఫొటోస్ తీసేలా పర్యవేక్షించాలి. అలాగే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ లేదా వైస్ ఛైర్మన్ లేదా సభ్యులు గానీ ప్రతి బుధవారం, శుక్రవారం పాఠశాలను సందర్శించి టాయిలెట్ ఫొటోస్ తీసేలాపర్యవేక్షించాలి. ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజూ మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడుగంటల ముప్పై మధ్యలో తప్పనిసరిగా ఇన్స్పెక్షన్ ఫామ్ ఫిల్ చేసే రిమార్క్స్ సబ్మిట్ చేయాలి. పాఠశాలలో కొత్తగా ఎస్ఎంసి కమిటీ ఎన్నిక చేయబడింది. కాబట్టి ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దుచేయాలి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పున:సమీక్షించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## పెరిగిపోతున్న నేరాలు

ఇటీవల కాలంలో కొన్ని చోట్ల మనదేశంలో నేర ప్రవృత్తి ప్రజలలో పెరగడం ఆందోళనకరం. చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకోవడం లేకపోతే హత్యలు చేయడం, అమ్మాయిలను వేధించడంచూస్తుంటే మనదేశ పరిస్థితి ఇలా కావడం బాధాకరం. రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చు పెట్టి, ఎలక్షన్లలో గెలిచి పదవులు పొంది, తిరిగి డబ్బు సంపాదన కొరకే ఆలోచిస్తున్నారు. ఇటువంటి నేరాల మీద ఫోకస్ పెట్టడంలేదు. మనదేశ ప్రజలను సన్మార్గంలో నడిపించడం నాయకులు, అధికారుల కర్తవ్యం.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

## విద్యారంగంపై ప్రభావం

పలురంగాలలో పలు మార్పులు సంభవిస్తుంటాయి. అందులో ప్రధానమైనది రాజకీయ రంగం ఒకటి. అవి రాజకీయం వరకు పరిమితం చేస్తే మంచిదే. కానీ ప్రధానంగా విద్యారంగం మీద ప్రభావితం కావడం వలన భవిష్యత్తరాలు అనేక సమస్యలు ఎదుర్కోవలసిన వస్తుంది. పార్టీలు మారినప్పుడల్లా యూనివర్సిటీలపేర్లు మార్చడంతో విద్యారంగంపై ప్రభావం చూపుతుంది.

-పి.నాగరాజు, కర్నూలుజిల్లా

## కరవైపోతున్న మానవ సంబంధాలు

కనుమరుగైపోతున్న మానవతా విలువలు, కరవైపోతున్న మానవ సంబంధాల దృష్ట్యా విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాల ద్వారా నైతిక విలువల బోధన చేయడం ఎంతో అవశ్యకం. ప్రపంచీకరణ కారణంగా బోధన అంశాలలో, బోధన పద్ధతులలో గణనీయమైన పురోగతి సాధించినా మన సంస్కృతిని విస్మరిస్తూపోవడం శోచనీయం. విద్యఅనేది పూర్తిగా ధన సేకరణకు సంబంధించిన అంశంగా భావించకూడదు. సమాజ శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకోగలగాలి. నిరాడంబర జీవనం, నిరహంకారం, నిరంతర సంపర్కం, సామరస్య జీవనం, సమాజం పట్ల శ్రేష్ఠ భావన అనే ఈ ఐదు గుణాలు పిల్లలకు విద్య ద్వారా నేర్పించగలగాలి. అప్పట్లో ఇలాంటి సద్గుణాలు నేర్పేందుకు గురుకులాలు ఉండేటివి, ఇప్పుడు ఆ బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

-టి. ధనుంజయ రెడ్డి, గుంటూరుజిల్లా

## తెలంగాణ సమ్మిళిత వృద్ధి

తెలంగాణ సమ్మిళిత వృద్ధికి గతప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పథకం, చేపల పంపిణీ పథకాలు ఎంత మాత్రం సహాయ పడ్డాయి అని ఆలోచిస్తే బాగుండేది. గొర్రెల పంపిణీ తరువాత జరిగిన అభివృద్ధి, పెరిగిన జీవన ప్రమాణ స్థాయి గురించి చర్చించడమో లేక మూల్యాంకనం చేయడమో మరిచినారు. ఇప్పుడు స్త్రీశక్తి పేరిట ప్రవేశపెట్టి స్వయంసహాయ బృందాలకు కోటి రూపాయల చొప్పున అందచేయడం అట్లా మొదటి దశలోఐదువేలగ్రామాలకు అందచేయడంమూలంగాఅలాగే నైపుణ్య కార్యక్రమం అమలు మూలంగా తెలంగాణ జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుంది. చిన్న పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా తెలంగాణలో మహిళా కార్మిక శక్తి భాగస్వాములు అవుతారు. అందువల్లచిన్నపరిశ్రమల స్థాపన ఒకగొప్ప మార్పు అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## ఆటోల భద్రత ప్రశ్నార్థకం

విద్యార్థులను బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటలలోపు నగర వీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క ఆటోలో కనీసం పది నుంచి పన్నెండు మంది విద్యార్థులను కుక్కేస్తున్నారు. స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-జి.సుశీల, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

26-8Pg5.qxd:26-8Pg5.qxd 1/1/02 6:00 AM Page 1



# 100 ఫైటర్ జెట్లతో వేల రాకెట్ లాంచర్ల ధ్వంసం

## ఇజ్రాయెల్ ప్రకటన.. ప్రతిదాడి తప్పదని నెతన్యాహు హెచ్చరిక



**జెరుసలేం, ఆగస్టు 25:** 'అక్టోబరు 7' ఘటనకు మించి అతిభారీ స్థాయికి సిద్ధమైన హెజ్‌బొల్లా కుట్రను భగ్నం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. తమ సైన్యానికి చెందిన దాదాపు 100 ఫైటర్ జెట్ విమానాలు లెబనాన్‌లోకి చొచ్చుకువెళ్లి వేల రాకెట్ లాంచర్లను ధ్వంసం చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ తమపై దాడిచేసే వారిపై ప్రతిదాడి తప్పదని హెచ్చరించారు. ఆదివారం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. 'దేశాన్ని రక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటాం. ఉత్తర ప్రాంతంలో ప్రజలను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు ఈ చర్యలు తీసుకొంటున్నాం. మాపై ఎవరు దాడి చేస్తారో.. వారిపై మేం దాడి చేస్తామని సాధారణ నియమాన్ని నిజం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. ఇక దేశంలో 48 గంటల ఎమర్జెన్సీని ప్రకటించినట్లు రక్షణమంత్రి గాలంట్ ప్రకటించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ మీడియా వెల్లడించింది. హెజ్‌బొల్లా ఏకంగా 6,000 రాకెట్లతో దాడికి సిద్ధమైనట్లు ఐడిఎఫ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే అక్టోబరు 7న హమాస్ చేసిన 5,000 రాకెట్ల దాడి కంటే ఇది పెద్దది కావచ్చు.

ఓ వైపు హెజ్‌బొల్లాతో దాడులు మొదలైనా.. నిఘా సంస్థలైన మొస్సాద్, షిన్‌బెట్ చీఫ్‌లు కైరోలో బందీల విడుదల చర్చలకు వెళ్లారు. అమెరికా ఒత్తిడి కారణంగానే ఈ యాత్ర జరిగినట్లు తెలుస్తోంది. ఇక ఇజ్రాయెల్ రక్షణకు తాము కట్టుబడి ఉన్నట్లు అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ హామీ ఇచ్చారు. ఆయన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ ఈ మేరకు స్పందించారు. వీరిద్దరూ హెజ్‌బొల్లా రాకెట్ దాడులపై చర్చించుకొన్నారు. ఇక అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నట్లు ఆ దేశ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి సియాన్ సావెట్ వెల్లడించారు. టెల్ అవీవ్ ఆత్మరక్షణ హక్కును కాపాడుకొనేందుకు మేం సహకరిస్తామని పేర్కొన్నారు.

**లక్షకుపైగా రాకెట్లు..** ఇప్పటికే హెజ్‌బొల్లా 11 ఇజ్రాయెల్ స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 320 కత్యూషా రాకెట్లను ప్రయోగించింది. తమ నేత ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారంగా దీనిని తొలివిడత దాడిగా అభివర్ణించింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సంస్థకు ఇరాన్ నుంచి సైనిక శిక్షణ, ఆయుధ సరఫరా పుష్కలంగా ఉన్నాయి. దీనికితోడు సిరియా పాలకుల నుంచి సాయం అందుతోంది. లెబనాన్ పార్లమెంట్‌కు 2022లో జరిగిన ఎన్నికల్లో 13 సీట్లు గెలవడం గమనార్హం. సిరియాలో జరుగుతున్న అంతర్యుద్ధంలో అధ్యక్షుడు బషర్ తరఫున పోరాడటం వీరికి కలిసివచ్చింది. యుద్ధనైపుణ్యాలు, ఆయుధ ఉపయోగానికి సంబంధించి ఇరాన్ శిక్షణ ఇచ్చింది. దీనిని ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హెజ్‌బొల్లా ఆయుధగారంలో లక్షకు పైగా రాకెట్లు ఉన్నట్లు అంచనా. వీటితోపాటు స్వల్పదూర క్షిపణులు కూడా ఉన్నాయి. సైనిక శిక్షణ పొందిన లక్షమందికిపైగా వలంటీర్లు ఉన్నారు. హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ పూర్తిస్థాయిలో దాడులు చేస్తేనే పశ్చిమాసియాలో అగ్నిగుండంగా మారే ప్రమాదముంది. తమకు పెద్ద ఇబ్బంది హెజ్‌బొల్లాతో ఉంటుందని ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. గతంలో లెబనాన్‌పై ఐడిఎఫ్ దాడులను నిలువరించేందుకు హెజ్‌బొల్లా గెరిల్లా పోరాటం చేసింది.

# ప్రకంపనలు రేపుతున్న హేమకమిటీ నివేదిక

## మలయాళ చిత్రపరిశ్రమలో ఇద్దరు ప్రముఖుల రాజీనామా





**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మళయాళ చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్‌కౌచ్ మరింత తీవ్రంగా ఉన్నదన్న ఆరోపణలపై విచారణ చేసిన హేమకమిటి ఇచ్చిన నివేదికపై చిత్రపరిశ్రమలో ప్రకంపనలు రేగుతున్నాయి. 290 పేజీల నివేదికలో రిటైర్డ్ జస్టిస్ కె హేమ మొత్తం వివరాలను పొందుపరిచారు. చిత్రపరిశ్రమలో నటీనటులపై ఒక వ్యూహాత్మకంగా వేధింపులు ఉంటాయని, అసభ్యకరంగాను, నేరపూరిత ప్రమేయం ఒత్తిళ్లు, లొంగదీసుకోవడం వంటి సంఘటనలు ఎక్కువని స్పష్టం చేసారు. ఈ నివేదిక వివరాలు బహిర్గతం కావడంతో చిత్రపరిశ్రమపై ప్రజల్లో ఏహ్యాభావం పెరిగిపోయింది. అనేక వర్గాలనుంచి విమర్శలు వెల్లువలా వస్తున్నాయి. దీనితో ఇద్దరుప్రముఖ నాయకులు తమ రాజీనామాలు సమర్పించారు. దర్శకుడు రంజిత్ బాలకృష్ణన్; నటుడు సిద్ధికీలు తమకు ప్రభుత్వ పరంగా లభించిన పదవులకు రాజీనామాచేసారు. రంజిత్ ప్రముఖ నిర్మాత కేరళ చలనచిత్ర అకాడమీకి ఛైర్మన్‌గా ఉన్నారు. తనపట్ల ఒక బెంగాలి నటి చేసిన అనుచిత వ్యాఖ్యలకు కినుక వహించి ఆయన రాజీనామా చేసారు. కొన్నేళ్లక్రితం ఒక చిత్రం షూటింగ్‌లో రంజిత్ తనపట్ల అసభ్యంగాప్రవర్తించాడని ఆరోపించింది. అయితే రంజీత్ ఈ వ్యాఖ్యలు ఖండించి అసలు బాధితుడిని తానేనని అన్నారు. అకాడమీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఒకవర్గం పనికట్టుకుని తనపై విష్రప్రచారం చేస్తోందన్నారు. తనపై వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని అన్నారు. అందువల్ల న్యాయపరంగానే వాస్తవాలు వెలికితీయాలని నిర్ణయించుకున్నానని అందువల్లనే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మీడియా నుంచి కూడా తనను ఏకపక్షంగా టార్గెట్‌చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అందువల్లనే ఆపదవినుంచి దిగిపోతున్నట్లు తెలిపారు. అలాగే నటుడు సిద్ధికీ అసోసియేషన్ ఆఫ్ మళయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ)కు ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఒక నటి తనను సిద్ధికి లైంగికంగా వేధించాడని ఆరోపించింది. తాను 21 ఏళ్ల వయసులో ఉన్నపుడు ఒక చలనచిత్రంపై చర్చల సమయంలో సిద్ధికి తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. అలాగే అమ్మ లోఉన్న ఉపాధ్యక్షుడు జయన్ చేర్తాలా, నటులు అనూప్ చంద్రన్‌లు సిద్ధికి నిర్ణం సమర్థించారు. నైతికంగా సరైన నిర్ణయంప్రకటించారన్నారు. 2017లో ప్రయాణంలో ఉన్న సమయంలో ఒక గుంపు తనను వేధించి లైంగికంగా హింసించారని ఆనటి ఆరోపించింది. అప్పట్లో ఈకేసు సంచలనం కలిగించింది. ఆనాటి ప్రముఖ నటుడు దిలీప్ అరెస్టు కాబడి మూడునెలలు రిమాండ్ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు.

హేమకమిటీ ఇచ్చిన నివేదికలో అనేక లైంగిక హింస సంఘటనలు న్నాయని, లైంగికదోపిడీ,లింగవివక్ష, అసభ్యతా వారణాలను మళయాళం సినిమాలో మహిళలు ఎదుర్కొన్నారని కమిటీ సూచించింది. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఉన్న పలుకు బడితో పరిశ్రమలో ఒక చిన్న గ్రూపు అత్యంత పలుకుబడి పరపతి కలిగినవారే ఎదుగుతున్నారని, నిర్మాతలు, డైరెక్టర్లు, యాక్టర్లు వారేనని కమిటీ నివేదించింది. ఎవరు వారి డిమాండ్లను వ్యతిరేకించినా వారికి ఇక మనుగడ ఉండదని కమిటీలో స్పష్టంగా పొందుపరిచారు. ఈ కమిటీ నివేదికపై రాజకీయ పార్టీలనుంచి తీవ్ర స్పందన వచ్చింది. యుడిఎఫ్ ఈ కమిటి నివేదికను అనుసరించి మహిళా ఐపిఎస్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్‌చేసింది. కేరళ కాంగ్రెస్‌కమిటీ, బిజెపిలు కూడా ఈ నివేదికలో ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేరళ రాష్ట్ర మహిళా కమిషన్‌కూడా విచారణకు ఆదేశించింది. చలన చిత్రాల షూటింగ్‌సెట్‌లలో గ్రీవెన్స్ సెల్ ఉండాలని ఆదేశించింది. మళయాళ చిత్రపరిశ్రమలోని పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ కలిసి ది వుమన్ ఇన్ సినిమా కలెక్టివ్ అనే సంస్థను స్థాపించారు. హేమ కమిటి నివేదికను వారంతా స్వాగతించారు. ఇదిలాఉంటే రంజిత్ రాజీనామాను పలువురు మంత్రు లుకూడా స్వాగతించారు. సాంస్కృతిక వ్యవహా రాల మంత్రి సాజిచెరియన్ సైతం రంజిత్‌కు మద్దతుగా నిలిచారు.

# రాజకీయాల్లో యువ ప్రాతినిధ్యంతోనే ప్రజాస్వామ్యానికి బలం

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని యువత రాజకీయాల్లోకి వస్తేనే ప్రజాస్వామ్యం మరింత పటిష్టం, శక్తివంతం అవుతుందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు ఇప్పటినుంచే పునాదులు పడుతున్నాయన్నారు. నెలవారీ మన్‌కీబాత్ కార్యక్రమంలోప్రధానిమోడీ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజునే తాను లక్షమంది యువత ఎలాంటి రాజకీయ నేపథ్యంలేనివారి రాజకీయాల్లోకి వస్తే నవీన భారతావని కలలు సాధ్యం అవుతాయని చెప్పానని గుర్తుచేసారు. అన్నిరంగాలనుంచి లెక్కలేనంతమంది స్వాతంత్రోద్యమంలో పాల్గొంటేనే ఆనాడు స్వాతంత్ర్యం సాధించుకున్నామని, వారందరికీ ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదని గుర్తుచేసారు. ఇపుడు కూడా భారీ సంఖ్యలో యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షతో ఉన్నారని, అయితే వారికి సరైన అవకాశం మార్గదనిర్దేశనం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలోనే మోడీ ఎక్కువమంది యువ పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు. విభిన్నరంగాల స్టార్టప్‌లు కొనసాగిస్తున్న వారితోనే ఎక్కువ ముఖాముఖి నిర్వహించారు. స్టార్టప్‌ల రంగంలో ఇపుడు దేశంలో మంచి వాతావరణం ఉందని వారంతా ప్రధానికి చెప్పారు. ఇక అంతరిక్ష రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలోని యువత లబ్దిపొందుతున్నారని అన్నారు. ఇపుడు దేశం తన మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఆగస్టు 23వ తేదీని నిర్వహించుకున్నదని, చంద్రాయన్ విజయవంతంగా ప్రయోగించి ఏడాది పూర్తి అయిందని అదే రోజును మనం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. ఈరంగంలో విభిన్న సంస్థలు, విభన్న రంగాలకు చెందిన ప్రముఖులు ఇక్కడి పరిశోధక, అభివృద్ధి వాతావరణం పెంచేందుకు విశేష కృషిచేసాంన్నారు. ఈ రంగంలో మరింతగా సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.

చంద్రుడి దక్షిణ ధృవంపై దిగిన తొలిదేశంగా భారత్ నిలిచిందని గుర్తుచేసారు. అంతరిక్షరంగం యువతను ఆకర్షి స్తోందని తెలిపారు. ఈ ఏడాది హర్‌ఘర్ తిరంగా ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాలవద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సామాజిక వేడుకగా మారిందని తెలిపారు. తన పిలుపు మేరకు దాదాపు ఐదుకోట్ల మందికిపైగా జాతీయ జెండాతో ఫోటోలు దిగి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు వెల్లడించారు.

# ప్రధాని మోడీని ఇస్లామాబాద్‌కు ఆహ్వానించిన పాక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ప్రధాని నరేంద్ర మోడీని పాకిస్థాన్‌లోని ఇస్లామబాద్‌కు ఆహ్వానించింది. ఈ యేడాది అక్టోబరులో ఇస్లామాబాద్ వేదికగా నిర్వహించనున్న కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (సిహెచ్‌జి) సమావేశానికి మోడీతో పాటు షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)కు చెందిన ఇతర నేతలను ఆహ్వానించింది. గత యేడాది ఉజ్బెకిస్థాన్‌లోని సమర్కండ్ నగరంలో నిర్వహించిన ఎస్‌సిఒ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు షిజిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా అగ్ర నేతలంతా హాజరయ్యారు. కాగా పాక్‌తో సమస్యాత్మక సంబంధాల నేపథ్యంలో అక్కడికి వెళ్లడానికి మోడీ సిద్ధంగా లేరని సంబంధిత వర్గాల సమాచారం. గతంలో మాదిరిగానే భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్‌ను అక్కడకు పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జమ్మూలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో మన విదేశాంగ మంత్రి భద్రతపై నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. గతేడాది బిష్కెక్‌లో జరిగిన సిహెచ్‌జి సమావేశంలో జైశంకర్ పాల్గొన్నారు. పాకిస్థాన్‌లో చివరిసారిగా 2015లో అప్పటి భారత విదేశాంగమంత్రి సుష్మాస్వరాజ్ పర్యటించారు.

రష్యా, చైనా నేతృత్వంలోని సిహెచ్‌జిలో భారత్, పాక్ సభ్యులుగా ఉన్నాయి. ఇది ప్రాంతీయ భద్రత, మధ్యఆసియా దేశాలతో సహకారం వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది. ప్రస్తుతం సిహెచ్‌జికి అధ్యక్షత వహిస్తున్న పాక్ అక్టోబరు 15–16 తేదీల్లో దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమావేశంలో నాయకులు స్వయంగా పాల్గొనలేని పరిస్థితుల్లో వర్చువల్ విధానం ఉంటుందా లేదా అనే విషయం ఇంకా వెల్లడించలేదు.

గత నెలలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ పాక్‌కు చురకలు అంటించారు. చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. పరోక్ష యుద్ధంతో ఇంకా కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉందన్నారు.

# 17న ప్రధానిచే ఒడిశాలో సుభద్ర యోజన ప్రారంభం



**భువనేశ్వర్, ఆగస్టు 25:** ఒడిశాలో బిజెపి ప్రభుత్వం మహిళలకోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న సుభద్ర యోజన పథకంప్రారంభోత్సవానికి వచ్చేనెల 17న ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతారని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. మూడురోజుల పర్యటనలో భాగంగా సొంత రాష్ట్రం వచ్చిన కేంద్ర మంత్రి ఆదివారం పూరీ జగన్నాథుడిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝీ, ఇద్దరు డిప్యూటి సిఎంలు ప్రధానిని ఈ పథకం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారని, అందుకు మోడీ కూడా అంగీకారం తెలిపారని వెల్లడించారు. పూరీ జగన్నాథుడి ఆలయంలోని రత్న భాండాగారం నిర్వహణ అందులో ఖజానాను ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతస్థాయం బృందం త్వరలోనే తనిఖీచేస్తుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనమేరకు ఒడిశా ప్రభుత్వం రత్నభాండాగారంలో ఉంచిన ఆభరణాలు ఇతరవిలువైన వస్తువుల జాబితాను తయారుచేస్తున్నదన్నారు. తాజా జాబితాను మునుపటి జాబితాతో పోల్చి చూస్తుందని తెలిపారు. పూరీ నగరాన్ని అత్యాధునిక ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధిచేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రతి మహిళకు 50 వేలు చొప్పున ఇస్తామని ఇటీవల ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఒడిశాప్రజలు మాపై విశ్వాసం ఉంచారు. అందువల్ల మోహన్ మాఝీ సారథ్యంలోని ఏర్పాటయిన బిజెపి ప్రభుత్వం ఈపథకానికి సంబంధించి మార్గదర్శకాలను ఇప్పటికే ఖరారు చేసింది. 26 నుంచి 50 ఏళ్ల వయసున్న సుమారు కోటి మంది అర్హులైన పేద మహిళలకు ఏడాదికి రూ.10వేల చొప్పున మొత్తం ఐదేళ్లలో రూ.50వేలు అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.

# జార్ఖండ్‌లో ఒకేసారి 12,051మందిపై ఎఫ్ఐఆర్..



**రాంచి, ఆగస్టు 25:** జార్ఖండ్‌లో ఒకేసారి ఏకంగా 12,051 మందిపై ఎఫ్ఐఆర్‌లునమోదుచేసారు. రాంచీలో ముందురోజు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పోలీస్ సిబ్బందితోపాటు పార్టీ కార్యకర్తలు ఘర్షణలకు దిగారనే ఆరోపణలపై ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఎఫ్ఐఆర్ నమోదయిన 12,051 మందిలో 51 మందికి ఘర్షణల్లో ప్రమేయం ఉందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కేసులు నమోదయిన నిరసనకారుల్లో పార్టీ జార్ఖండ్ అధ్యక్షుడు బాబులాల్‌మరాండి, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు అమర్‌కుమార్ బౌరీ, కేంద్ర మంత్రి సంజయ్‌సేథ్, కేంద్ర మాజీ మంత్రి అర్జున్‌ముండాతోపాటు పలువురు బిజెపి ప్రముఖ నాయకులు కూడా ఉన్నారు. ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను రాంచీ సీనియర్ పోలీస్ సూపరిటెండెంట్ చందన్‌కుమార్ సిన్హా వెల్లడించారు. మేజిస్ట్రేట్ వాంగ్మూలం ఆధారంగా రాంచీలోని లాల్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌న మోదయిందని, నమోదయిన వ్యక్తులపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని సిన్హా తెలిపారు. పోలీసులతో ఘర్షణల్లో ప్రమేయం ఉందని భావిస్తున్న 51 మంది వ్యక్తులతోసహా 12వేల మందిపై ఎఫ్ఐఆర్ నమోదయిందని లాల్‌పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి రూపేష్‌కుమార్ సింగ్ తెలిపారు. ఇదిలా ఉండగా తమ పార్టీకి చెందిన ప్రముఖ నేతలు మొదలు కొని కార్యకర్తలపై ఇంత పెద్ద సంఖ్యలో పోలీసులు కేసులు నమోదుచేయడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి నిరసన చేపట్టింది. జార్ఖండ్‌లో భారతీయ జనతా యువమోర్చా ర్యాలీ నిర్వహించింది. హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలం అయిందని రాంచీలో జరిగిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. దీనితో పోలీసుల తీరుకు నిరసనగా బిజెవైఎం కార్యకర్తలు నిరసనకు పిలుపునిచ్చారు. అన్ని జిల్లాప్రధాన కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లవద్ద నిరసనలు చేపట్టారు. నిరసన ర్యాలీలో హేమంత్‌సోరెన్‌ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం అయిందంటూ నినాదాలు చేసారు. కాగా ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు ఏర్పాటుచేసిన బారికేడ్లను పోలీసులు బద్దలు కొట్టారు. ఈ క్రమంలో బిజెపి యువమోర్చా కార్యకర్తలు పోలీసులమధ్య ఘర్షణ జరిగింది. బిజెవైఎం కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్, వాటర్ క్యాన్లను రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించారు. ఈ ఘర్షణలో పలువురు ఆందోళనకారులు, పోలీసులు గాయపడ్డారు. ఘర్షణ అనంతరం జిల్లాయంత్రాంగం భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 సెక్షన్‌లోని 163ను అమలుచేసింది.

ఈ సెక్షన్ గతంలోని సిఆర్‌పిసిలోని సెక్షన్ 144స్థానంలో వచ్చిందే. ఉద్రిక్తపరిస్థితులు మరింత ముదిరిపోకుండా ఉం డేందుకు పోలీసు అధికారులు ఈ నిర్ణయం అమలు చేసారు.

## ఆర్‌జికార్‌లో హత్యాచార ఘటన నేపథ్యంలో

# డాక్టర్ సందీప్ ఘోష్ ఇంటిపై సిబిఐ దాడులు



**కోల్‌కతా, ఆగస్టు 25:** కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్ ఆస్తులపై ఆదివారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) దాడులు మొదలుపెట్టాయి. మొత్తం 15 చోట్ల ఏకకాలంలో సిబిఐ బృందాలు తనిఖీలు మొదలు పెట్టాయి. ఆర్జీ కర్ మెడికల్ మెడికల్ కళాశాలలో జరిగిన ఆర్థిక అవకతవకల ఆరో పణపై ఈ చర్యలు చేపట్టారు. ఇప్పటికే అవకత వకలకు పాల్పడినట్లు సిబిఐ ఘోష్‌పై కేసులు నమోదు చేసింది. ఈ నెల 9వ తేదీ ఆర్జీకర్ ఆస్పత్రిలో ట్రెయినీ పిజి డాక్టర్ హత్యాచారానికి గురికావడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దర్యాప్తు ఉందనే విమర్శలు రావడంతో హైకోర్టు కేసును సిబిఐకి బదలీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్జీ కర్ ఆస్పత్రిలో గతంలో పనిచేసిన డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్‌అలీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌పై తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. ఈ కేసును కూడా న్యాయస్థానం సిబిఐకి బదలీ చేసింది. మూడు వారాల్లోగా దర్యాప్తు స్టేటస్ రిపోర్టును సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

# ఎల్జేపీ అధ్యక్షుడుగా చిరాగ్‌పాశ్వాన్ ఏకగ్రీవ ఎన్నిక



**పాట్నా, ఆగస్టు 25:** లోక్‌జనశక్తిపార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడుగా ఆ పార్టీనేత కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తిరిగి ఎన్నికయ్యారు. దీనితో వచ్చే ఐదేళ్లు ఆయన పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతారు. రాంచీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో చిరాగ్ పాశ్వాన్ తిరిగి పార్టీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎల్జేపీ ఆదివారం ప్రకటించింది. ఎల్జేపీ రామ్‌విలాస్ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర మంత్రి హాజీపూర్ లోక్‌సభ ఎంపి చిరాగ్‌పాశ్వాన్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు తెలిపిన పార్టీ ఆయనకు మా అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రకటన వెలువరించింది. చిరాగ్ సమర్థ నాయకత్వంపై నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంల పార్టీ పూర్తి విశ్వాసం వ్యక్తంచేసిందని ఆయన నిర్దేశకత్వంతో పార్టీకొత్తపుంతలు తొక్కుతుందని బలంగా నమ్ముతోందని తెలిపింది. పార్టీ అధ్యక్షుడుగా తిరిగి తనను ఎన్నుకున్నందుకు కార్యకర్తలు ఆఫీస్ బేరర్లకు చిరాగ్‌పాశ్వాన్ కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి దివంగత రామ్‌విలాస్ పాశ్వాన్ విజన్‌కు అనుగుణంగా పార్టీ నిర్మాణానికి కృషిచేస్తానని వాగ్దానం చేసారు. జార్ఖండ్‌అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ బిజెపితో పొత్తుతోకానీ స్వతంత్రంగా కానీ పోటీ చేస్తుందని చెప్పారు.

# మిస్ ఇండియా జాబితాలో ఒక్కరైనా దళితులులేరు..

## సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో రాహుల్ గాంధీ

## రాహుల్ తన పిల్లచేష్టలు పోనిచ్చుకోలేదు:కేంద్రమంత్రి రిజిజు



**న్యూఢిల్లీ,ఆగస్టు 25:** దేశంలో 90శాతంగా ఉన్న జనాభాకు రిజర్వేషన్ల ఫలాలు అందడంలేదని, అందువల్లనే కులగణన చేపట్టాలనికోరుతున్నట్లు రాహుల్ గాంధీ అన్నారు. అంతేకాకుండా మిస్ ఇండియా జాబితాలోకూడా దళితులు ఒక్కరూ లేరని, ఈ జాబితాను పరిశీలించానని, ఒక్కరూ దళితులు, ఆదివాసీ, ఒబిసి కులానికి చెందిన మహిళలులేరని, క్రికెట్, బాలివుడ్‌గురించి మాట్లాడుతుంటారని, టివిల్లో చూపిస్తారని,ఏ ఒక్కరూ కూడా చర్మకారులు, ప్లంబర్లగురించి మాట్లాడరని మీడియారంగంలోని టాప్ యాంకర్లు కూడా 90శాతం జనాభానుంచి లేరని ఇలా అయితే వికసిత్‌భారత్ లక్ష్యసాధన ఎలా చేస్తారని రాహుల్ ప్రసంగించారు. అందువల్లనే మేం కులగణన చేపట్టాలని కోరుతున్నామని జనాభా దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలన్నదే తమ అభిమతమని రాహుల్ అన్నారు. మీడియా సంస్థలు, కార్పొరేట్లు, బాలివుడ్, మిస్ ఇండియాల్లో ఎం తమంది 90శాతం జనాభానుంచి వచ్చినవారున్నారని ప్రశ్నించిన రాహుల్ దేశ జనాభాలో ఎక్కువ మంది ఉన్న వీరికి సరైన వాటా లభించాలని వాటిని చెక్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే రాహుల్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. రాహుల్ పిల్లచేష్టలు పోనిచ్చుకోలేదని, సాక్షాత్తూ రాష్ట్రపతి గిరిజన తెగకు చెందిన వారని, ప్రధాని మోడీ ఒబిసికేటగిరీ నుంచి వచ్చినవారేనని, అనేక మంది ఎమ్మెల్యేలు ఎస్సీఎస్టీ తెగలకు చెందిన వారున్న అంశం విస్మరించారని, రాహుల్ వ్యాఖ్యలు వినోదానికి పనికొస్తాయని, అయితే రాజకీయ పరిణతి పెంచుకోవాలని కిరెన్ రిజిజు హితబోధ చేసారు. అయితే మీ విభజన రాజకీ యాల్లో ఒబిసిలను పావులుగా చేయవద్దని చుర కలు వేసారు. ప్రభుత్వాలు మిస్‌ఇండియా, అథ్లెట్లను ఎంపికచేయవని నటీనటులను చిత్రాల కోసం ప్రభుత్వాలు ఎంపికచేయవని గుర్తు చేసారు.

# టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ అరెస్టు



**పారిస్,ఆగస్టు 25:** టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సిఇఒ పావెల్ దురోవ్‌ను ముందురోజు రాత్రి ఫ్రాన్స్‌లో అధికారులు అరెస్టుచేసారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని బోర్గెట్ విమానాశ్రయంలోనే దురోవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ఆయనను అరెస్టు చేసినపుడు అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి విమానాశ్రయంలో తన ప్రైవేటు జెట్‌లో దిగాడు. ఒకేసులో కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈ విషయమై టెలిగ్రామ్ ఇంకా స్పందించనప్పటికీ ఆ విషయంపై ఆయనను అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఫ్రెంచ్ పోలీసులు తెలిపారు. ఈ అరెస్టు నేపథ్యంలో రష్యా బ్లాగర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫ్రెంచ్ రాయబార కార్యాలయాల వెలుపల నిరసనలను తెలపనున్నట్లు ప్రకటించారు. టెలిగ్రామ్ యాప్‌కు సంబంధించిన కేసులో దురోవ్‌ను అరెస్టుచేసారు. వాస్తవానికి టెలిగ్రామ్‌లో మోడరేటర్లు లేకపోవడంపై ఫ్రెంచ్‌పోలీసులు తమ దర్యాప్తును కేంద్రీకరించారు. మోడరేటర్లు లేకపోవడంవల్ల మెసేజింగ్ యాప్‌లో నేర కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగే ఛాన్స్ ఉందని పోలీసులు చెపుతున్నారు. దీని కారణంగా యాప్ ద్వారా నేర కార్యకలాపాలు పెరుగుతున్నట్లు ఫ్రెంచ్ ఏజెన్సీ తెలిపింది. ఈక్రమంలోనే మోసం, మాదకద్రవ్యాల అక్రమరవాణా, సైబర్‌నేరాలు, ఉగ్రవాదాన్నిప్రోత్సహించినందుకు దురోవ్‌పై ఈ ఏజెన్సీ అరెస్టు వారంట్ జారీచేసింది. దురోవ్ తన సోషల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్ నేరపూరిత వినియోగాన్ని అరికట్టడంలో విఫలమైందని ఏజెన్సీ పేర్కొంది. అందుకే ఆతడిని అరెస్టుచేసారని చెపుతున్నారు. కొన్ని ప్రభుత్వాలు తనపై ఒత్తిడితెచ్చేందుకు ప్రయత్నించాయని, ఇపుడు 900 మిలియన్లమంది క్రియాశీలక యూజర్లు ఉన్న ఈయాప్ తటస్థ ప్లాట్‌ఫామ్‌గా ఉంటుందని దురోవ్ అంటున్నారు. ఈ కేసులో 20 ఏళ్ల శిక్షపడే అవకాశం ఉందని తెలుస్తోంది. 39 ఏళ్ల దురోవ్ రష్యాలో జనినమంచాడు. ఆయన మెసేజింగ్‌యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు.

## ఘనంగా లక్ష్మి గణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ఆరిలోవ, ఆగస్టు 25, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధి లోగల పెదగదిలి గ్రామ ంలో వెలిసిన శ్రీ లక్ష్మి గణపతి ఆలయ 6వ వార్షి కోతవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. వేకువజాము నుండే ఆల యం వద్దకు భక్తులు చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణ ంలో మహాఅ న్నదానం కార్యక్ర మం చేపట్టారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅ తిధిగా 9వ వార్డు ఇంచార్జ్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. స్వామి వారి ప్రసాదం స్వీకరించేందుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అలయ అధ్యక్షులు చివ్వేటి పైడిరాజు, పిట్టా శంకర్‌రావు, రాయి అప్పలనాయుడు, సంపంగి సురేష్, సోంచాబు పాల్గొన్నారు.

## టీడీపీ బీసీ సాధికార సమితి కన్వీనర్ మల్ల సురేంద్ర జన్మదిన వేడుకలు



విశాఖపట్నం ఆగస్టు 25, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణ మెయిన్ రోడ్డు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర జన్మదిన వేడుక లు స్వగృహం వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు సురే ంద్ర మిత్రమండలి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్ర మానికి ముఖ్యఅతి దులుగా విచ్చేసిన మాజీ శాసన సభ్యులు పీలా గోవిందసత్యనా రాయణ జనసేన పార్టీ ఇంచార్జి భీమర్శెట్టి రామ్‌కి టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ మాడుగుల టీడీపీ ఇంచార్జి పివిజి కుమార్ ఎల్లమంచిలి ఇంచార్జి ప్రగాడ నాగేశ్వరరావు బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు చలనచిత్ర ప్రముఖ దర్శకులు నక్కిన త్రినాధరావు సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి అందరూ మల్ల సురేంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి మాజీ శాసనసభ్యులు సురేంద్ర తెలుగుదేశం పార్టీకి అత్యున్నత పదవిని పొందే సమయం ఆసన్నమై నదని అధినాయకులు కూడా మల్ల సురేంద్రకి సముచితమైన స్థానాన్ని ఇవ్వాలని నిర్ణయించారని, త్వరలోనే ఈ శుభవార్తని మనం వింటామని తెలియజేశారు. మల్ల సురేంద్ర నాకు వెన్నుదన్నుగా ఉన్నారని రాజకీయంగా ఎంతో ఆర్థికంగా నష్టపోయినప్పటికి ఎప్పుడూ కూడా జంకకుండా బదర్కొండ అధికారం లేనప్పుడు కూడా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి టీడీపీలో నాయుడిగా అధిస్టానం దృష్టిలో ఉన్నాడని అటువంటి మల్లసురేంద్రకు మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జనసేన పార్టీ ఇంచార్జి బేమర్మెట్టిట రాంకీ మాట్లాడుతూ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కూఆ సురేంద్రకి మంచి పదవి రావాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ సభకు ప్రత్యేక అతిధిగా విచ్చేసిన చలనచిత్ర దర్శకులు నక్కిన త్రినాధ రావు మాట్లడుతూ అనకాపల్లిలో నా మొదటి చిత్రం నుంచి నన్ను ఎంతో ప్రోత్స హిస్తున్న మిత్రుడు మల్ల సరేంద్ర అని కల్మషం లేని మంచి వ్యక్తత్వంతో ఉన్న సురేంద్ర పుట్టిన రోజు వేడుకలే రని అందుకే సురేంద్రతో ఒక్కసారి పరిచయం అయితే ఎవరు వదులుకోలేరని అందుకే సురేంరద పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడానికి ప్రత్యేకంగా వచ్చానని తెలియజేశారు. చివరిగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ ఈఏడాదివ పుట్టినరోజుకి ఒక ప్రత్యేకత ఉన్నదని కూటమి ప్రభుత్వం ఏర్పడడం గాడి తెప్పిన ఏపీలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఎంపీ సీఎం రమేష్ పరిపాలనలో అనకాపల్లి పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని పొత్తుల్లో భాగంగా ఎమ్మెల్యే సీటు త్యాగం చేసిన పీలా గోవింద్‌కి త్వరలోనే మంచి నామనేటెడ్ పోస్ట్ వస్తుందని తెలుగుదేశం పార్టీలో ఎన్నో సంవత్స రాలు నుంచికష్టపడుతున్న వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు కచ్చితంగా ప్రాధానిస్తూ గౌరవిస్తారని పుట్టినరోజు వేడుకలకు నన్ను అభిమానించి ఎంతో దూరం నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమలో జీవీఎంసీ డివిజన్స్ ఇన్చార్జులు మాధంశెట్టి నీలాబాబు బొడ్డేడ జోగునాయుడు, పోలవరపు త్రినాధ్ బద్దపు ప్రసాద్ డాక్టర్‌నారాయణరావు కసింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళీధర్ కార్యదర్శి కొట్నీ బాలాజి బలిశెట్టి శ్రీనివాసరావు, తెలుగు రైతు ఉపాధ్యక్షులు ఉగ్గిన రమణమూర్తి, అనకాపల్లి మండల పార్టీ నాయకులు పచ్చికూర రాము కర్రీ బాబీ, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి




సబ్బవరపు గణేష్ తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి, అధ్యక్షుడు మరపు రెడ్డి సత్యనారాయణ, అధిక స్థాయిలో కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల నందు సేఫ్టీ ఫోకస్ పుస్తక ఆవిష్కరణ

మధురవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త

విశాఖ నందు గల ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్ హెజార్డ్స్ అండ్ ఫైర్ హెజార్డ్స్ కంట్రోల్ మేజర్స్ పై జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ జే శివశంకర్‌రెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొని ఉపన్యసించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎన్ఆర్ సురేష్ ఆర్ మధుకుమార్ మొదలగు పారిశ్రామిక భద్రతా అధికారు లచే ఉపన్యాసాలు కూడా ఇప్పించటం జరిగింది. ఈకార్యక్రమంలో సేఫ్టీ ఫోకస్ అనే పుస్తక ఆవిష్కరణ కూఆ ముఖ్య అతిధిచే ప్రిన్సిపాల్ డా కెవి రమణ కెమికల్ విభాగాధిపతి డా. బీ వి లక్ష్మణరావు, స్టేఫ్టీ కోర్స్ కోఆర్డినేటర్ ఏ వరహాలు సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 40మంది ఇండ స్ట్రీయల్ సేఫ్టీ, కెమికల్ సేఫ్టీ ఫైర్ సేఫ్టీ విద్యార్థులుకూడా పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

## క్వీన్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సంప్రదాయ ర్యాంప్ వాక్

### అదరహో అనిపించిన శ్రావణ లక్ష్ములు



విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త

క్వీన్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో శ్రావణ లక్ష్మి పేరుతో ఆదివారం నిర్వహించిన సంప్రదాయ ర్యాంప్ వాక్ విశాఖ వాసులను విశేషంగా అలరించి ంది. ఒక ప్రయివేటు హోటల్ నిర్వహించిన ర్యాంప్వాక్ షోలో విశాఖ విజయనగరం, శ్రీకాకుళం ఒరిస్సా నుంచి హాజరైన పలువురు వివాహితులు సంప్రదాయ చీరకట్టుతో మిసెస్ శ్రావణ లక్ష్మి విబాగంలో పరికిణీఓణీలతో యువతలు మిస్ శ్రావణ లక్ష్మి విభాగంలో ర్యాంప్ పై నడుస్తూ అదరహో అనిపించారు. ముఖ్య అతిధులుగా వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు పేడాడరమణికుఆమరి రమా సత్యనారాయణ, విజయస్వాతిలతో కలిసి క్వీన్స్ ఈవెంట్స నిర్వాహకురాలు మోదవలస ఉషారాణి, జ్యోతి ప్రజ్వలన చేశారు. మిసెస్ శ్రావణ లక్ష్మి, అనంతరం శ్రావణ మాసం, పసుపుకుంకుమ, తాంబూలం, తదితర అంశాలపై మహిళలు వివరించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది న్యాయనిర్ణేతలుగా సంగీత స్వర్ణలత, మధురి, నక్షత్రలు వ్యవహరించారు.

## ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్‌గా కంచర్ల అచ్యుతరావు

జగదాంబ, ఆగస్టు 24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్‌గా డా.కంచర్ల అచ్యుతరావు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారని ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి చవల మురళీ కృష్ణ తెలిపారు. కంచర్ల ఉపకార్ ట్రస్టు అధ్యక్షులుగా, సినీ నిర్మాతగా, విశాఖ సకలకళాకారుల సంక్షేమ సం ఘానికి అధ్యక్షులుగా సేవలందిస్తున్న సంగతి తెల్సిం దే. ఈ సందర్భంగా చైర్మన్ కంచర్ల అచ్యుతరావు మా ట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల సినీ పరిశ్రమలో 24 క్రాఫ్ట్స్‌లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు కృషిచేస్తానన్నారు. ఏ ప్రాంతంలో షూటి ంగ్‌లు జరిగితే అ ప్రాంత కార్మికులకే అవకాశం కల్పించి వారి జీవనోపాధికి సహాయపడతాన న్నారు. ఈ సందర్భంగా కళాకారులు, ఫిల్మ్ ఇండస్ట్రీ ఉద్యోగులు కంచర్ల అచ్యుతరావును ఘనంగా సన్మానించా రు.ఫెడరేషన్ అధ్యక్షుడు తోరంరాజా, ఉపాధ్యక్షుడు కొండపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సంగీత ప్రియులను ఓలలాడించిన సినీ గీతాలు



జగదాంబ, ఆగస్టు 24, ప్రభాతవార్త

నటరత్న కల్చరల్ అసోసియేషన్ 3వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు భయ్యాశ్రీనివాస్ ఆధ్వర్య ంలో నిర్వహించిన సినీ సంగీతవిభావరి ఆద్యంతం సంగీత ప్రియులను ఓలలాడించింది. ఈ సందర్భంగా గాయనీ, గాయకులు పలు చిత్రాల్లోని హుషారైన పాటలను మధురం గా ఆలపించారు. ఈ సందర్భంగా గాయకుడు మహమ్మద్ ఖాన్, భయ్యాశ్రీనివాస్, సత్యనారాయణ, మహిళా గాయనీమణులు పలు చిత్రాల్లోని పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా ఉపకార్ ట్రస్టు వ్యవస్థాపకుడు, సినీ నిర్మాత డా.కంచర్ల అచ్యుతరావు హాజరై కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.

## ఘనంగా 'బాలబాట' వార్షికోత్సవ వేడుకలు

జగదాంబ, ఆగస్టు 25, ప్రభాతవార్త



బాలల మాసపత్రిక 'బాలబాట' వార్షికోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక పౌరగ్రంధాలయంలో ఘనంగా జరిగాయి.కొల్లూరు స్వరాజ్యం వెంకటరమణమ్మ సంపాదకత్వంలో వెలువడుతున్న బాలబాట 17వ వార్షికోత్స వానికి పౌరగ్రంధాలయం వేదిక అయ్యింది. గరిమ సాహితీస ంస్థ అధ్యక్షులు కె.నరసింహం స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో సాహిత్య అకాడమి బాలసాహిత్య పురస్కార గ్రహీత, నేషనల్ బుక్‌ట్రస్ట్ దక్షిణ ప్రాంత అధికారి డాక్టర్ పత్తిపాక మోహన్ ముఖ్యఅ తిధిగా పాల్గొని మాట్లాడారు.బాలబాట సంపాదకురాలు కొల్లూర స్వరా జ్యం వెంకటరమణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఆకాశవాణి కార్యనిర్వహణ అధికారి బి.రామ సూర్యప్రకాష్‌రావు ఆత్మీయ అతిధిగా పాల్గొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యా లయం తెలుగుశాఖ, పాఠ్యప్రణాళిక విభాగం చైర్మన్ ఆచార్య అయ్యగారి సీతారాత్నం, రంగస్థల ప్రము ఖులు రంగసాయినాటక గ్రంధాలయం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి, సీనియర్ జర్నలిస్టు నాగనబో యిన నగేశ్వరరావు, రచయిత్రి కల్లేపల్లి స్వర్ణలలిత వేదికను అలంకరించి ప్రసంగించారు. రమణమ్మ తొలిపలుకులలో బాలబాట పదహారేళ్ళప్రస్థానాన్ని వివరించారు. పత్రిక నిర్వహణలో సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.'పూలమాల' (పిల్లల నాటికలు), కల్లేపల్లి స్వర్ణలలిత రచించిన 'స్నేహదివ్వెలు', ఆచార్య సీతారత్నం రచించిన 'ఐసన్ యాత్ర' పుస్తకాలను అతిధులు ఆవిష్కరించారు. ముఖ్యఅతిధి పత్తిపాక మోహన్ మాట్లాడుతూ బాలబాట పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు.పుస్తకం వర్ధిల్లాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన పుస్తకాలలోని వివరాలను వక్తలు విపులంగా వివరించారు.ఆకాశవాణి కార్యనిర్వహణాధికారి బి.రామసూర్యప్రకాశరావు మాట్లాడుతూ బాలబాట రమణమ్మ బాలసాహిత్య సేవను, పత్రికా నిర్వహణను శ్లాఘించారు. పిల్లల చేత చదివించే భాధ్యతను సాహితీవేత్తలు స్వీకరించాలని పిలుపునిచ్చారు.పి.వినరామ్‌కుమార్ వందనసమర్పణతో సభ ముగిసి ంది. మేడా మస్తాన్‌రెడ్డి, వర్రే నాంచారయ్య, అడపా రామకృష్ణ,ద్విభాష్యం రాజేశ్వరారావు, శేఖరమంత్రి ప్రభాకర్, డా.కెవిమూర్తి, సిహెచ్.చినసూర్యనారాయణ, కె.నరసింహం, బాలగాయత్రి సరికొండ రవీం ద్ర, అకిరి సురేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రంగసాయి నాటక గ్రంధాలయం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయిని ఘనంగా సత్కరించారు.

## జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్స్ డాన్సోటీలు

విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త

విశాఖ జిల్లా లోని పాఠశాలల విద్యార్థుల్లో సృజనాత్మక ప్రతిభను ప్రోత్స హించడానికి ఇంటర్ స్కూల్ డాన్స్ దేశభక్తి, జనపద, శాస్త్రీయ, నృత్యపోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ ధియేటర్ ఆర్ట్స్ డైరెక్టర్ ఉజ్జన్సివ్ తెలిపారు. పోటీల్లో తొమ్మిది నుంచి 12ఏళ్ళు గల వారిని జూనియర్స్ గాను పరిగణిస్తా మన్నారు. ప్రాధమిక స్థాయి పోటీలో పాల్గొనే విద్యార్థులు జానపద, శాస్త్రీయ దేశభక్తి విభాగ నృత్యంశా న్ని మూడు నిమిషాలు పాటు చిత్రీకరించి వాట్సాప్ నంబర్ 7207150372నెంబర్కు సెప్టెంబర్ 10వ తేదీ లోపు పంపించాల్సి ఉంటుందన్నారు. ఇందులో ఉత్తమ ప్రదర్శకులు సెప్టెంబర్ 10తేదీ లోపు పంపించాల్సి ఉంటుందన్నారు. ఇందులో ఉత్తమ ప్రదర్శకులు సెప్టెంబర్ 29వ తేదీ విశాఖలో జరిగే ఫైనల్స్‌పోటీలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. విజేతలకు మూడు విభాగాల్లో 8మంది విజేతలకు మూడు విభాగాల్లో నూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయబడుతుంది అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ముందుగా 8522990123ఫోన్లో సం ప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలి పాల్గొన్న ప్రతిభావంతులైన బాల కళాకారులను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి దేశ విదేశాల్లో జరిగే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.

## జాతీయ రహదారి కల్వర్టుపనుల్లో జాప్యంతో వరదనీటిలో వరిపొలాలు



### గిరిజనులు రోడ్డుపై బైఠాయింపు

రాజవొమ్మంగి, అగస్టు 25, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం మర్రిపాలెం వద్ద జరుగుతున్న జాతీయ రహదారి పనుల్లో వాగు ద్వారా వచ్చే నీరు ప్రాంతాల్లో కల్వర్టు నిర్మాణం చేయడంతో ఆప్రాంతానికి చేరిన వరదనీరు పొలాల్లోకి వెళ్లడంతో గిరిజనులకు చెందిన 30 ఎకరాల పొలం ముంపుకు గురైంది. ఈపరిస్థితుల్లో ఆదివారం మర్రిపాలెం గ్రామం వద్ద చెరుకుంపాలెం యంపిటిసి మీనవల్లి సుబ్బారావుతో బాటు గిరిజనులు రోడ్డుపై బైఠాయించారు. రోడ్డుకు ఇరుప్రక్కల వాహనాలు నిలిచి పోయాయి, పరిస్థితి తెలిసిన వెంటనే సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఇన్‌చార్జి ఎస్ఐ కె.విజయకుమార్, ఎఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ శాస్త్రి ఆప్రాంతానికి చేరుకుని రైతులు సమస్యను అడిగి తెలుసుకున్నారు. కల్వర్టు ప్రాంతాన్ని సిఐ పరిశీలించి అక్కడ రహదారి పనులను చేయించే ఇంజనీర్‌కు పొలాల్లోకి నీరు వెళ్ళకుండా వెంటనే ప్రొక్లయిన్ పనులు చేయించాలని సూచించారు. వెంటనే నీరు వెళ్ళకుండా పనులను చేసారు. ముంపుకు గురైన పొలాలు ఉన్న ప్రాంతాన్ని సిఐ చూసారు. ఒక ఎకరం పొలంలో వరినాట్లకు ఇప్పటివరకూ రూ.35 వేలు ఖర్చు చేసామని రైతులు సిఐకు తెలిపారు. సమస్యను సంబందిత అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళాలని గిరిజన రైతులు, యంపిటిసికు సిఐ సూచించారు. రైతులు నిరసన విరమించడంతో రాకపోకలు తిరిగి ప్రారంభమైనాయి, ఈకార్యక్రమంలో యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, గిరిజన రైతులు మిరియాల శ్రీరామ్మూర్తి, మల్లేశ్వరరావు, కుంజం అబ్బాయిదొర, కోటం దేవుడు, కోటం తమ్మారావు, చోడి ఆదినారాయణ, మీనవల్లి పనసయ్య రైతులు అందరూ పాల్గొన్నారు. సిఐ సన్యాసినాయుడు, ఇన్‌చార్జి ఎస్ఐ విజయ్‌కుమార్, ఎఎస్ఐ సురేష్, హెడ్‌కానిస్టేబుల్ శాస్త్రి, కానిస్టేబుల్ సురేష్, ఎపియస్‌పి సిబ్బంది విధులనునిర్వహించారు.



## లక్‌పతీదీదీలో 10 మంది మహిళా సంఘ సభ్యులకు ప్రశంసాపత్రాలు



రాజవొమ్మంగి, అగష్టు 25, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాల యంలో మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన ఏపియం ఆదినారాయణ ఆద్వర్యంలో లక్‌పత్‌దీదీ కార్యక్రమం జరిగింది. ఈకా ర్యక్రమాన్ని మహారాష్ట్రలో ప్రదానమంత్రి నరేంద్రమోడీ ప్రారంబం ప్రత్యక్ష ప్రసారాన్ని మహిళలు, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. అనంతరం రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి చేతులు మీదుగా 10 మంది మహిళాసంఘసభ్యులకు ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, సర్పంచ్ గొల్లపూడి రమణి, మండల సమైఖ్య లీడర్లు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, మండల జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, మండల బిజెపి అద్యక్షులు తాము సూరిబాబు, మండల టిడిపి మహిళా అద్యక్షురాలు ముప్పన సావిత్రి, సిసిలు పూర్ణిమ, సూర్యనారాయణ, నిర్మల, గౌరమ్మ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజ్, విఓఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద రోగికి అండగా సేవా స్ఫూర్తి



ఆరిలోవ, ఆగస్టు 25, ప్రభాతవార్త

నిరుపేద రోగికి సేవా స్ఫూర్తి అండగా నిలిచింది. చినగదిలి నేతాజీనగర్‌లో కొబ్బరికాయలు విక్రయించు కుంటూ కుటుంబం పోషించుకుంటున్న తమ్మిన రామచంద్రరావు రోడ్డు ప్రమాదంలో తీ వ్రంగా గాయ పడి మంచానికే పరిమితం అయ్యాడు. దీంతో జీవనం కష్టమయింది. మందులకు కొనేందుకు కూడా ఇబ్బం దులు పడుతున్నారు. ఈ పరిస్థితిలో రవీంద్ర నగర్ కేంద్రంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవా స్ఫూర్తి సంస్థ సభ్యులు ఆదివారం ఆ కుటుంబానికి నెలకు అవసరమైన నిత్యావసర సరుకులతో పాటు రోగికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా స్ఫూర్తి అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, సభ్యులు ఎం.పి. పాత్రుడు, సి.హెచ్. పద్మాజీ, నానాజీ, వి.కె. రాజు, ఎ. గోవింద్, గ్రామ పెద్దలు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బొత్సకు అభినందనలు



ఆరిలోవ, ఆగస్టు 25, ప్రభాతవార్త

స్థానిక సంస్థల శాసన మండల సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనా మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణను వైసీపీ శ్రేణులు ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి పి.వి. నారాయణ, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు, రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు వానపల్లి ఈశ్వర్‌రావు, ఎస్టీ జిల్లా విభాగం అధ్యక్షులు పెంద్ర అప్పన్న, మాజీ నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ మోహన్‌రావు ఎమ్మెల్సీ బొత్సను కలిసి సాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

## జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ఆవిష్కరణ

ఆరిలోవ, ఆగస్టు 25, ప్రభాతవార్త

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ప్రకటించి తమ వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. సున్నితమైన హస్తకళలతో, కాలాలకు అతీతంగా నిలిచిపోయే ఈ ఆభరణాల వేడుకలో అన్కట్ డైమండ్ పోల్కి, రత్నాలు మొదలైనవి స్వచ్ఛమైన బంగారంలో పొదిగి, అద్భుతంగా రూపొందించబడిన ఆభరణాల శ్రేణి దర్శించే అవకాశాన్ని వినియోగదారులకు అందిస్తుందని జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ సందర్భంగా, వినియోగదారులు కొనుగోలు చేసే రత్నాభరణాలు, అనకట్ డైమండ్ ఆభరణాల తరుగుపై ఫ్లాట్ 25%తగ్గింపును, పోల్కి ఆభరణాల ఫోన్ వాల్యూపై ఫ్లాట్ 25%తగ్గింపును పొందవచ్చన్నారు. సంప్రదాయం, సమకాలీన డిజైన్లతో అత్యంత జనాదరణ పొందిన మలబార్ బ్రాండ్లు ఎరా, ప్రీసియా, విరాజ్ ఆభరణాల సేకరణలపై ఈ ప్రత్యేకమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, అదనంగా పాత బంగారం మార్పిడిపై 0% తగ్గింపును, హామీతో కూడిన బైబ్యాక్తో పాటు అద్భుతమైన షాపింగ్ అనుభూతిని అందిస్తుందన్నారు. ఈ ఆఫర్లు సెప్టెంబర్ 8 వరకు అందుబాటులో ఉంటాయని, కేవలం 10%ముందుగా చెల్లించడం ద్వారా వినియోగదారుల తమకు కావాల్సిన ఆభరణాలనుఅడ్వాన్స్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎమ్.పి. అహమ్మద్ మాట్లాడుతూ మా వ్యాపార ప్రక్రియలో ప్రతి దశలో విశ్వసనీయత, పారదర్శకత, నాణ్యత కొనసాగించడం ద్వారా అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల వ్యాపారిగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రఖ్యాతిగాంచిందని, ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాల్లోని అన్ని మలబార్ షోరూముల్లో మనోహరమైన ఈ ఆఫర్లు అందిస్తున్నామన్నారు.

## బ్యూటీ హెవెన్ బ్యూటీ పార్లర్ ప్రారంభం

మధురవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త

శిష్టకరణ కుల బంధువు ఎ శైలజ కార్‌సెడ్ దగ్గరలో మోర్ పక్కన గల రోడ్డులో విజయం స్కూల్ కు చేరువలో బ్యూటీ హెవెన్ పేరుతో బ్యూటీ పార్లర్ ప్రారంభించారు ఈ శుభ కార్యక్రమాన్ని ఎపి శిష్టకరణ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి చేతుల మీదుగా ప్రారంబించారు. ఈసందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేస్తూ తమ కాళ్లపై తాము నిలబడడమే కాక ఇద్దరు ముగ్గురు నిరుద్యోగులకు ఉపాధి కల్పించినట్లు అవతుందని ముఖ్యంగా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్య కలుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎ కృష్ణారావు, ఎ శైలజ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..



విశాఖపట్నం, ప్రభాతవార్త



దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రాక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని ఆంశ)కు అంకితం.

### ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రాక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం.108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం.ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రాక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహాలను ప్రదక్షిణాల ద్వారా చేరు కొనవచ్చును.ఈ దేవాలయంలో విగ్రహాలకు కుల, సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.



### చరిత్ర...

ఎన్.ప్రహ్లాద శాస్త్రి (అమృతఆనంద నాథ సరస్వతి), 2007లో దేవీపురాన్ని స్థాపించాడు. దేవీపురంలో సహ్రాక్షి మేరు ఆలయం నిర్మాణం 1985లో ప్రారంభమైంది. ఈ దేవాలయం పూర్తియై మొదటి కుంభాభిషేకం హిందూమత సంప్రదాయం ప్రకారం 1994లో జరిగింది. పన్నెండవ వార్షికోత్సవం ఫిబ్రవరి 2007లో జరిగింది. దేవీపురం స్థాపకుడు ప్రహ్లాద శాస్త్రి మాజీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, అణు భౌతిక శాస్త్రవేత్తగా ముంబైలో ఉన్న టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో 23 సంవత్సరాల కెరీర్ వదిలి 1983లో దేవీపురం ఆలయ పని ఆరంభించారు. అతను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు.



# చాపరాయికి పర్యాటకుల తాకిడి

● పెద్ద సంఖ్యలో వచ్చిన తరలివచ్చిన జనం

డుంబ్రిగుడ రూరల్ , ప్రభాతవార్త :

ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయికి పర్యాటకులు పోటెత్తారు. ఆదివారం కావడంతో పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో జలపాతం పరిసరాల్లో సందడి వాతావరణం కనిపించింది. యువత, చిన్నారులు కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. మరికొందరు ఆహ్లాదకర వాతావరణంలో సెల్ఫీలు దిగారు. ఉత్తరాంధ్ర నుంచి కుటుంబ సమేతంగా పెద్దలు, చిన్నలు అధిక సంఖ్యలో రావడంతో రోడ్డంతా కిటకిటలాడింది. రానున్న రోజుల్లో ఏజెన్సీలోని పర్యాటకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయనుంది. అందుకు తగ్గ చర్యలను అధికారులు చేపట్టనున్నారు. దీనివల్ల స్థానికులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. అలాగే అంజోడాసిల్క్ ఫారం, కోలాపుట్టు, జలతరంగినికి కూడా జనాలు భారీగా తరలివచ్చారు.

# మంత్రి లోకేష్ పర్యటనపై సమీక్ష



● విశాఖ నగరానికి బుధవారం రాక
● జిల్లా పార్టీ కార్యాలయంలో పల్లా అధ్యక్షతన సమావేశం
● హాజరైన ఇతర టిడిపి నేతలు



9లో

# నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి

● ముస్తాబైన శ్రీకృష్ణుడి ఆలయాలు
● ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు



9లో

## మహిళలపై ..
# హింసను ఎదుర్కోవాలి

- వైసిపి నేత, ఎంపి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త

'సేఫ్ హెవెన్స్' ప్రాణాంతకంగా మారినప్పుడు దేశ మహిళలపై హింసను ఎదుర్కోవాలని వైసిపి సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేసారు. ఆసుపత్రులు అభయారణ్యాలు కవాలి, నేరాలు జరిగే ప్రదేశాలు కాదని, కానీ ఒక యువ వైద్యుని విషాదకరమైన హత్య ఒక సత్యాన్ని వెల్లడిస్తుంది. భారతదేశంలో లోతుగా పాతుకుపయిన సామాజిక పక్షపాతాలను ఎదుర్కొనే వరకు ఏ ప్రదేశం మహిళలకు నిజంగా సురక్షితం కాద న్నారు. ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్స్‌లో ఇటీవల కేసు, మహిళల భద్రతకు సంబంధించిన సమస్యల తీవ్రతను, వారు అత్యంత సురక్షితంగా భావించా ల్సిన పరిసరాలలో కూడా వారు ఎదుర్కొంటున్న విస్తృతమైన హింసను గుర్తుచేస్తుంది. చాలా గంటల పాటు డ్యూటీచేసి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఒ యువ ట్రైనీ డాక్టర్‌పై ఆసుపత్రి ఆవరణలో అత్యాచారం చేసి హత్య చేసారు. ఈ భయానక నేరం ఒక వివక్త సంఘటన కాదు, మన సమాజంలోని ప్రతి అంశాన్ని విస్తరించే మహిళలపై హింస విస్తృత అంటువ్యాధిలో భాగం. కేవలం ఒక వారంలో మహిళలపై అత్యాచారం, దాడి, హింస నివేదికలతో దేశం అట్టుడికింది. ప్రతి కథ గతం కంటే మరింత కలవరపెడుతుంది. ఇవి వార్తల్లో కేవలం ఫుట్‌నోట్స్ కాదు, అవి క్రమపద్ధతిలో సగం జనాభాలో విఫలమైన సమాజం స్పష్టమైన నేరారోపణలుగా వివరించారు. మహిళలపై హింస చీకటి సందుల్లోనే కాకుండా కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు ఆన్‌లైన్లో కూడా జరుగుతుంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) వార్షిక నివేదిక భారతదేశంలో మహిళలపై నేరాలు దారుణంగా పెరుగుతున్నాయని వెల్లడించింది. 2022లోనే 445,256 కేసులు నమోదయ్యాయి. ప్రతి గంటలకు దాదాపు 51 ఎఫ్ఐఆర్‌లకు సమానం. 2021-2020 నుంచి డేటా భయంకరమైన పెరుగుదలను బహిర్గతం చేస్తుంది. ప్రతి లక్ష జనాభాకు మహిళలపై నేరాల రేటు 66.4 గా ఉంది. నమోదైన మొత్తం కేసులలో, 18.7 శాతం మహిళలపై దౌర్జన్యానికి పాల్పడే దాడికి పాల్పడ్డాయి, 7.1 శాతం - మిగతా 9లో

## గ్రామసభ నిర్వహించాలంటే..
# వాగులు దాటాల్సిందే..

● ఏడు కిలోమీటర్లు నడిచిన అధికారులు, సచివాలయ సిబ్బంది
● గరుడ పివిటిజి గ్రామంలో సభ ఏర్పాటుకు అష్టకష్టాలు



9లో

## ప్రతి మహిళా సభ్యురాలు..
# లక్షాధికారిగా ఎదగాలి

● విశాఖపట్నం కలెక్టర్ హరేందిర ప్రసాద్
● లక్‌పతిదీదీ కార్యక్రమంలో భాగంగా చెక్కుల పంపిణీ
● ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు సత్కారం




9లో

## పెన్సిల్ మొనపై ..
# బాలమురళీకృష్ణుడి ఆకృతులు !

● సూక్ష్మ కళాకారుడు గట్టెం వెంకటేష్ అద్భుత ప్రతిభ



నక్కపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పెన్సిల్ మొనపై బాల మురళీకృష్ణుడి రూపం అద్భుతంగా ఉంది కదూ. సూక్ష్మకళాకారుడు గట్టెం వెంకటేష్ ఈ రూపాన్ని ఆవిష్కరించారు ఈ కృష్ణాష్టమిని పురస్కరించుకుని పెన్సిల్ మొనపై ఈ ఆకృతులను తీర్చిదిద్దారు. చార్‌కోల్ పెన్సిల్ మొనపై 8.మి.మీ పొడవు 14మి.మీ వెడల్పుతో కృష్ణుడి రూపాన్ని చెక్కారు. వెంకటేశ్ ఇందుకు దాదాపు 5 గంటల సమయాన్ని కేటాయించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన వెంకటేష్ మైక్రో ఆర్టిష్ట్ కళతో 19 ఏళ్ల వయసులోనే గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించాడు. ప్రస్తుతం యూఎస్‌లో ఉంటున్నారు. తన ప్రతిభతో అమెరికా వాసులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నారు. ఈయన కళను పలువురు అభినందించారు.

# సంద్రం వెనక్కి.. శిలలు ముందుకు



● తీరంలో బయటపడ్డ రాళ్లపై టూరిస్టుల సందడి

విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త

బీచ్‌లో ఎగిసిపడే అలలను చూస్తే పెద్దవాళ్లు కూడా పిల్లల్లా మారిపోతారు. సరదాగా నీళ్లలో ఆడుతూ సేదతీరుతారు.

అదే అలలు కాస్త వెనక్కి వెళితే.. రోజు నీళ్లలో మునిగి ఉండే తీరం ఇంకాస్త బయటపడితే.. ఆరుదుగా జరిగే ఇలాంటి సంఘటనే ఆదివారం సాయంత్రం వైజాగ్‌లోని ఆర్కే బీచ్‌లో చోటుచేసుకుంది. సముద్రం దాదాపుగా నాలుగు వందల మీటర్లు వెనక్కి దీంతో తీరంలోని రాళ్లు బయట పడ్డాయి. బీచ్‌లో సేద తీరేందుకు వచ్చిన జనం ఇది చూసి ఆశ్చర్యపోయారు. ఆపై రాళ్లపైకి చేరి సెల్ఫీలు దిగుతూ సందడి చేసారు.

# మరో ఆరుగురు విద్యార్థులు డిశ్చార్జి

● ఒక్కొక్కరికి రూ. 50 వేలు ఆర్థిక సాయం
● అంబులెన్స్‌ల్లో వారి స్వస్థలాలకు తరలింపు
● చర్యలు తీసుకున్న జెసి డాక్టర్ అభిషేక్



9లో

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



గాజువాక, ఆగస్టు, 25, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డ్ పరిధి కణితి కాలనీ కళింగ వీధిలో గల డాలి ప్లే స్కూల్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్కూల్ విద్యార్థి విద్యార్థులతో చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణతో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయులు శిరీష,సుధా, బేబీ,సిబ్బంది, పిల్లల తల్లి తండ్రులు పాల్గొని కృష్ణాష్టమి సంబరాలు జరుపుకున్నారు.

## ఎసెన్సియా ఫార్మా బాధితులను పరామర్శించిన కేఎన్ఆర్

గాజువాక, ఆగస్టు, 25, ప్రభాతవార్త



అచ్యుతాపురం ఎసెన్సియా ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు పరామర్శించారు. ఆదివారం గాజువాక వడ్లపూడి పవన్ సాయి ఆసుపత్రికి వెల్లి పరామర్శించిన అనంతరం నరసింగరావు మాట్లాడుతూ ఈ ప్రమాదం అత్యంత దురదృష్టకర సంఘటన అని అన్నారు. ఈ ప్రమాదం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలయ్యాయని అన్నారు. అచ్యుతాపురం ఎసెన్సియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాజువాక చినగంట్యాడ కూర్మన్నపాలెం వడ్లపూడికి చెందిన సాయికుమార్,జగదీష్,శశికాంత్, ప్రకాష్,శ్రీనివాస్,గంగాధర్,కాశీనాయుడు,సంతోష్ వున్నారని అన్నారు. బాదితులకు మెరుగైన వైద్యం అందించాలని పవన్ సాయి హాస్పటల్ సిఈఓ రామారావుకి చెప్పామని తెలిపారు. కూటమి ప్రభుత్వం సియం చంద్రబాబు వెంటనే స్పందించి స్వల్పంగా గాయాలయిన వారికి ఇరవై ఐదు లక్షలు, తీవ్రంగా గాయాలయిన వారికి యాభై లక్షల రూపాయలు మరణించిన వారికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా హోంమినిష్టర్ అనిత చేతుల మీదుగా అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక బీజేపీ కోకన్వీనర్ సోంబాబు , 87వ వార్డు బీజేపీ అధ్యక్షులు సురేష్ ,86వ వార్డు బీజేపీ అధ్యక్షులు టి.వెంకట్రావు, కార్యదర్శి సంజీవరావు, ఉపాధ్యక్షులు కరణం వెంకట్రావు ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి గాం గంటం...

## మల్లు దొరల సేవా సంఘం బోర్డు ఆవిష్కరణ



గాజువాక, ఆగస్టు, 25, ప్రభాతవార్త

విశాఖ అల్లూరి, గాం గంటం, మల్లు దొరల సేవా సంఘం కార్యాలయం చిరునామా బోర్డును జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు చేతులు మీదగా ఆవిష్కరించారు. ఆదివారం విశాఖ విచ్చేసిన పడాల వీరభద్రరావు స్థానిక భానోజీ తోటలో ఉన్న సంఘం కార్యాలయానికి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లో ప్రథమ పార్లమెంట్ సభ్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు గాం మల్లు దొర కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహం ఏర్పాట్లలో విశాఖ అల్లూరి, గాం గంటం, మల్లుదొరల సేవా సంఘం కీలక పాత్ర వహిస్తుందని, ఈ ఏర్పాట్లకు కన్వీనర్ గా శివంగి నాగేశ్వరరావుని నియమించడం జరిగిందని పడాల వీరభద్రరావు తెలిపారు. అనంతరం న్యూ పోర్టు పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ సిఐ జి. దాలిబాబు కోరిక మేరకు విశాఖ అల్లూరి, గాం గంటం, మల్లుదొరల సేవా సంఘం ఆధ్వర్యంలో స్టేషన్లో మొక్కలు నాటడం జరిగింది. మొక్కలను తూర్పుగోదావరి జిల్లా కడియపులంక నుండి తీసుకువచ్చినట్లు శివంగి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పోతిన వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వరం రామచంద్రబాబు నాయుడు, కార్యవర్గ సభ్యులు కంబాల శంకర్రావు, గుంటు చిట్టిబాబు, శుక్ల కామేశ్వరరావు, కానిస్టేబుల్స్ బి. గోపి, ఎండి మదీనా వలి తదితరులు పాల్గొన్నారు.

## మల్లు దొర విగ్రహ ఏర్పాటు

## కమిటీ గౌరవ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్

గాజువాక, ఆగస్టు, 25, ప్రభాతవార్త



జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఏర్పాటు చేయదలచిన స్వాతంత్ర్య సమరయోధుడు, విశాఖపట్నం తొలి పార్లమెంటు సభ్యుడు గాం మల్లు దొర విగ్రహం ఏర్పాటుకు గౌరవ అధ్యక్షులుగా గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కన్వీనర్ గా జాతీయ సంఘం కార్యదర్శి శివంగి నాగేశ్వరరావు వ్యవహరిస్తారని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలియజేశారు. వీరితోపాటు మరో 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేస్తామని ఆయన ప్రకటించారు. ఆదివారం స్థానిక భానోజీ తోటలోని విశాఖ అల్లూరి, గాం గంటం, మల్లు దొరల సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పడాల వీరభద్రరావు మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, గాజువాక ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులు అంగీకరించారని, ముఖ్యమంత్రికి పంపిన వినతి పత్రాన్ని 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో నమోదు చేసి, దీనిపై చర్యలకు జిల్లా కలెక్టర్ పంపడం జరిగిందని పడాల వివరించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు రాజాసాగి సత్యనారాయణరాజు, కార్యదర్శులు శివంగి నాగేశ్వరరావు, పల్లా భాస్కరమణి, కార్యవర్గ సభ్యులు ఆడారి నాగ సత్యనారాయణ, పోతిన వెంకటేశ్వరరావు, శుక్లా కామేశ్వరరావు, గుంటు చిట్టిబాబు, కంబాల నానాజీ, కంబాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వండి..

# పనులు ప్రారంభించండి..

నక్కపల్లి, ఆగస్టు, 25, ప్రభాతవార్త



ఏపీఐఐసీ సేకరించిన భూములకు సంబంధించి పూర్తిస్థాయిలో రైతులందరికీ పరిహారం చెల్లించిన అనంతరమే పనులు ప్రారంభించాలి తప్ప అంతవరకు పనులు ప్రారంభించడానికి వీలులేదని ఆదివారం మండలంలోని అమలాపురం శివారు మూలపర్ర గ్రామంలో జరిగిన రైతులు సమావేశంలో పలు పార్టీలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మండలం లోని మూలపర్ర గ్రామం లో భూములు, ఇల్లులు కోల్పోయిన రైతులు సమావేశం మాజీ సర్పంచ్ సర్పంచ్ సూరకాసుల గోవిందు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం వారు రైతులు కు ఇవ్వవలసిన పరిహారం, చరాయితి భూములకు, సాగు భూమిలకు,ఇళ్లకు, పూర్తి స్థాయిలో పరిహారం ఇవ్వాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆర్ఎన్ఆర్ ప్యాకేజి ఇవ్వాలని భూమి ఇల్లు గ్రామం లో నివాసం కోల్పోయిన అందరు కి కూడా ఈ ప్యాకేజి వర్తింపజేయాలని అన్నారు. ఒక్కరికి 25 లక్షలు, 10 సెంట్స్ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు కు పూర్తి స్థాయిలో పరిహారం లు ఇచ్చేవరకు ఈ భూములు లో ఏ విధమైన పనులు లు చేయవద్దుని అధికారులకు కోరారు . ఈ కార్యక్రమం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి , మాజీ సర్పంచ్ గొర్ల బాబురావు , యలమంచిలి తాతబాబు , చందనాడ సర్పంచ్ తల్లా భార్గవ్ , అమలాపురం వంక కృష్ణ, తల్లా అప్పలస్వామి, సూరిబాబు రాజు ,పాటిమీద రావి ఈశ్వరరావు, రావి అప్పారావు,పీక్కి రాము, ఎరిపల్లి నాగేష్, అన్ని గ్రామాల రైతులు, మహిళలు, పాల్గొన్నారు.

## మైనార్టీ వర్గాల మనోభావాలను

# దెబ్బతీసే వారిపై చర్యలు తీసుకోవాలి

గాజువాక, ఆగస్టు, 25, ప్రభాతవార్త:



మైనార్టీ వర్గాల మనోభావాలను దెబ్బతీసే వారిపై చర్యలు తీసుకోవాలని చర్చి ఫాస్టర్ పొలారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. జీవీఎంసీ 74 వ వార్డు దయాల్ నగర్ లో క్రీస్తుసంఘం 1987 స్థాపించారు. సుమారు నలభై సంవత్సరాలనుండి వివిధ ప్రాంతాల వారు, వివిధ కులాల వారు సుమారు రెండు వందల కుటుంబాలు ఎలాంటి వివాదాలు లేకుండా ప్రార్ధనలు చేసుకుంటున్నారు. చర్చి బిల్డింగ్ కు వెళ్ళేందుకు రోడ్డు దగ్గర ఇరవై సంవత్సరాల క్రితం బోర్డు ఏర్పాటు చేయటమైనది. ఎన్నో పెళ్ళిళ్ళ ఇతర కార్యక్రమాలుకు హాజరయ్యే వారికి దారి చూపేందుకు బోర్డు ఏర్పాటు చేయగా,పాత దాని స్థానంలో కొత్త బోర్డు శనివారం ఏర్పాటు చేసారు. అయితే స్థానిక కార్పొరేటర్ మున్సిపల్ అధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో వారు ఆ బోర్డును ఆదివారం తెల్లవారుజామున ప్రార్ధన జరుగుతున్న సమయంలో తొలగించడంతో మొత్తం సంఘస్థులందరూ ఏక కంఠంతో ఈ చర్యను ఖండించి ర్యాలీగా వెళ్ళి ఆ బోర్డును యదా స్థానంలో పెట్టారు. రోడ్డు ప్రక్కగా ఎవరికి ఇబ్బంది లేకుండా ఎవరి ప్రైవేటు స్థలంలో కాకుండా బోర్డు ఉంది అని , అనేక రకాల బోర్డులు ఉండగా ఒక్క చర్చి బోర్డు తొలగించడం పట్ల స్థానిక సంఘ నాయకులు, మహిళలు అభ్యంతరం తెలియజేస్తూ, ఇది మైనార్టీల మనోభావాలను దెబ్బతీయడమే కాక, రెచ్చగొట్టే చర్యలా ఉందని తెలియజేశారు. ఈ సంఘటనపై అధికారులు సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ పోలారావు,నాయకులు రాజారావు,విశ్వనాదం, నాగ భూషనం , పెంటారావు, మొదలైన 200 కుటుంబాలు పాల్గొన్నాయి.

# ఆహ్లాదకరమైన వాతావరణం అవసరం

## వీఎంఆర్డీఏ జెసి.రవీంద్ర





విశాఖపట్నం, ఆగస్టు, 25, ప్రభాతవార్త

ఉద్యోగుల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం అవసరమని వీఎంఆర్డీఏ జెసి.రవీంధ్ర అన్నారు...ఆదివారం వీంఆర్డీఏ వ్యవస్థాపక దినోత్సవంను పురస్కరించుకొని పై విధంగా వ్యాఖ్యానించారు. వీఎంఆర్డీఏ ఉద్యోగులకు నిర్వహించబడుతున్న "స్పోర్ట్స్ మీట్ -2024" ను ఆంధ్రా మెడికల్ కళాశాల గ్రౌండ్స్ లో ఎంతో ఉత్సాహంగా సంస్థ ప్రారాంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపేందుకు కార్యదర్శి దాట్ల కీర్తి బ్యాటింగ్ చెయ్యగా, సంయుక్త కమీషనర్ V.రవీంద్ర బౌలింగ్ చేసి క్రికెట్ మ్యాచ్ ను ఇరువురి చేతుల మీదుగా క్రికెట్ పోటీలతో ప్రారంభించబడ్డాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శాంతి స్వరూప్ పాల్గొన్నారు.

## కమనీయం భూదేవి శ్రీదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణం

# వేలాదిగా తరలివచ్చిన భక్తజనం



కసింకోట ఆగస్టు, 25, ప్రభాతవార్త

తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, పల్లపు సోమవారం సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ శిరిడి సాయి మందిర 11వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి సాయినాధుని మందిరంలో ఆదివారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు భక్తులు గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణం వేద మంత్రొచ్చారణలతో అత్యంత వైభవంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తాల మేళాలు చిటికెలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. ఘనంగా ఈ కళ్యాణ మహోత్సవంలో వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం, రాత్రికి భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం జరిపారు ఈ కార్యక్రమంలో గొంతిన నాయుడు, నారిపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కృష్ణాష్టమి వేడుకలు..



నక్కపల్లి, ఆగస్టు, 25, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో ఆదివారం కృష్ణాష్టమి సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు సందర్భంగా గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. మూడు రోజులు పాటు ఈ కార్యక్రమాల కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## ప్రతి మహిళా సభ్యురాలు ఆర్థికంగా ఎదగాలి

**లక్ పతి దీదీ కార్యక్రమంలో భాగంగా మహిళలకు చెక్కును పంపిణీ చేసిన జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి.**

అనకాపల్లి, ఆగస్టు, 25, ప్రభాతవార్త



స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగపరచుకొని వారి జీవనోపాధి మెరుగుపరచుకొవాలని తద్వారా "లక్ పతి దీదీ"(లక్షాధికారైన మహిళా సోదరి)గా ఎదగాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి ఆకాంక్షించారు. మహారాష్ట్రలోని జల్గావ్ లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన "లక్ పతి దీదీ" (లక్షాధికారులు) కార్యక్రమంలో ఆదివారం ఉదయం జీవీఎంసీ హాలు నుండి వర్చ్యువల్ విధానం లో అనకాపల్లి జిల్లా నుండి జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, డి.ఆర్.డి.ఎ. పీడీ శచీదేవి, ఇతర అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఆర్థికంగా ఉత్తమ లక్ష్యాలను సాధించిన సభ్యులను డిఆర్ఓ, ఇతర అధికారుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి సర్టిఫికెట్లను అందజేశారు. 614 మంది స్వయం సహాయక సంఘ సభ్యులు గల 193 సంఘాల సహాయార్థం బ్యాంకు లింకేజి ద్వారా సమకూర్చిన రూ.2.11 కోట్ల విలువ గల మెగా చెక్కును సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మహిళా సభ్యులను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని, తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ లక్షాధికారులుగా ఎదగాలని, మరింత మందికి చేయూత ఇస్తూ ప్రగతి సాధించాలని సూచించారు. ఒక్కో మెట్టు ఎదుగుతూ లక్షలు సంపాదించే స్థాయికి ప్రతి మహిళా సభ్యురాలు ఎదగాలని, దానికి ప్రభుత్వం కల్పించే అన్ని అవశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళల వ్యాపార అభివృద్ధి సాధించి తద్వారా వారి జీవనోపాధి మెరుగు పరచుకొనుటకు అనకాపల్లి జిల్లాలో మొత్తం 40,116 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఉండగా 4,42,432 మంది సభ్యులు ఉన్నారని, జిల్లా నుంచి 67,863 మంది పొటెన్షియల్ లక్ పతి దీదీలను గుర్తించామని డి.ఆర్.డి.ఎ. పీడీ శచీదేవి తెలిపారు. వారందరినీ "లక్ పతి దిది" (లక్షాధికారైన మహిళా సోదరి)గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ., ఎపీడీ, పలువురు ఏపీఎంలు, ఏరియా కో ఆర్డినేటర్లు, సీఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసాద్ మండల్ జయంతి

అనకాపల్లి, ఆగస్టు, 25, ప్రభాతవార్త



బాబు బిందేశ్వర్ ప్రసాద్ మండలి 106 వ జయంతి కార్యక్రమం అనకాపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ఉల్లిపాయల శంకరయ్య గారి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం సహాయ కార్యదర్శి ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రైవేట్ కార్యాలయంలో బాబు బిందేశ్వరి ప్రసాద్ మండల్ 106 వ జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బొట్టా చిన్ని యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బద్దం పైడిరాజు మాట్లాడుతూ ప్రసాద్ మండల్ ఉత్తర బీహార్ లోని మాదేపురా నుండి యాదవ్ భూస్వామి కుటుంబంలో పుట్టి 1968లో బీహార్ ఏడో ముఖ్యమంత్రిగా పనిచేశారని అన్నారు . కానీ 30 రోజుల తర్వాత తన పదవికి రాజీనామా చేశారని, మండల కమిషన్ గా ప్రసిద్ధి చెందిన రెండవ వెనుకబడిన తరగతులు కమిషన్ కు చైర్మన్ గా పనిచేశారని అన్నారు. కమిషన్ నివేదిక భారతీయ జనాభాలో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీలు) అని పిలవబడే ఒక విభాగాన్ని సమీకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న మూర్తి, పల్లా గోవిందా, చందాన కృష్ణరావు, నరిసే చిరంజీవి, కడమంచిలి ప్రసాద్ మరియు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన కృష్ణాష్టమి వేడుకలు



ఆనందపురం, ఆగస్టు, 25, ప్రభాతవార్త

మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం మందిరం నిర్మాణ ప్రదేశంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమాలను నిష్కించిన భక్తదాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9గంటలవరకు భక్తులకు భగవంతుని దర్శనం కల్పించారు. సుమారు మూడు వేల మంది భక్తులు 108 పలకలతో హరి నామ జపం చేశారు. బృందావనం లడ్డుగోపాలుడుకి ఉయ్యాలలో సేవ, 108 మంది ప్రసిద్ధ సంగీత కళాకారులచే సామూహిక భజగోవిందం కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేసారు.

## బిజెపి సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి

### గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్



గాజువాక, ఆగస్టు, 25, ప్రభాతవార్త

వడ్లపూడి మండలంలో కోకన్వీనర్ సోంబాబు ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్య శాల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటో తేదీన ప్రధాని మోదీ జాతీయ అధ్యక్షులు నడ్డా డిల్లీ బిజెపి కేంద్ర కార్యాలయంలో వారి చేతుల మీదుగా నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. రెండో తేదీన ఆయా రాష్ట్రాల అధ్యక్షుల ఆద్వర్యంలో ప్రారంభమవుతుందని అన్నారు. గాజువాకలో ఇరవై వేలకు పైగా సభ్యత్వ నమోదు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 86,87 వార్డుల అధ్యక్షులు వెంకట్రావు ,సురేష్ ,సంజీవరావు, అప్పారావు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారిని దర్శించుకున్న పాడేరు ఎమ్మెల్యేవిశ్వేశ్వరరాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే కు ఘన సత్కారం..



పాడేరు, ఆగస్టు, 25, ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు కి వై సి పి రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షులు గా నియమించి నందున పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే నూతన ఆలయ కమిటీ తరపున ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం ఆలయ కమిటీ సభ్యులు సల్లా రామకృష్ణ,బోనంగి వెంకటరమణ, గబులంగి శంకరరావు,ప్రకాష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రేమ జంటకు అండగా నిలిచిన కంచరపాలెం పోలీసులు

### యువకునికి బేడీలు వేసి ఎన్టీఆర్ జిల్లా పోలీసుల ఓవరాక్షన్

విశాఖ క్రైమ్, ఆగస్టు, 25, ప్రభాతవార్త




ప్రేమించి పెళ్లి చేసుకుని కాపురం చేస్తున్న ప్రేమ జంటకు కంచరపాలెం పోలీసులు అండగా నిలిచారు. అయితే ఈ జంట వ్యవహారంలో ఎన్టీఆర్ జల్లా పోలీసులు యువకునికి బేడీలు వేసి ఓవరాక్షన్ చేయడంతో స్థానిక పోలీసులు మందలించారు. దీంతో కథ సుఖాంతం అయింది. ఆదివారం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరుకి చెందిన యువకుడు, ఎన్టీఆర్ జిల్లాకి చెందిన యువతి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈనెల 8న వీరు పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరూ ప్రస్తుతం కంచరపాలెం పరిధిలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. అయితే ఎన్టీఆర్ జిల్లా పోలీసులకి అమ్మాయి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆమె ఏలూరుకి చెందిన అబ్బాయిని పెళ్లి చేసుకుని విశాఖలో కాపురం చేస్తున్నారని తెలుసుకొని ఎన్టీఆర్ జిల్లా పోలీసులు శనివారం మిస్సింగ్ ఎఫ్ఐఆర్ కాపీతో విశాఖ చేరుకున్నారు. స్థానిక పోలీసులకి సమాచారం ఇవ్వకుండా వారిద్దరిని శనివారం రాత్రి పట్టుకొని, ఏదో పెద్ద నేరం చేసినట్టు యువకుని చేతులకు కాళ్లకు ఎన్టీఆర్ జిల్లా పోలీసులు బేడీలు వేసి తీసుకువెళ్లడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న కంచరపాలెం బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ భయ్యా అక్కడికి చేరుకొన్నారు. స్థానిక పోలీసుల అనుమతి లేకుండా ఎలా వచ్చారని ఎన్టీఆర్ జల్లా పోలీసులను మందలించి ప్రేమ జంటను స్టేషన్కు తీసుకువచ్చారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసులు యువకునికి బేడీలు వేసి ఉండడాన్ని గుర్తించి మందలించడంతో వాటిని ఎన్టీఆర్ జల్లా పోలీసులు తీసేసారు. పెళ్లి చేసుకున్న అమ్మాయి అబ్బాయి ఇద్దరూ మేజర్ లు కాబట్టి, అమ్మాయి తల్లిదండ్రుల మిస్సింగ్ కేసు రీత్యా ఫోటో తీసుకుని వెళ్ళమని సీఐ ఎస్ భాస్కరరావు ఎన్టీఆర్ జిల్లా పోలీసులకు చెప్పారు. యువతి భర్త వద్దనే ఉంటాను అంటున్నప్పుడు ఏ విధంగా బలవంతంగా తీసుకొని వెళ్తారని ఎన్టీఆర్ జిల్లా పోలీసులను సీఐ మందలించారు. ప్రేమ జంట ఇద్దరూ మేజర్లు కాబట్టి చట్ట ప్రకారంగా వ్యవహరించాలని వారికి సూచించారు. ప్రేమ జంటకు కంచరపాలెం పోలీసులు రక్షణ కల్పించడంతో చేసేది లేక ఎన్టీఆర్ జిల్లా పోలీసులు, అమ్మాయి కుటుంబ సభ్యులు వెంట తెచ్చుకున్న రెండు కార్లతో పలాయనం చిత్తగించారు. తమకు అండగా నిలిచిన కంచరపాలెం పోలీసులకు ప్రేమ జంట ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సరదాగా డల్లాపల్లీలో ఆత్మీయ సమ్మేళనం..



పాడేరు, ఆగస్టు, 25, ప్రభాతవార్త

పాడేరు ఎంపీడీఓ సాయి నవీన్ ఆధ్వర్యంలో పాడేరు మండలం ప్రముఖ పర్యాటక ప్రదేశం డల్లా పల్లీ లో మండలం లో విధులు నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బంది,కార్యదర్శులు,ఎంపీడీఓ కార్యాలయం సిబ్బందికి,మండలం లో ఉన్న సర్పంచ్ లతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారంనిర్వహించారు.ఆత్మీయ సమ్మేళనం సందర్బంగా వివిధ ఆటల పోటీలను నిర్వహించి సరదాగా గడిపారు.



## ఘనంగా జరిగిన భోనాల పండగ

**నక్కపల్లి, ఆగస్టు, 25, ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం పెద తీనార్ల గ్రామంలో ఆదివారం బోనాల పండగ ఘనంగా జరిపారు. ప్రతి యేటా ఆగస్టు నెలలో దుర్గమ్మకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రత్యేకంగా గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేస్తారని స్థానికులు తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, భారీ అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఆదర్శప్రాయుడు రాజులు మాస్టర్‌కు
## ములకనపల్లి యువత సత్కారం

**వి.ఆర్.పురం, ఆగస్టు, 25, ప్రభాతవార్త**



మండలంలోని సున్నంవారిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు, వ్రర ప్రముఖులు, ఆదర్శప్రాయుడు, ఆపద్బాంధవుడు సున్నం రాజులు మాస్టర్ ను,ఆయన సతీమణి మాజీ ఎంపిపి నాగమ్మలను ఆదివారం ములకనపల్లి గ్రామంలో యువత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువు మాట్లాడారు. మాస్టర్ తన పదవీ కాలంలో విద్యార్దులు, గ్రామస్తుల కోసం చేసిన సేవలను కొనియాడారు. మాస్టర్ ను సన్మానించి వారిలో స్దానిక సర్పంచ్ సవలం మారయ్యా, ఉపాద్యాయులు,ఉద్యోగులు పండా రాఘవయ్య, నూనె రామకృష్ణ, నూనె ప్రసాద్, ఆసు రాము, నూనె చిన్న బొజ్జి, నూనె జగదీష్, నూనె చిన్న ప్రసాద్, బొగ్గా నాగయ్య, నూనె సుధారాణి, జల్లి కృష్ణయ్య, నూనె రాజు, కారం రాందాస్, నూనె రాంబాబు, నూనె దూలమ్మ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉంటే, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే అమరజీవి సున్నం రాజయ్యకు, వరసకు సోదరుడైన రాజులు మాస్టర్ ఈ నెల 31.న పదవి విరమణ పొందుతున్నారు. 1986 సంలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన రాజులు మాస్టర్ యూటిఎఫ్ సంఘంలో వివిధ పదవులను అలంకరించారు. ఎందరో విద్యార్దులను విద్యావంతులుగా తీర్చిదిద్దిరు.మాస్టర్ చూపిన మార్గంలో నడిచిన ఎందరో విద్యార్దులు నేడు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందారు. ఎందరో పేద విద్యార్దులకు మాస్టర్ తన సంత డబ్బులతో ఉన్నత చదువులు చదివించారు. దగ్గరి బంధువుల్లోని చాలా మందికి ఆయన తన సొంత డబ్బులు వెచ్చించి పెళ్ళిళ్ళు జరిపించి, వారు జీవితంలో స్థిర పడేందుకు ఆర్థిక చేయూత అందించి ఉన్నారు. విద్యార్దులకు విద్యాబుద్దులు నేర్పే ఇదే ఉపాద్యాయ వృత్తిలో ఉండి,తమ తోబుట్టువులు, బంధువులను సైతం పట్టించుకోని ఎదవలున్న ఈ రోజుల్లో, రాజులు మాస్టర్ అందరికి ఆదర్శప్రాయుడే.

## గిరిజన సంక్షేమశాఖ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అల్లూరి జిల్లా నూతన అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులుగా జీవివి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి టి.నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక



**పాడేరు, ఆగస్టు, 25, ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమశాఖ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘంనూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ సంఘం గౌరవ అధ్యక్షులుగా పూర్ణచందర్ రావు.ఎస్,జిల్లా అధ్యక్షులుగా జీవివి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి టి.నాగేశ్వరరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్.రామరాజు పడాల్,అసోషియేట్ ప్రెసిడెంట్ గా పి.ప్రసాదరావు,మహిళా అధ్యక్షురాలిగా,కోశాధికారిగా పి.పందన్న,ఎం.బలరాం లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలు విజయనగరం జిల్లా ప్రధానోపాధ్యాయుల కల సూక్ష్మీనారాయణ, అనకాపల్లి జిల్లా హెచ్ ఏం బావరాజు అప్పారావు పర్యవేక్షణలో ఈ ఎన్నికలు పాడేరు తలరిసింగి ఆశ్రమ పాఠశాల లో జరిగాయి.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



**గొలుగొండ ఆగస్టు, 25, ప్రభాతవార్త**

గొలుగొండ శాఖ గ్రంథాలయంలో ఆదివారం స్థానిక విద్యార్థులను ఆహ్వానించి వారిచే బుక్ రీడింగ్ నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి రాజబాబు తెలిపారు. చదవడం మాకు ఇష్టం కార్యక్రమం ద్వారా విద్యార్థులను గ్రంథాలయానికి తీసుకువచ్చి చదువుపై మక్కువ పెరిగేలా వారిలో చైతన్యం తీసుకొస్తున్నట్లు చెప్పారు. సందర్భంగా విద్యార్థులచే బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ పై అవగాహన కల్పించామన్నారు. పాల్గొన్న విద్యార్థులు నీతి కథలు చదివి వినిపించి వాటి ఆచరణ పై విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించామన్నారు. అదేవిధంగా దేశ నాయకుల జీవిత చరిత్ర లు వారి త్యాగాలపై కథలుగా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలన్నారు.

### వినాయక చవితి మండపాల ఏర్పాటుకి
## సింగిల్ విండో సిస్టమ్ సీపీ డా.శంఖబ్రత బాగ్చి

**విశాఖపట్నం, ఆగస్టు, 25, ప్రభాతవార్త**



కమిషనరేట్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఎక్కువ శ్రమ పడకుండా సులువుగా మండపాలు ఏర్పాటుకు పర్మిషన్లు పొందేందుకు వీలుగా సింగిల్ విండో సిస్టమ్ పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేయదలిచిన నిర్వాహకులు పర్మిషన్లు కోసం అన్ని సంబంధిత శాఖలయిన పోలీసు, జి.వి.ఎం.సీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ సర్వీసెస్ డిపార్ట్మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి వద్ద నుండి ఎన్ఓసి పొంది, మండపాల ఏర్పాటుకు అనుమతులు పొందవలసి ఉంటుంది. ఇకపై అంత శ్రమ పడకుండా ఉండేందుకు సిపి డా.శంఖబ్రత బాగ్చి ఆలోచించి కలెక్టరేట్ నందు పై ప్రతిపాదన చేశారు. విశాఖలో మొట్టమొదటి సారిగా సిపి డా.శంఖబ్రత బాగ్చి ఆలోచనలతో ప్రజలు గణేష్ మండపాల ఏర్పాటుకు సులభముగా అనుమతులు పొందేందుకు అన్ని శాఖలతో కలిపి సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు చేశారు. పోలీసు, జి.వి.ఎం.సీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ సర్వీసెస్ డిపార్ట్మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ తదితర శాఖలకు తిరగకుండా సింగిల్ విండో సిస్టమ్ ద్వారా మండపాల ఏర్పాటుకు అనుమతిని పొందవచ్చును.

## ఆడాకులలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు?

**కొయ్యూరు, ఆగస్టు, 25, ప్రభాతవార్త**



మండలంలోని ఆడాకుల దరి ఓ ప్రధాన కాలువలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు యదేచ్చగా సాగుతున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కాలువలోని ఇసుకను ప్రతిరోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా చుట్టుపక్కల గ్రామాలైన తాండవ, చమ్మచింత, అలాగే మండలంలోని పలు గ్రామాలకు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు పలుమార్లు దాడులు నిర్వహిస్తూ, ప్రత్యేక దృష్టి పెట్టినప్పటికీ, ఆ అధికారుల కళ్ళుగప్పి మరి కొంతమంది రహస్యంగా ఇసుకను తరలిస్తున్నట్టు విమర్శలు వినబడుతున్నాయి. కాలువలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకకై గోతులు తవ్వడం వల్ల, ముున్ముందు నీరు చేరి ప్రమాదాలు చోటు చేసుకోవచ్చునని పలువురు ఆందోళన చెందుతున్నారు.

ప్రతి మహిళా సభ్యురాలు లక్షాధికారిగా ఎదగాలి

### ప్రతి మహిళా సభ్యురాలు..
# లక్షాధికారిగా ఎదగాలి

**విశాఖపట్నం, ఆగస్టు, 25, ప్రభాతవార్త**

స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగపరచుకొని వారి జీవనోపాధి మెరుగుపరచుకొని "లక్ పతి దీదీ"(లక్షాధికారులు)గా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకాంక్షించారు. మహారాష్ట్రలోని జల్గావ్ లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన లక్ పతి దీదీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డి.ఆర్.డి.ఎ. పీడీ, ఇతర అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వర్చ్యువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఆర్థికంగా ఉత్తమ లక్ష్యాలను సాధించిన సభ్యులను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రాలు ఇచ్చారు. బ్యాంకు లింకేజి ద్వారా 155 సంఘాల సహాయార్థం సమకూర్చిన రూ.14.26 కోట్ల విలువ గల మెగా చెక్కును సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని, తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ లక్షాధికారులుగా ఎదగాలని, మరింత మందికి చేయూత ఇస్తూ ప్రగతి సాధించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువులకు ఆన్లైన్ మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు, బ్రాండింగ్ కల్పించి ప్రచారం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఒక్కో మెట్టు ఎదుగుతూ లక్షలు సంపాదించే స్థాయికి ప్రతి మహిళా సభ్యురాలు ఎదగాలని, దానికి ప్రభుత్వం కల్పించే అన్ని అవశాలను ఉపయోగించుకోవాలని హితవు పలికారు. సభ్యులకు అధికారులు అన్ని విధాలుగా సహకరించి అండగా నిలవాలని సూచించారు. మహిళల వ్యాపార అభివృద్ధి సాధించి తద్వారా వారి జీవనోపాధి మెరుగు పరచుకొనుటకు విశాఖపట్నం జిల్లా నుంచి 740 మంది సభ్యులను గుర్తించాలని నిర్దేశించగా.. అనుకున్న దానికంటే మెరుగైన పని తీరు కనబరిచి.. జిల్లా నుంచి 1053 మంది Potential Lakhpati Didieను గుర్తించామని డి.ఆర్.డి.ఎ. పీడీ శోభారాణి తెలిపారు. వారందరినీ లక్ పతి దిది (లక్షాధికారైన మహిళా సోదరి)గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. పీడీ శోభారాణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణపతి, ఎల్డీఎం శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ అధికారి పద్మలత, మైక్రో ఇరిగేషన్ పీడీ, పలువురు ఏపీఎంలు, ఏరియా కో ఆర్డినేటర్లు, సీఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి దందాపై ఉక్కుపాదం

**ఏజెన్సీలో గిరిజన రైతులకు 3 లక్షల 86 వేల 772 మొక్కలు పంపిణీ:**
**1230 కేసులు నమోదు చేసి 1,94,806 కేజీల గంజాయిని సీజ్:**





**పాడేరు, ఆగస్టు, 25, ప్రభాతవార్త**

గంజాయి దందాపై అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. గిరిజన ప్రాంతాన్ని గంజాయి రహితంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారు. గంజాయి అక్రమార్కులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారు. గంజాయి సాగు, వినియోగంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. గంజాయి మాదక ద్రవ్యాల వినియోగం వలన సమాజంలో ఏర్పడే దుష్ప్రభావాలపై అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. గంజాయి సాగును విడిచి పెట్టిన రైతులకు అధికారులు ఉద్యానవన తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. వివిద రకాల పండ్ల మొక్కలు, సిల్వర్ ఓక్, మొక్కలను పంపిణీ చేస్తున్నారు. 2019 నుండి 2024 వరకు 1230 కేసులు నమోదు చేసి 1,94,806 కేజీల గంజాయిని సీజ్ చేసారు. 2019 సంవత్సరంలో 119 కేసులు నమోదు చేసి 19,294 కిలోల గంజాయిని పట్టుకుని 406 మందిని అరెస్టు చేసారు. 2020లో 174 కేసులలో 30,101 కిలోలు గంజాయిని పట్టుకుని 491 మందిపై కేసులు పెట్టారు. 2021 లో 238 కేసులు నమోదు చేసి 65,636 కిలోల గంజాయిని సీజ్ చేసి 790 మందిపై కేసులు పెట్టారు. 2022 లో 244 కేసులు పెట్టి 39,784 కిలోల గంజాయిని,3.35 కిలోల లిక్విడ్ గంజాయిని పట్టుకుని 1001 మందిపై కేసులు పెట్టారు. 2023లో 263 కేసులలో 20,899 కిలోలు గంజాయిని 16.73 కిలలో లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకుని 1116 మంది పై కేసులు నమోదు చేసారు. 2024 లో ఆగస్టు 21వ తేదీ వరకు 192 కేసులు నమోదు చేసి 11,090 కిలోల గంజాయి, 88.15 కిలోల లిక్విడ్ గంజాయిని పట్టుకుని 748 మందిపై కేసులు పెట్టారు.

**100 రోజుల కార్య చరణ ప్రణాళిక:**

గంజాయి నిర్మూలనలో భాగంగా అధికారులు 100 రోజులు కార్య చరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ 12 నుండి ఆగస్టు 22 వరకు 62 కేసులు నమోదు చేసి 4386.85 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. 234 మంది అక్రమార్కులపై కేసులు పెట్టారు. పాడేరు మండలంలో 6 కేసులు హుకుంపేట 1, అరుకు వ్యాలీ 1, అనంతగిరి 5, డుంబ్రిగుడ 1, జి.మాడుగుల 5, ముంచంగిపుటుట 2, పెదబయలు 4, చింతపల్లి 6, అన్నవరం 5, జి.కె. వీధి 5, సీలేరు 1, కొయ్యూరు 3, మారేడుమిల్లి 3, చింతూరు 6, మోతుగూడెం 6, డొంకరాయిలో 2 కేసులు నమోదు చేసారు.

గంజాయి నిర్మూలపై జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించినపుడు గంజాయి సాగు నిర్మూలనపై గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచనలు చేస్తున్నారు. గంజాయి సాగు విడిచిపెట్టిన రైతులకు సిల్వర్ ఓక్, సీతాఫలం, జీడిమామిడి, ఆపకాడో, మెరింగా, డ్రాగన్ ఫ్రూట్ ఆరంజ్, మామిడి మొక్కలు పంపిణీ చేస్తున్నారు. గత ఏడాది కాలంలో ఏజెన్సీలో గిరిజన రైతులకు 3 లక్షల 86 వేల 772 మొక్కలు పంపిణీ చేయగా 4వేల 198 ఎకరాల్లో రైతులు మొక్కలు నాటారు.

## దేశ మహిళలపై జరుగుతున్న హింసను ఎదుర్కోవాలి

7వ పేజీ తరువాయి

అత్యాచారం కేసులు మాత్రమే అయినప్పటికీ ఈ భయంకరమైన గణాంకాలు మాత్రమే సూచిస్తున్నా యి. భయం, అవమానం లేదా సామాజిక ఒత్తిడికారణంగా అసంఖ్యాకమైన కేసులు నిషేధించబడవు. బహుశా మరింత ఇబ్బందికరమైన విషయం ఏమిటంటే, ఈ హింసాత్మక చర్యలు కేవలం ఆకస్మిక ఆవిర్భావాలు మాత్రమే కాఉండా జీవితంలోని ప్రతి అంశంలోను స్త్రీలు ఎదుర్కొంటున్న లోతైన అసమానతలను ప్రతిబింబిస్తాయి. స్త్రీలు సరుకులుగా ఆరినప్పుడు హింస అనేది రోజువారీ సంఘటనగా మారుతుంది. ఈ హింస భౌతిక దాడికి మాత్రమే పరిమితం కాదు, ఇది ఆర్థిక భావోద్వేగ దుర్వినియోగం వరకు విస్తరించింది, ముఖ్యంగా కార్యాలయంలో, శక్తి డైనమిక్స్ తరచుగా మహిళలకు వ్యతిరేకంగా వక్రీక రించబడతాయని, ఇది చట్టపరమైన వైఫల్యం మాత్రమే కాదు, సామాజిక వైఫల్యం, సమానత్వంకోసం మాత్రమే కాఉండా ప్రాథమిక గౌరవం కోసం పోరాడుతూ మహిళలు తరచుగా నిశ్శబ్ద భాధల జీవితాలకు సంకెళ్ళు వేయబడతారు. ప్రతీకారం, ఉద్యోగ నష్టం మరియు పాత్ర హత్యల భయం చాలా మందిని నిశ్శబ్దం చేస్తుంది. ఇది శిక్షార్హత సంస్కృతి వృద్ధి చెందడానికి అనుమతిస్తుంది. ఇది పవర్ డైనమిక్స్ దోపిడీ చేయబడే ఒక దుర్మార్గపు చక్రం, భాధితుడు తరచుగా ఎటువంటి సహాయం లేకుండా మిగిలిపో తాడు.చట్టపర మైన రక్షణలు, పెరుగుతున్న అవగాహన పురోగతిని సూచిస్తున్నప్పటికి, సంఖ్యలు వేరొక కథను చెబుతున్నాయి. దైహిక వైఫల్యం యొక్కకథ, ఇక్కడచట్టాలు ఆచరణలో కంటే సిద్ధాంతంలో ఎక్కువగా ఉన్నాయి. ప్రతి మలుపులోను మహజళల విలువలను తగ్గించే సమాజం ఇది.

## మంత్రి నారా లోకేష్ పర్యటనపై సమీక్షించిన తెదేపా నేతలు

**విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం విశాఖపట్నం వస్తున్న నేపధ్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జిల్లా తెదేపా నేతలతో లోకేష్‌బాబు వచ్చి వెళ్లే వరకు జరిగే కార్యక్రమాలపై సమీక్షించారు. సమీక్ష సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి సీతంరాజు సుధాకర్ జీవిఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ మాజీ కార్పొరేటర్ ఆళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ టు సెర్చ్‌తో సామ్‌సంగ్ గెలాక్సీ ఏ 555జి గెలాక్సి ఏ 35 5జీ

**విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త**

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ గెలాక్సీ ఏ 55 5జీ గెలాక్సీ ఏ 35జీ స్మార్ట్ ఫోన్‌లపై గతంలో ఎన్నడూ చూడని ధరను ప్రకటించింది. గెలాక్సి ఏ 35 5జీ గతంలో ఎన్నడూ చూడనిధరను ప్రకటించింది. సామ్‌సంగ్ ప్రతిష్టాత్మక మొబైల్ ఆవిష్కరణలలో ఉత్తమమైన వాటిని అందజేస్తున్నాయి. ఇప్పుడు సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్‌తో ఇవి వస్తున్నాయి. పరిమితి వ్యవధి ఆఫర్ కింద గెలాక్సి ఏ 55 5జీ నికర ప్రభావంతమైన ప్రారంభ ధర రూ.33999వద్ద, గెలాక్సి ఏ 35 5జీ నికర ప్రభావతంమైనధర రూ.25999 వద్ద అందుబాటులో ఉంటుంది. గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్లు సామ్‌సంగ్ నాక్స్ వాల్ట్ నాలుగు ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్స్‌ను కలిగి ఉన్నాయి. ప్రముఖ బ్యాంకులకు చెందిన క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించి ఈస్మార్ట్ ఫోన్‌లను కొనుగోలు చేసేటవప్పుడు పోందువచ్చు వారు ఆరు నెలల వరకు ఈఎంఐ సదుపాయం ను కూడా పొందవచ్చు.

## గ్రామసభ నిర్వహించాలంటే.. వాగులు దాటాల్సిందే

**కొయ్యూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మారుమూలగల ఓ పీవీటీజీ గ్రామంలో పిఎం జన్మాన్ గ్రామసభ నిర్వహించేందుకు అధికారులు సచివాల సిబ్బంది ఎన్నొ అవస్థలు పడిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అంతాడ పంచాయితీ బంగారమ్మపేట -1 సచివాలయం పరిధిలోని గరుడ అనే పీవీటీజీ గ్రామంలో పియం జన్మాన్ గ్రామసభ నిర్వహించేందకుగాను ఆదివారం సంబంధిత అధికారులు గ్రామసచివాలయం సిబ్బంది సుమారు 7కిలోమీటర్లు దూరం కాలినడకన వాగులు దాటి గ్రామానికి వెళ్లడం జరిగింది. అటుపై గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అంతాడ గ్రామసర్పంచ్ సుర్ల చంద్రరావు ఎంపీటీసీ ఇరవాడ సత్యవాణి, పంచాయితీ సెక్రటరీ డి డి ఓ కేలీల ప్రసాద్ సచివాలయానికి సంబంధించిన సిబ్బంది పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 5 నాగమణి, పంచాయితీ సెక్రటరీ 6 ప్రసాద్, లవరాజు, సర్వే అసిస్టెంట్ పావని వెల్ఫేర్ అసిస్టెంట్ చిట్టిబాబు హెల్త్ అసిస్టెంట్‌తో పాటు సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు తదితరులు హాజరైపీఎం జన్మన్ పథకంలో భాగంగా పివిటిజి గ్రామాల్లో చేపట్టాల్సిన 11రకాల ప్రాథమిక అవసరాల్లో రహదారి ప్రతి ఇంటికి మంచినీటి విద్యుత్తు నైపుణం వికాషం ఇంటింటికి ఆరోగ్యం మెరుగైన జీవనోపాధి ఇంటి వద్దకే మొబైల్ నెట్వర్క్ అందరికీ విద్యాశ్రమం తదితరాలు ఉన్నాయి సౌకర్యాలు కలగాలంటే ప్రధానంగా రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరడం జరిగింది. పివిటిసి గ్రామమైన గరుడ కాలినడకడం వెళ్లి గ్రామసభ నిర్వహించిన సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు.

## సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్సు ప్రధానం

**విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త**

భారతదేశపు ప్రముఖ టైర్ తయారీదారు అయిన సియట్ ముంబైలో జరిగిన సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్ 26వ ఎడిషన్‌తో క్రికెట్ లెజెండ్స్ విశేషమైన విజయాలను వేడుక జరుపుకుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం క్రికెటర్లను ఏకంగా చేసే ప్రపంచ వేదికగా కొనసాగుతోంది. అంతర్జాతీయ దేశీయ క్రికెట్ రంగాల నుంచి అసాధారణమైన ప్రదర్శనలను గౌరవిస్తుంది. ఆర్‌పిజి గ్రూప్ చైర్మన్ హర్ష గోయెంకా మాట్లాడు తూ మేము సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్ 26వ ఎడిషన్‌ను నిర్వహించిన సందర్భంగా క్రికెట్ నైపుణ్యాన్ని వేడుక జరుపుకోవడానికి మా నిబద్ధతను కొనసాగించడం పట్ల మేము ఎంతో గర్వపడుతున్నామన్నారు.గత కొద్ది సంవత్సరాలుగా సియట్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్ల ఆసాదరణ సహకారాన్ని గుర్తించడానికి పర్యాయప దంగా మారాయన్నారు. లక్షలాది మందికి స్ఫూర్తిని ఇచ్చే వారి అభిరుచి అంకితభావం శ్రేష్టత కోసం మేము వందనం చేస్తున్నాము.శాశ్వతబంధాలను ఏర్పరచడానికి క్రికెట్ శక్తి పై మానమ్మకాన్ని పునరుద్ఘాటించాము అని అన్నారు.

## మరో ఆరుగురు విద్యార్థులు డిశ్చార్జి

**పాడేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ఇటీవల విద్యార్దులు తీసుకున్న ఆహారం విషతుల్యమై ఆసుపత్రుల్లో చేరిన మరో ఆరుగురు విద్యార్థులను ఆదివారం డిశ్చార్జి చేశారు. ఈనెల 17వ తేదీన అనకాపల్లి జిల్లా కోటవుర్తల మండలం కైలాస పట్నం గ్రామంలో ఒక అనాథ ఆశ్రమంలో తీసుకున్న ఆహారం విషతుల్యంగా మారి ముగ్గురు విద్యార్థులు చనిపోయిన విషయం మిగిలిన విద్యార్థులందరూ వివిద ఆసుపత్రుల్లో జాయిన్ అయిన విషయం కూడా విధితమే మృతి చెందిన విద్యార్థుల కటుంబీకులకు ఒక్కొక్కరికి 10లక్షల రూపాలయలు చొప్పున ఎక్స్‌సియా అందించడం జరిగింది. అదేవిధంగా తీవ్ర సమస్య ఎదుర్కొంటున్న 44మందికి ప్రభుత్వం యాభై వేలు రూపాయలు చొప్పున ఆర్థిక పరిహారాన్ని అందజేసింది. అందులో భాగంగా కేజీహెచ్ నుంచి చికిత్సన పొందుతున్న ఆరుగురు విద్యార్థ లను డిశ్చార్జ్ చేసి పాడేరు డిజిహెచలో చేర్పించారు. వారి ఆరోగ్యం పూర్తిగా కుదుటపడినందున ఆదివారం సంయుక్త కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ జిల్లా ఆసుపత్రిను సందర్శించి బాదిత విద్యార్థులను పరామర్శించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందజేశారు. అనంతరం ఆరుగురు బాధిత విద్యార్థుల కుటుంబీకులకు ఒక్కొక్కరికి 50వేలు రూపాయలు చొప్పున చెక్కులను 25కేజీలు చొప్పున బియ్యం పౌష్టికాహారం కిట్లను జెసి పిఓ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులను దగ్గరలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ కొండలరావు పిఓ అదేశించారు.చింతపల్లి జీకే వీధి మండలాలకు చెందిన ఆరుగురు విద్యార్థులనువారి స్వగ్రామాలకు అంబులెన్స్‌లో తరలించాలని డిఎంహెచ్వో ను ఆదేశించారు. మెడికవర్ చికిత్స పొందుతున్న మరో ముగ్గురు విద్యార్థులు ఆరోగ్యం కుదుటపడి నందనవారి ని పాడేరు జిజిహెచ్ కు తీసుకువచ్చారు. వారి ఆరోగ్య పరిస్దితిని సమీక్షించే రేపు వారిని డిశ్చార్జి చేసే అవకాశం ఉందని జెసి డా. అభిషేక్ తెలిపారు. డిశ్చార్జ్ అయినా విద్యార్థులను రెండుఅంబులెన్స్‌లలో వారి వారి స్వస్థానాలకు పంపించారు.

### నేడు కూనవరం మండలంలో
## పర్యటించనున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

**- విద్యుత్ లైన్ల పనులకు శంకుస్థాపన**

**కూనవరం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా కూనవరం మండలం నర్సింగపేట- దూగుట్ట మధ్య నున్న విద్యుత్ లైన్లు పనులకు రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి నేడు శంకుస్థాపన చేయనున్నారు. గతంలో నున్న విద్యుత్ లైన్ గోదావరి వరదల సమయంలో భద్రాచలం వద్ద నీటిమట్టం 40.45 అడుగులు చేరితే విద్యుత్ లైన్ మునిగిపోవడంతో కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేసే వారు. ఇప్పుడు నూతనంగా రోడ్డు ప్రక్కన ఎత్తైన ప్రదేశం గుండా విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 60-68 అడుగులకు చేరినా గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయవచ్చు. ఈ మొత్తం మూడున్నర కిలోమీటర్ల పొడవున 70 విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులు పూర్తి జరిగితే కాచవరం, పోచవరం, పోచవరం కాలనీ, పొట్లవాయిగూడెం, దూగుట్ట తదితర గ్రామాలకు గోదావరి వరదల సమయంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా సరఫరా అందించ వచ్చునని ఎడిఎ మలాకి తెలిపారు. అనంతరం కూనవరం టిడిపి కార్యాలయంలో జరిగే విలీన మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే శిరీషాదేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ పాల్గొనున్నారు. కూనవరం, విఆర్‌పురం, ఎటపాక, చింతూరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులతో పాటు మండలాల ముఖ్య నాయకులు హాజరు కానున్నారు.

## నేడు జన్మాష్టమి వేడుకలు

**విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త**




విశాఖ నగరంలో సాగర్ నగర్‌లోని ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమిని ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 25, 26, 27 వ తేదీలలో జరపబడుతున్న ఉత్సవాలలో మొదటిదైన ఆదివారం కార్యక్రమం మంగళహరతితో మొదలయ్యింది తదుపరి ప్రత్యేక భక్త బృందంతో ఉదయం 8గంటల నుంచి అఖండ హరినామ సంకీర్తన మొదలయ్యింది. ఈరోజు ఉత్సవంలో భాగంగా భక్తులు స్వహస్తాలతో స్వామివారిని అభిషేకం చేసుకునే పుణ్య నదులునుంచి సేకరించిన జలాలు మరియు పంచామృతాలు ఉపయోగించడం జరిగింది. వందలాది భక్తులు స్వయంగా స్వామివారిని అభిషేకం చేసు కున్నారు. రాధా దామోదరలు విగ్రహాలను భృందావనం నుంచి తెప్పించిన పట్టు వస్త్రలతోనూ దేశములోని వివిధ ప్రాంతాలనుంచి ప్రత్యేకంగా తెప్పించిన పుష్పాలతో నూఅలకరించారు అత్యంత రమణీయంగా అలంకరిచిన స్వామి వారిని వేలాది మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. మృదువైన ఉయ్యాలలో ఉంచిన బాల గోపాలునిని ఊపుతూ అత్యంతభక్తి పారవశ్యంతో ఉయ్యాల సేవ చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో వివిధ కళాశాలలు నుంచి వచ్చిన విద్యార్థులు ఎన్‌సిపి కేడెట్లు భక్తులు సౌకర్యార్థం సేవ చేశారు. నగరంలోని ప్రముఖ గాయ కులతో ఆలపించబడిన అన్నమయ్య కీర్తనాలు నృత్యకారులు నాట్యాలు ఆకట్టుకున్నాయి. మందిర అధ్యక్షులు సాంబదాస్,పూజ్య నితాయి సేవిని మాతాజి కృష్ణ లీలా ప్రవచనము సందర్శకులను భక్తితో ముంచెత్తాయి.

emtpy file:Layout 1 1/1/02 6:14 AM Page 1



## మరణాలపై సమగ్ర విచారణ జరిపించాలి



పార్వతీపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మన్యం జిల్లాలో ఇటీవల ఒకే ఇంట్లో ఇద్దరు తల్లి కూతుర్లు చనిపోయిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించి, అలాగే ప్రైవేటు ఆసుపత్రిలో దోపిడీలపై కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్.కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జియ్యమ్మవలస మండలం, బట్లల భద్ర గ్రామంలో 24 గంటల వ్యవధిలో తల్లి, కూతురు మృతి చెందిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రిల్లో అందించే వైద్య సేవలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వైద్యాధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ప్రాణాలతో చెలగాట మాడుతున్నారన్నారు. ప్రభుత్వాసుపత్రులు కన్న ప్రైవేటు ఆసుపత్రులో వైద్యం బాగుంటుందని బాధితులు దృష్టి సారించడంతో దీని ఆసరాగా బాధితుల నుంచి బారీ స్థాయిలో వసూళ్ళు చేస్తుండటం జరుగుతుందన్నారు. బాదితులు తమ బాధలను తమ ముందు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఆసుత్రిలో రోగుల నుంచి బారీ స్థాయిలో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు బహటంగా తెలిసినప్పటికీ సంబందిత శాఖాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ఏ ఆసుపత్రిపైన కూడా దర్యాప్తు చేసిన సంఘటన ఇంతవరకు కనిపించలేదనానరు. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పర్యటనలో మన్యం ప్రజలకు సిపిఐ, ఏఐటియుసి, ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఆయనతోపాటు సిపిఐ నాయకులు సింహాద్రి దుర్గారావు పాల్గొన్నారు.

## వెదుళ్లవలసలో 26 మందికి ఉజ్వల గ్యాస్ పంపిణీ



గరివిడి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మంజూరైన గ్యాస్ కనెక్షన్లను మండలంలోని వెదుళ్ళవలస గ్రామంలో 26 మంది లబ్ది దారులైన మహిళలకు ఉచితంగా ఆదివారం పంపిణీ చేశారు. చీపురుపల్లి నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు, వెదుళ్ళవలస మాజీ సర్పంచ్ మన్నెపురి సూర్యనారాయణ, సాగి రంగబాబు, ఎస్.శివ తదితర ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు గ్యాస్ సిలెండర్లు, పొయ్యిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం మహిళలకి అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నారన్నారు. ఉజ్వల పథకాన్ని స్వీకరించిన మహిళలు ప్రభుత్వంకి కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పని డోలి మోతలు.. ఆందోళనలో గిరిజన ప్రజలు



పాచిపెంట, ఆగస్టు 25 ప్రభాతవార్త :

పాచిపెంట మండలం ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు నేటికీ డోలిమోతలు తప్పడం లేదు. మైదాన ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరుకోవాలంటే 15 కిలోమీటర్ల మేర కాలినడకన రోగులను డోలిపై తీసుకురావాల్సిన దుస్థితి నెలకొంది. మండలంలో గల గొట్టూరు పంచాయతీ రిట్లపాడు గ్రామ గిరిజనులు అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన వృద్ధుడును డోలీలతో మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం సోషల్ మాద్యమాలలో హల్చల్ చేస్తుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఏజెన్సీప్రాంత గిరిజనులకు రహదారి సౌకర్యాలు లేకపోవడంతో డోలిమోతలే శరణ్యమవుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి సౌకర్యం లేని గిరిజన ప్రాంత వాసులలో అనారోగ్యం బారిన పడితే అంబులెన్స్ కూడా ఆ గ్రామాలకు వెళ్ళలేని దుస్థితి ఉండటంతో పాటు పీదరు అంబులెన్స్లు కూడా వెళ్ళేందుకు రహదారి సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని రిట్లపాడు గిరిజన గ్రామానికి చెందిన గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తూ డోలీ మోతల దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వారు పడుతున్న హృదయ విచాకర సంఘటనలు సోషల్ మీడియాలో హల్చల్ చేయడం వినిపించింది. ఉదయం రాళ్ళు రప్పల మధ్య అనారోగ్యంతో బాధపడుతునన వృద్దుడును తట్టలో పెట్టి డోలీలు ద్వారా తీసుకొచ్చే దృశ్యాలు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని రిట్లపాడు గిరిజన గ్రామానికి చెందిన గిరిజనులు కోరుతున్నారు.

## శిధిలావస్థకు చేరిన చిట్టి గెడ్డ వంతెన



మక్కువ, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మండలంలోని మార్కొండపుట్టి నుంచి నంద కత్తులు, గైసిల, తుండ పంచాయతీ, నంద పంచాయతీ సుమారు 29 గిరిజన గ్రామాలకు ప్రధాన రహదారి మార్కొండపుట్టి వైపే ప్రయాణించాల్సి ఉంది. గత ప్రభుత్వంలో పలుమార్లు సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ చిట్టిగెడ్డ పైన నూతన వంతెన నిర్మించడం జరగలేదు. వర్షకాలం కారణంగా వంతెన మద్య రంధ్రం పడి కుండిపోవడంతో ఎప్పడు వంతెనను గడ కొట్టుకుపోతుందో ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆ రోడ్డు గుండా ప్రయాణం చేసిన వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్బి అధికారులు స్పందించి నూతన వంతనను ఏర్పాటు చేయాల్సిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## బెహరా కళాశాలలో ముగిసిన పుద్బవ్ ఉత్సవాలు

లక్కవరపుకోట, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మండలంలోని కొట్యాడ గ్రామంలో బెహరా విద్యా సంస్థల ఆవరణలో పుద్బన్ 2024 ఉత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెహరా విద్యా సంస్థల వ్యవస్థాపకులు బెహారా బాస్కరరావు బి.వి.వి ఎస్.దేవి దంపతులు మొదటి రోజు పాల్గొని ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ పుద్బవ్ ఉత్సవ్ కోసం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ టెక్నాలజీ ప్రాజెక్ట్స్ ప్రదర్శనతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి పాఠశాల ప్రతినిధులను విద్యార్థులు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి ప్రయోగాత్మక మోడల్స్ వాటి పనితీరు వాటి ఉపయోగాలను కళాశాల విద్యార్థులు ద్వారా వివరణ్మాతకంగా తెలుసుకుని ఆనందంగం వ్యక్తం చేశారు. పుద్బవ్ ఉత్సవాలు ముగింపు సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కరస్పాండెంట్ విజయ బెహరా మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఎస్.కోట నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కృష్ణామి వేడుకలు




శృంగవరపుకోట, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ఎస్.కోట కౌముది గ్లోబల్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు, సత్యబామ వేష ధారణలు ఆటపాటలతో అందరిని అలరించారు. అనంతరం శ్రీకృష్ణుడు వేషాదారణలతో ఉట్లు కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణుడు శ్రావణమాసం కృష్ణ పక్షం అష్టమి రోజున దేవకీ వసుదేవులకు జన్మించారని అందువల్ల కృష్ణాష్టమి రోజు పెద్దఎత్తున సంబరాలు జరుపుకుంటామని స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మహంతి విద్యార్థులకు చక్కగా వివరించారు. మొత్తం మీద కృష్ణాష్టమి వేడుకలు ప్రిన్సిపాల్ శాంతి మహంతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తూరులో విషాదం

కొత్తవలస, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మండలంలోని కొత్తూరు గొప్పవద్ద ఆదివారం విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొత్తూరు గ్రామానికి చెందిన దుక్క రాధాకృష్ణ (18) ఇంటర్ వరకు చదువుకుని, లారీ క్లీనరుగా పని చేస్తూ వారానికి ఇంటికి వస్తూ వెళుతుంటాడు. వారం నుంచి ఇంటికి రాలేదు ఆదివారం గ్రామంలో దగ్గరలో గల చెట్టు కింద శవమై వెళడుతూ కనిపించినట్లు గ్రామస్తులు పోలీసులకు తెలిపారు. సి.ఐ షణ్ముఖరావుకు సుదర్శనరావులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. హత్య ఆత్మహత్య అని వివరాలు సేకరిస్తున్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## స్కూల్ వాహనాలకు ఫిట్నెస్ పరీక్షలు

మెరకముడిదాం, ఆగస్టు 25 ప్రభాతవార్త :

పాఠశాల, కళాశాల పిల్లలు చేరవేసే వాహనాలకు పిట్నెస్ పరీక్షలు ఆర్టీఓ అధికారులు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు పాఠశాల, కళాశాల యాజమాన్యాల్లో వాహన చోదకుల్లో గుండెల్లో గుబులు పుట్టుకుంది. ఇటీవల పలు వాహనాలను తనిఖీ చేశారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా క్యాబ్లు, ఆటోలు ద్వారా విద్యార్థులకు పరిమితికి మించి వాహన చోదకులు ఎక్కిస్తున్నారు వారిపై చర్యలు తీసుకుంటున్నారు.

## ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన పెరగాలి

### - మంత్రి కొండపల్లి శ్రీనివాస్




విజయనగరం, ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి

చిన్న పిల్లల ఆరోగ్య సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న చిన్న పిల్లల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆయన వైద్యులకు హితవు పలికారు. విజయనగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో ఇండియన్ అకాడమి ఆఫ్ పీడియాట్రిక్స్ హాల్ను మంత్రి శ్రీనివాస్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ పీడియాట్రిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సెమినార్లో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యులకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు జేసీ నాయుడు, డాక్టర్ అనిల్, డాక్టర్ వీఎస్ ప్రసాద్, డాక్టర్ డీవీ శ్రీకాంత్ తదితరులు కూడా పాల్గొన్నారు.



## అక్రమ మద్యం పట్టివేత

బలిజిపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మండలంలోని సుభద్ర గ్రామంలో అక్రమ మద్యం తరలిస్తుండగా ఎస్.ఐ పాపారావు సుభరద గ్రామంలో వైన్షాప్ దగ్గర నుంచి స్కూటీపై 50 మద్యం బాటిళ్ల తరలిస్తుండగా బలిజిపేట పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా యువతి యాభై మద్యం తరలిస్తుండగా బాటిళ్లతో పాటు పట్టుబడిన ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం : ఎమ్మెల్యే తోయక రాజేశ్వరి




గరుగుబిల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయ ఆవరణలో మనోబందు వారి ఆధ్వర్యంలో తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంటు ట్రస్టు వారి సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొని ప్రసంగించారు. మనోబందు, టిటిడిఎస్టిల సంయుక్త నిర్వహణలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. ప్రస్తుతం విపరీతంగా కురుస్తున్న వర్షాలతో వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో ఆరోగ్యంపై అవగామన కల్పించడం, వైద్య సేవలు అందించడం చాలా ఉపయోగకరమన్నారు. మానసిక వ్యాధి బాధితులను మళ్ళీ ఆరోగ్యవంతులుగా మార్చేందుకు చేస్తున్న ప్రయత్నం చాలా మంచిదని సమాజంలో అలాంటి వ్యాధిగ్రస్తులకు మానవత్వంతో సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనానరు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం ముందుకెళుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం అవసరమన్నారు. ఈ సందర్భంగా 276 స్వయం సహయ సంఘాలకు 1224 కోట్ల రూపాయల రుణాన్ని అందించారు. ఉత్తమ విఓఏలకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. అంతకముందు కలెక్టర ఎ.శ్యాప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాలైన వ్యాధులపట్ల అవగాహన చాలా అవసరమని, వ్యాధిని బట్టి వాటి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని, తరుచుగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ విక్రాంత్, చక్రపాణి, మనోబందు ట్రస్టు వ్యవస్థాపకులు భూపతిరాజు రామకృష్ణరాజు, డాక్టర్ డి.పారినాయుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.శ్రీనగేష్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ పెంటపాటి రాజేష్, డాక్టర్లు పాల్గొన్నారు.

## స్టేట్ రన్నింగ్ పోటీలో సత్తా చాటిన శిశు మందిర్ విద్యార్థిని



సాలూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :

శ్రీసరస్వతి శిశుమందిర్ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల పోటీల్లో కూడా తమ సత్తా చాటుతున్నారు. మండలంలోని మామిడి పల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్లో ఐదోతరగతి చదువుతున్న ఇల్లపుదొర గీత రాష్ట్ర స్థాయి ఖలేకూద్ (ఆటల పోటీలు)లో ప్రథమ స్థానం సాధించి, క్షేత్రస్థాయి పోటీలకు ఎంపికైందని తెలుసుకున్న పలువురు ఆమె ప్రతిభ చూసి మెట్టుకుంటున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం పాఠశాల కమిటీ సభ్యులు ఆచార్యులు, మాతాజీలు విద్యార్థిని గీతను అభినందించారు. కాగా రాష్ట్ర ఆరు వందల మీటర్ల పరుగు పందెం బాలల విభాగంలో గీత ప్రథమ స్థానంలో నిలిచి, క్షేత్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. అలాగే విజయవాడలో జరగబోవు క్షేత్రస్థాయి పోటీల్లో కూడా గీత రాణిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రదానాచార్యులు గౌరినాయుడు, సువ్వాడ రామకృష్ణ, కరణం శంకరరావు, తిరుపతిరావు, త్రినాథ, రామారావు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాణి ఆర్ట్స్ 11వ వార్షికోత్సవ వేడుకలు



పార్వతీపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త :

శ్రీవాణి ఆర్ట్స్ 11వ వార్షికోత్సవం సందర్భంగా స్థానికంగా లయన్స్ క్లబ్లో ఉత్తరాంధ్ర స్థాయిలో పౌరాణిక ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీవాణి వ్యవస్థాపక ఫిలిం ఆర్టిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పి.జి.నాయుడు తెలిపారు. సెప్టెంబర్ 22 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏకపాత్రాబినయానికి సంబందించి 25 మందిని మాత్రమే సెలెక్ట్ చేయడం జరుగుతుందని వివరించారు. పోటీలో పాల్గొనదలచిన వారు రెండు పద్యాలు, రెండు డైలాగులను ఆడియో లేదా వీడియో ద్వారా మరిన్ని వివరాలకు 9440012010, 9550754406 నెంబర్లకు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## గ్రామాల్లో సంఘాలు బలోపేతం చేయాలి : ఏపిఎం



కొత్తవలస, ఆగస్టు 25 ప్రభాతవార్త :

గ్రామాల్లో మహిళ సంఘాలు అభివృద్ధి పదంలో బలోపేతం చేయాలని వెలుగు ఏపిఎం జి.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కొత్తవలసలో వెలుగు ఆఫీస్లో ఉత్తమ విఓఏలకు, గ్రామంలో బిఎల్ఓలకు మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంటు, భారత ప్రభుత్వం, ఆద్వర్యంలో వచ్చిన సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగు ఆధ్వర్యంలో వివోఎలు పొదుపు సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులతో పాటు సిసిలు అప్పలస్వామి, సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి అన్నివిధాలుగా కృషి

### - జాయింట్ ఏక్షన్ కమిటి కన్వీనర్ కోసూరు రాంబాబు



విజయనగరం, ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి :

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు జిల్లా విశ్వ బ్రాహ్మణ జాయింట్ ఏక్షన్ కమిటి కన్వీనర్ కోసూరు రాంబాబు అన్నారు. నగరంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం ఆవరణలో ఆదివారం జరిగిన అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే సంక్షేమ ఫలాల సాధనకు అవకాశం ఉంటుందని అన్నారు. వెనుక బడిన విశ్వ బ్రాహ్మణ కులస్తులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపాల్సి ఉందని అన్నారు. కుల వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం శత శాతం సబ్సిడీతో రుణాలు, పరికరాలు మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో ఉన్న విశ్వబ్రాహ్మణుల కోసం కార్పొరేషన్ ఏర్పాటుచేయడంతో పాటు నిధిని కేటాయించాలని ఆయన సూచించారు. విశ్వబ్రాహ్మణులకు చట్టసభల్లో కూడా అవకాశం కల్పించేందుకు ప్రబుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. విశ్వబ్రాహ్మణుల వివాహ పరిచయ వేదికను ఏర్పాటుచేయడం శుభపరిణామమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కాకినాడ ఉమామహేశ్వరరావు, శంభాన లక్ష్మణరావు, ఆవుపాటి నాగభూషణరావు, అండలూరి మోహనరావు, కెల్ల సోమశేఖర్, వెదురుపర్తి గీతా సత్య ఉమాపతి, మంతెన అప్పలరాజు, తరిణి మహేశ్వరరావు, కుప్పిలి శోభన్బాబు, జనా ప్రసాద్, పెదగాడ వెంకట రమణ, మందరపు వరహాచారి, చెరుకూరి శ్రీధర్, చంద్రమౌళి, కందికుప్ప చిన్నబాబు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం

## అశోక్ గజపతితో కేంద్ర మంత్రి భేటీ..!



విజయనగరం, ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి :

కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆదివారం విజయనగరం వచ్చారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్తో కలిసి కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. కొద్ది సేపు జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, టీడీపీ నాయకులు కొండపల్లి భాస్కర నాయుడు తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రికార్డు సృష్టించిన ఎన్డీయే ప్రభుత్వం..!



విజయనగరం, ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్రమంతటా ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ఎన్డీయే ప్రభుత్వం రికార్డు సృష్టించిందని ఆమె పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజయనగరం నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో కూడా గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించామన్నారు. గత ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం ఒక్క గ్రామ సభ కూడా నిర్వహించకుడా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆమె విమర్శించారు. జనసేన నాయకురాలు పాలవలస యశస్వి, టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, ఆల్తి బంగారు బాబు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## మహిళల్ని లక్షాధికారులుగా చేయడమే లక్ష్యం..!

### - మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, ఆగస్టు 25 ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలో 1.22 లక్షల మంది మహిళల్ని, జిల్లాలో ఐదు వేల మంది మహిళల్ని లక్షాధికారులగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆదివారం దేశంలోని అన్ని జిల్లాల మహిళా సమాఖ్యలతో నిర్వహించిన లఖ్పతి దీదీ ఆన్ లైన్ కాన్ఫరెన్స్లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు డీఆర్డీఏ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్తో కలిసి స్వయంశక్తి సంఘాలకు 68.55 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందచేశారు.

## గాయకుడు, ఈవెంట్ మేనేజర్ చంద్రశేఖర్కు ఘన సత్కారం



### అభినందించిన గ్రామ పెద్దలు

నెల్లిమర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన రేలా రే రేలా జానపద కళాకారుడు, నృత్యకారుడు, చందు ఎ టు జెడ్ ఈవెంట్ ఆర్గనైజర్ మల్లపురెడ్డి చంద్రశేఖర్కు విజయ నగరంలో ఆదివారం వెస్ట్రన్ డ్యాన్సర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. డ్యాన్స్ కళను ఆధారం చేసుకుని ప్రజలకు వినోదం కల్పించడంతో పాటు జీవనం సాగేందుకు ఈ కళనే నమ్ముకున్న జిల్లా డ్యాన్స్ కళాకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఈ అసోసియేషన్ ఆదివారం నగరంలోని ఆనంద గజపతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో వల్లూరు డ్యాన్స్ కళాకారుడు మరియు గాయకుడు చంద్రశేఖర్ను ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కళాకారులకు గుర్తింపు కార్డులతో పాటు ప్రమాద భీమా సదుపాయాన్ని కూడా కల్పించారు. ఇందుకు సంబంధించిన గుర్తింపు కార్డులను, భీమా పత్రాలను అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ అసోసియేషన్ ప్రతినిధులు మహేష్, వెంకీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నగర పాలక సంస్థ వైస్ ఛైర్మన్ కోలగట్ల శ్రావణి, ఎయిమ్ విద్యా సంస్థల అదినేత కడగల ఆనంద్కుమార్ తదితరులు హాజరై కళాకారులకు సత్కరించారు. నెల్లిమర్ల మండలం మారుమూల గ్రామం వల్లూరుకు చెందిన మల్లపురెడ్డి చంద్రశేఖర్ను సత్కారం జరగడం పట్ల ఆ గ్రామ పెద్దలు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్కుమార్, పంచాది జగన్నాథం, పంచాది సూరినాయుడు, లెంక సన్యాసిరావు, గ్రామ సర్పంచ్ పంచాది జయలక్ష్మి, ఎంపీటీసి లెంక నాగేశ్వరి తదితరులు అభినందించారు.

## అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల ప్రాణాలకు ముప్పు..?



మెంటాడ, ఆగస్టు 25 ప్రభాతవార్త :

రోడ్డు భవనాలశాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ముప్పువాటిల్లే ప్రమాదంగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే అప్పుడప్పుడు పాములు రోడ్లపై సంచరిస్తాయి. రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న పలువురు పాముకాటుకు గురైన వారు లేకపోలేదు. పాములు రోడ్లపై సంచరించిన అప్పుడు బారీ వాహనాల చక్రాల కిందపడి నలిగిపోతున్నాయి. ముఖ్యంగా ఆంద్ర-గజపతినగరం ప్రధాన రహదారిలో రోడ్లకు ఇరువైపులా పెద్ద పెద్ద వృక్షాలు, పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. వాహనచోదకులకు రోడ్ల మలుపులు గుర్తించక ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లు భవనాలశాఖ రహదారులకు ఇరువైపులా తుప్పలు డొంకలు పేరుకుపోయాయి. జంగిల్ క్లియరెన్స్ చేపట్టాల్సిన రోడ్లు భవనాలశాఖ అధికారులు మిన్నకోవడంతో రోడ్లపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షకాలంలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. వీటికి తోడు రోడ్డు పక్కనే ఉనన చెట్లు గుబురుగా పెరగడంతో రోడ్లపైకి వాలిపోయి రోడ్లను మూసేస్తున్నాయి. మలుపుల వద్ద తుప్పలు డొంకల వల్ల తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లు భవనాలశాఖ రహదారులు అస్తవ్యస్థంగా మారిపోయే ఒకవైపు జంగిల్ మరోవైపు గుంతలు పడ్డ రోడ్లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రతియేటా జంగిల్ క్లియర్న్స్ చేపట్టాల్సిన రోడ్లు భవనాలశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిసుతన్నారని వాహన చోదకులు, పాదచారులు ఆరోపిస్తున్నారు. చింద్రమైన రోడ్డు మరమ్మతులు నోచుకోకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాలు బారిన పడుతున్నారు. గజపతినగరం నుంచి ఆంద్ర వరకు సుమారు 18 కిలోమీటర్లు వరకు రోడ్డుకు ఇరువైపులా విపరీతంగా పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. గతంలో మెంటాడ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి చంపావతి నది ఒడ్డున కాళ్ల కృత్యాలు తీసుకోవడానికి వెళ్ళగా పాము కాటుకు గురైన సంఘటన ఉంది. ఆ రహదారికి ఆనుకుని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, పశువైద్య కేంద్రం, ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయి. ఒక్కొక్కసారి విష సర్పాలు ప్రవేశిస్తున్నాయని వారు అంటున్నారు. ఏదిఏమైనా జంగిల్ క్లియరెన్స్ చేపట్టడబం లేదని ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు.

## నూతన ఎస్ఐగా వి.ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



రామభద్రపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త :

రామభద్రపురం మండలం పోలీస్టేషన్ నూతన ఎస్.ఐగా వి.ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడటమే నా శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అనుమతి లేని రవాణాను నిరోదిస్తానన్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:14 AM Page 1



## ప్రతి సభ్యులు లక్షాధికారులుగా ఎదగాలి



వీరఘట్టం, ఆగస్టు 25 ప్రభాతవార్త :
ప్రతి స్వయం సహాయక సంఘాల సభ్యులు లక్షాధికారులుగా ఎదగాలని, ఇందుకు సంఘాలు తమ వంతు కృషి చేయాలని మాజీ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలిత కుమారి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్‌భాస్కర్, పట్టణశాఖ టీడీపీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణలు అన్నారు. ఆదివారం వెలుగు కార్యాలయంలో జరిగిన లఖ్ పతి దీదీ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ మహారాష్ట్రలోని బలగం గ్రామంలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ పథకం కింద స్వయం సహాయక సంఘాల్లో ఉన్న పేద మహిళలందరినీ లక్షాధికారులుగా చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. మొదటి విడతగా మండలంలోని 74 మహిళా సంఘాలకు చెందిన 786 మంది సభ్యులకు కోటి 35లక్షల రూపాయల చెక్కును ఈ సందర్భంగా వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బల్ల హరిబాబు, తూముల రమేష్, అభిషేక్, ఏపీఎం శివన్నాయుడు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రవి బేకరీలో బూజు పట్టిన కేకులు

### తనిఖీ అధికారుల అలసత్వం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం..!



రాజాం, ఆగస్టు 25 ప్రభాతవార్త :
రాజాం పాలకొండ రోడ్‌లో రవి బేకరీలో నాశిరకం కేకులు, స్వీట్లు కలవరం రేపుతున్నాయి. గతంలో కూడా ఇదే బేకరీలో నాశిరకం స్వీట్లు అమ్ముకం చేయడంలో చేతివాటం ప్రదర్శించారు. ఇప్పుడు కూడా అదే తీరుతో నాశిరకం కేకులు అమ్ముకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆదివారం రవి బేకరీలో ఒక వ్యక్తి తన కుమారుడు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కేకును తీసుకున్నాడు. ఆ కేకును తీరా చూస్తే బూజు పట్టి ఉండడంతో ఒక్కసారిగా ఖంగు తిన్నాడు. వీటిని తింటే విషపూరితంగా మారి ప్రాణాపాయం కూడా జరిగే అవకాశం ఉండడంతో బేకరీ యజమాన్యంపై విరుచుకుపడ్డారు. దీంతో యాజమాన్యం ఏమీ చేయక నీళ్ల నమిలి సమాధానం చెప్పలేకపోయారు. ఇది ముమ్మాటికీ తనిఖీ అధికారుల నిర్లక్ష్యానికి మచ్చుతునక. తక్షణమే ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు ఇలాంటి బేకరీలపై చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు.

## లక్పత్ దీదీలకు జీవనోపాధి రుణాలు : ఏపీఎం



ఆముదాలవలస, ఆగస్టు 25 ప్రభాతవార్త :
మహిళా స్వయం శక్తి సంఘాలతో తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలను గుర్తించి వారి జీవనోపాదులను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి అవసరమైన తోడ్పాటును అందించి, వారికి వ్యక్తిగతంగా ఉమెన్ లెడ్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపీఎం పైడి కూర్మారావు తెలిపారు. ఆదివారం లక్పత్ దీదీలు, సిఆర్‌పీలతో ర్యాలీ నిర్వహించి, అనంతరం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్‌లో మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా సభ్యులందరికీ వినిపించి, అవగాహన కల్పించారు. బాగా పని చేసిన సీఆర్‌పిలను లక్పత్ దీదీలను గుర్తించి మండల సమాఖ్య ప్రతినిధులకు సర్టిఫికేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు తమ్మినేని ధనలక్ష్మి, గొర్ల ఉషారాణితో పాటు మండల సమాఖ్య సిబ్బంది, క్లస్టర్ కోఆర్డినేటర్లు రామప్పడు, రమణ, చంద్రరావు, సుభద్ర, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యం అందించాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త
రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించాలని రిటైర్డ్ సీనియర్ డాక్టర్ మోహన్ రౌళో అన్నారు. స్థానిక గాంధీ పార్కు ఎదురుగా ముత్యాలమ్మ గుడి పక్కన డిఎస్ఆర్ హాస్పిటల్‌ను ప్రారంభించారు. ప్రముఖ జనరల్ ఫిజిషియన్, షుగర్ వ్యాధి నిపుణులు మరియు క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ దల్లి సురేష్‌రెడ్డి వైద్య సేవలందించనున్నారు. డాక్టర్ సత్తి నాగరమ్య కూడా వైద్య సేవలందిస్తారు. అనంతరం మోహన్ రౌళోను ఘనంగా సన్మానించారు. స్థానిక ఆర్‌ఎంపి వైద్యులు డాక్టర్ దల్లి సురేష్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోంపేట ఎంపీపీ నిమ్మన దాసు, డాక్టర్ రంగాల జయప్రకాష్‌రెడ్డి, డాక్టర్ కొనతాల గోవింద్‌రెడ్డి, కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి, సత్తిరెడ్డి, నందికి జాని తదితరులు పాల్గొన్నారు.

## రామ్ గోపాల్ నాయుడు కుటుంబ సభ్యులకు పౌర సన్మానం



సంతబొమ్మాళి, ఆగస్టు 25 ప్రభాతవార్త :
సంతబొమ్మాళి మండలం నగిరిపెంట గ్రామానికి చెందిన ఆర్మీ మేజర్ మల్ల రామ్‌గోపాల్‌నాయుడు ఇటీవల ప్రతిష్టాత్మకమైన కీర్తిచక్ర పురస్కారానికి ఎంపికైన విషయం తెల్సిందే. ఈ మేరకు ఆయన కుటుంబ సబ్యులకు ఆదివారం నరసన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన మంత్రి నర్సింహామూర్తి ఘనంగా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా రామ్‌గోపాల్‌నాయుడు తల్లిదండ్రులు అప్పలనాయుడు, హేమమాలినికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామం నుంచి వెళ్లి భారతదేశానికి సేవలందించి మంచి పేరు తెచ్చారని కొనియాడారు.

## మాదక ద్రవ్యాల రవాణాపై సీఐ నిఘా




రేగిడి, ఆగస్టు 25 ప్రభాతవార్త :
మండలం బూరాడ జంక్షన్ వద్ద ఆదివారం మాదక ద్రవ్యాల రవాణాపై రాజాం రూరల్ సీఐ ఉపేంద్రరావు వాహనాలను తనిఖీ చేశారు. గంజాయి, డ్రగ్స్ వంటివి రవాణాపై దృష్టి సారించారు. ఇటీవల రాజాంలో గంజాయితో పట్టుపడడంతో సీఐ నిఘా ఉంచి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. రేయింబవళ్లు తేడా లేకుండా తమ సిబ్బందితో కార్లు, ఆటోలు, జీపులు, బస్సులు, ఇతర వాహనాలను ఆపి తనిఖీలు చేపడుతున్నారు. మాదకద్రవ్యాలు అమ్మినా, విక్రయించినా చర్యలు తప్పవని అన్నారు. సీఐ ఉపేంద్రతో పాటు హెచ్‌సి శ్రీను సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సాయివినీత్ విద్యా సంస్థలో ఘనంగా ప్రెషర్స్‌డే వేడుకలు



సంతబొమ్మాళి, ఆగస్టు 25 ప్రభాతవార్త :
పూండిలోని సాయి వినీత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ప్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రథమ, సంవత్సరం ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయివినీత్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కె.లీల, డాక్టర్ చాపర కోదండరావు మాట్లాడారు. విద్యార్థి దశ ఎంతో గొప్పదని అన్నారు. దానిని సక్రమంగా ఉపయోగించుకుంటే భవిష్యత్తు ఉజ్వల భరితమై వికసిస్తుందన్నారు. విద్యార్థి జీవితంలో విజయాలు సాధించాలంటే కష్టపడడం మాత్రమే కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు వారు సలహా ఇచ్చారు. సాయి వినీత్ విద్యాసంస్థల డైరెక్టర్ చాపర సాయి వినీత్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయులు నిరంతర కృషితో పాఠాలు బోధిస్తున్నారని అందుకు విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆ ఫలితం మీకు, మీ తల్లిదండ్రులకు, మీ గ్రామానికి, మీ పాఠశాలకు, మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తెస్తుందని అన్నారు. బస్సులో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యంగా మొబైల్స్ వాడకానికి దూరంగా ఉండాలని సూచించారు. చివరగా విద్యార్థులను అభినందిస్తూ తరగతుల తేడా చూడకుండా అన్నదమ్ములు అక్క చెల్లెలుగా కలిసి మెలిసి కళాశాలలో ఉన్నప్పుడే విద్యతో పాటు సంస్కారం కూడా వస్తుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్సులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాయి వినీత్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పూజిత, కళాశాల ప్రిన్సిపాల్ అన్నెపు కైలాసరావు, వైస్ ప్రిన్సిపాల్ జి.సాయిగోపాల్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు



వీరఘట్టం, ఆగస్టు 25 ప్రభాతవార్త :
ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై జి.కళాధర్ హెచ్చరించారు. ఆదివారం మండలంలో తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన పత్రాలు అన్ని తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని ఆయన సూచించారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని కారును డ్రైవ్ చేసేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్‌ను ధరించాలని ఆయన అన్నారు. అలాగే మితిమీరిన స్పీడుతో వాహనాలను నడిపినా, మద్యం సేవించి డ్రైవ్ చేసినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలి

### - రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఆగస్టు 25 ప్రభాతవార్త :
వర్షాకాలంలో పశువులకు ఎక్కువగా వ్యాప్తి చెందే గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధికి ప్రభుత్వం ఉచితంగా అందించే నివారణ టీకాలు తప్పనిసరిగా పాడి రైతులు తమ పశువులకు వేయించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన పశువైద్య సహాయ సంచాలకులు ఎం.లోకనాథం, కురుదు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్‌తో కలిసి గాలికుంటు వ్యాధి, బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి పశువైద్యాధికారులు, సిబ్బంది వచ్చి మీ పశువులకు ఈ వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులు వ్యాధి బారిన పడి వాటికి వైద్యం అందించే కంటే ముందే ఈ వ్యాధి నివారణ టీకాలు వేసుకుంటే వ్యాధి సోకే ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త :
విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సీఐ మీసాల చిన్నంనాయుడు అన్నారు. స్థానిక స్వర్ణభారతి డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఐను ఘనంగా సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ చాట్ల సుజాతరెడ్డి, ఆశి గౌరీశంకర్‌రెడ్డి, చాట్ల రాముసరెడ్డి, ప్రిన్సిపాల్ సందీప్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మహతి కళాకారులకు ఘన సన్మానం



ఇచ్ఛాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త :
హైదరాబాద్ రవీంద్రభారతిలో స్థానిక మహతి కళాకారులకు ఘనంగా సన్మానించారు. జాతీయ తెలుగు సంస్కృతి సేవా సంస్థ తిప్పన ధనుంజయరెడ్డి, పరపటి లింగమూర్తిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ధనుంజయ రెడ్డికి తెలుగు సాంస్కృతిక పురస్కారం, లింగమూర్తిరెడ్డికి ఐరావతం తెలుగు సాంస్కృతిక పురస్కారం అందజేశారు. అవార్డు లభించడం పట్ల నర్తు గంగయ్య, గొనప లక్ష్మణమూర్తి, రంగాల జానకిరామ్‌రెడ్డి తదితరులు అభినందించారు.

## కేంద్ర మంత్రికి ఘన స్వాగతం



రణస్థలం, ఆగస్టు 25ప్రభాతవార్త :
ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు క్యాంపు కార్యాలయానికి ఆదివారం విచ్చేసిన కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఎమ్మెల్యే ఎన్ఇఆర్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు పిన్నింటి వెంకట భానోజీనాయుడు, పిసిని జగన్నాథంనాయుడు, డీజీఎం ఆనందరావు, రౌతు శ్రీనివాసరావు, లంక శ్యామలరావు, లంక ప్రభాకరరావు, మండపాక కనకారావు, ముక్కు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూడు బీజేపీకి లయన్ తమ్మినాన మాధవరావు



కాశీబుగ్గ, ఆగస్టు 25 ప్రభాతవార్త :
శ్రీకాకుళంలో జరిగిన భారతీయ జనతాపార్టీ పాధాధికారుల జిల్లా సమావేశంలో విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు తమ్మినాన మాధవరావును తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. కీ.శే.పీడీజీ లయన్ విశ్వనాథం, కణితి మాజీ ఎంపీ ఆశయాల మేరకు పలాస నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిస్తూ జిల్లా అధ్యక్షులు భిర్లంగి ఉమామహేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జ్ విజయనందరెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావుల సమక్షంలో కండువాలు వేశారు. మాధవరావుతోపాటు నెమలిపురి అప్పారావు, రెంటికోట ఆర్ఎంపి రాజేష్ మంత్ర కూడా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరూ డాక్టర్ కణితి విశ్వనాథం ఆశయాలతో పార్టీని ముందుకు నడిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌ను కలిసిన జెఆర్ పురం ఎస్ఐ చిరంజీవి



రణస్థలం, ఆగస్టు 25 ప్రభాతవార్త :
జెఆర్‌పురం ఎస్ఐగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ చిరంజీవి ఆదివారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన గతంలో ఎచ్చెర్ల ఎస్ఐగా పని చేసి ఇటీవల బదిలీలో జెఆర్‌పురం ఎస్ఐగా వచ్చారు. అలాగే లావేరు ఎస్ఐ జి.లక్ష్మణరావు ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్ర కొడుకులు మృతి




రణస్థలం, ఆగస్టు 25ప్రభాతవార్త
మండలంలోని బంటుపల్లి యునైటెడ్ బ్రేవరీస్ పరిశ్రమ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా, రేగిడిఆమదాలవలస మండలం, ఉప్పరనాయుడువలస గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు కరణం రామకృష్ణ (52) కరణం కిరణ్ కుమార్ (20) అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై శ్రీకాకుళం వైపు వస్తున్న వీరు లారీని డీకొనడంతో ఈ ప్రమాదం సంబవించింది. మృతులను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. జెఆర్‌పురం ఎస్ఐ ఎస్ చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఒకేరోజు గ్రామసభల ద్వారా ప్రజలకు మీరిచ్చిన సందేశం ఏమిటి?

### - కూటమి ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే సూటి ప్రశ్న



పాతపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త :
ఆర్భాటంగా ఒకే రోజు అన్ని గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించినప్పటికీ ప్రజలకు ఇవి ఉపయోగకరం కాదని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గతంలో ఎన్నడూ నిర్వహించిన విధంగా గ్రామసభలు నిర్వహించామని కూటమి ప్రభుత్వ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలకాలని భావిస్తున్నప్పటికీ ఒకే రోజు గ్రామసభను నిర్వహించడం ద్వారా ఉపాధిహామీకి సంబంధించిన అధికారులు అందరూ ప్రతి గ్రామసభకు హాజరు కావడానికి వీలు కాకపోవడం వలన ప్రజలకు ఇవ్వాల్సిన సందేశం, ప్రజల నుంచి ఆయా గ్రామాల సమస్యలు తీసుకునే దిశగా ముందడుగు వేయడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో పనులు చేయాలనే ఆలోచన బాగున్నప్పటికీ ఒకేరోజు గ్రామంలో ఉన్న ప్రతి సమస్య చర్చించడానికి సమయం కూడా లేకుండా గందరగోళంగా గ్రామ సభల నిర్వహణపై ఆమె ప్రభుత్వానికి సూటిగా ప్రశ్నించారు. ఒకే షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించినట్లయితే ఉపాధి హామీ పథకంలో చేయాల్సిన పనులకు సంబంధించిన వివరాలు తెలియజేయడానికి సంబంధిత శాఖ అధికారులు హాజరవ్వడానికి అవకాశం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అభిప్రాయపడ్డారు. హడావుడిగా గ్రామసభలు నిర్వహించి మమ అనిపించడం కాకుండా ప్రజలకు ఉపయోగపడిన కార్యక్రమాలు చేయాలని ఆమె పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మభ్య పెట్టారు గాని వాటిని గాలికొదిలేశారు.



## కదిలిన వైద్య సిబ్బంది

కంచిలి, ఆగస్టు 25 ప్రభాతవార్త :
కంచిలి పిహెచ్‌సి వైద్య సిబ్బందిలో ఎట్టకేలకు కదలిక వచ్చింది. ప్రభాతవార్తలో ప్రచురితమైన కంచిలిలో విషజ్వరాలు కథనంపై ఆదివారం పిహెచ్‌సి సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలు సేకరించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# శ్రీకాకుళం వార్త

## రక్తదానం చేయడం బాధ్యతగా భావించాలి

### - కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు





రణస్థలం, ఆగషు 25ప్రభాతవార్త
ప్రతీఒక్కరూ రక్త దానం చేయడం బాధ్యతగా భావించాలని కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మండల కేంద్రం జెఆర్‌పురం హైస్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం అరే మావ యూట్యూబ్ చానల్ టీమ్ ఆద్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న మరొక ప్రాణాన్ని కాపాడవచ్చునన్నారు. ప్రతీఒక్కరూ రక్తదానం చేయడంలో ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎన్డీయే నాయకులు పిన్నింటి వెంకట భానోజీనాయుడు, పిసిని జగన్నాథంనాయుడు, డీజీఎం ఆనందరావు, విష్వక్సేన్, రౌతు శ్రీనివాసరావు, లంక శ్యామలరావు, లంక ప్రభాకరరావు, మండపాక కనకారావు, యూట్యూబ్ చానల్ సభ్యులు పాల్గొన్నారు.

**శభాష్ సూర్య... :** మండల కేంద్రం జెఆర్‌పురంలో డొక్క సీతమ్మ ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్న జనసేన నాయకుడు గొర్లె సూర్యను కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అభినందించారు. అనంతరం ఆదివారం నాటికి 242వ రోజు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ యువత సేవ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## గ్రామాలకు పూర్వపు వైభవం తీసుకువస్తా..!

### - మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఆగస్టు 25 ప్రభాతవార్త :
టెక్కలి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి పూర్వపు వైభవం తీసుకు వస్తానని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సాగునీరు, త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌళిక సదుపాయాలు కల్పనకు చొరవ చూపాలని అధికారులను సూచించారు. అలాగే ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని గ్రామాల్లో ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నాయో ప్రణాళికలు వేసుకుని తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు. బదిలీలపై వచ్చే అధికారులు చిత్తశుద్ధితో పనులు నిర్వహించి స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దాలని, గడచిన ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామాలు చీకటి మయమయ్యాయని, ఎక్కడ తట్టెడు మట్టేసిన పాపాన పోలేదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటి నుంచి అందరం కలిసి కట్టుగా పని చేసి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



ఆముదాలవలస, ఆగస్టు 25 ప్రభాతవార్త :
ఆముదాలవలస పట్టణంలో కృత్విక్ ఫౌండేషన్ వినోద్ కిడ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 92 మంది యువకులు రక్తాన్ని దానం చేశారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుకోవడానికి ఈ రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. ప్రతి ఏడాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం చేసే వారిని రక్తదాతలుగా పిలవబడడం ఎంతో గొప్ప విషయమన్నారు. రక్తదానం చేసే యువకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండేషన్ తరపున సమాచార అందించగానే పదుల సంఖ్యలో యువకులు వచ్చి మంచి కార్యక్రమం ముందుకు నడిపించారని కొనియాడారు. ఫౌండేషన్ తరపున దాతలు సహకారంతో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వినోద్ కిడ్స్ హాస్పిటల్ డాక్టర్ కూర్మాన వినోద్‌కుమార్ మాట్లాడుతూ సమాజ సేవ చేసేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ రక్తదానం చేసే సమయంలో చాలా మందికి అపోహలు ఉన్నాయని, ఇటువంటి అపోహలు విడనాడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని తెలిపారు. మనిషి ఆరోగ్యవంతంగా జీవించాలంటే రక్తాన్ని దానం చేయడం ఎంతో మంచిదన్నారు. రక్తప్రసరణ సరిగ్గా జరగాలంటే ఏడాదిలో రెండు సార్లు రక్తదానం చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.తాతయ్యలు,డాక్టర్ సి.హెచ్. సుధాకర్, సీపాన హేమమోహన్, వాయుపుత్ర జిమ్ కోచ్ శ్రీనివాసరావు, నేతాజీ, చిగురుపల్లి నవ్య, బమ్మిడి రాము, షన్ముఖ, వి.లక్ష్మణరావు, హరీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పని దినాలను వృధా చేస్తున్న స్వీయ మదింపు పరీక్షల విధానం



ఆముదాలవలస, ఆగస్టు 25 ప్రభాతవార్త :
రాష్ట్ర విద్యాశాఖ అధికారులు స్వీయ మదింపు పరీక్షలను ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఏకంగా ఏడు రోజుల పాటు నిర్వహించాలని ఆదేశాలు జారీచేయడం వలన పాఠశాల పని దినాలు వృధా అవుతాయని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న, ప్రధాన కార్యదర్శి పేడాడ కృష్ణారావు తెలిపారు. గత విద్యా సంవత్సరం వరకు గల ఫార్మెటివ్ మదింపు పరీక్ష విధానం మూడు పనిదినాల్లో నిర్వహించేవారని కానీ ఈ విద్యాసంవత్సరానికి ఫార్మెటివ్ అసెస్‌మెంట్ పేరు మార్చి స్వీయ పరీక్షా విధానం (సెల్ఫ్ అసెస్‌మెంట్) పేరుతో నిర్వహిస్తున్న ఈ పరీక్షలను రోజుకి ఒక సబ్జెక్టు చొప్పున మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల వరకు కేవలం ఒక గంట మాత్రమే నిర్వహించాలని రాష్ట్ర అధికారులు తెల్పడంతో ఏడు రోజులు బోధనకు ఆటంకం కలుగుతుందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పరీక్షలను ఒకటి నుంచి ఐదు తరగతులకు ఐదు రోజులు, 6 నుంచి 10 తరగతుల వరకు ఏడు రోజులు జరపాలని నిర్ణయించడం అశాస్త్రీయమని అన్నారు. ఈ విధంగా నిర్వహించడం కారణంగా విద్యార్థుల కాలాన్ని వృధా చేయడమే కాకుండా, పాఠశాల పనిదినాలు కూడా నిరుపయోగమవుతాయని, కావున గతంలో మాదిరిగా రోజుకు రెండు సబ్జెక్టుల చొప్పున ఉదయం మధ్యాహ్నం నిర్వహించి మూడు పని దినాల్లో సెల్ఫ్ అసెస్‌మెంట్ పరీక్షలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు డిటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ పక్షాన వీరు విజ్ఞప్తి చేస్తున్నారు. అనవసరమైన కార్యక్రమాలతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఇటువంటి విధానాలకు స్వస్తి పలికి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్తమ పద్ధతులపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

కొత్తూరు/పాతపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త :
స్థానిక బాపూజీ సేవా సంస్థ (బ్రెడ్స్) కార్యాలయంలో బ్రెడ్స్-వేదవాహిని ప్రాజెక్ట్ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ ఉత్తమ పద్ధతులపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హైదరాబాద్ వాసన్ సంస్థ ప్రతినిధి డి.కళ్యాణ్‌పాత్రో రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఉత్తమ పద్ధతులు మరియు జీవామృతం, కషాయాల తయారీ, జీడిపంటలు పండించే విధానం, నిత్య పంట పండించే విధానం, నిరంతరం గిరిజన రైతుకు ఆదాయం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తట్టుకునే పంటలు, నాటు (దేవీ) విత్తనం తయారీ, మొక్కలు పెంపకం తద్వారా గిరిజన కుటుంబం ఆరోగ్యం పెంపు, డెమోప్లాట్‌ల విధానం, ఇంటిగ్రేటెడ్ వ్యవసాయ పద్ధతులు, క్యాటిల్ షెడ్ మరియు పశువుల ఎరువు ఉపయోగాలు, తదితర అంశాలపై రెండు రోజుల శిక్షణలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్రెడ్స్ ఏపీపీఐ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వెంకటరమణ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సురేష్‌లతో పాటు ఎన్ఎఫ్ కోఆర్డినేటర్లు, ఎన్‌టైటిల్‌మెంట్ కోఆర్డినేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

26-8pg10.qxd:26-8pg10.qxd 1/1/02 6:01 AM Page 1



# వన్డేల్లో రన్నింగ్ హీరోలు



## టీమిండియాలో అత్యధిక రన్నర్స్
### నంబర్-1గా 18,426 పరుగులతో సచిన్

**ఢిల్లీ:** వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లో పలువురు భారత్ ప్లేయర్లు పరుగుల వరద పారిస్తారు. కొందరు బ్యాట్ పట్టుకుని క్రీజులోకి వచ్చి నిలబడితే ఇక పరుగులు లెక్కపెట్టాల్సిందే. బిపి పెరిగినట్లు స్కోరు అలా అలా పెరిగిపోవతుంటుంది. అటువంటి రన్నింగ్ హీరోలు టీమిండియాలో పలువురు పరుగులతో రికార్డు సృష్టించారు. వన్డే ఇంటర్నేషనల్స్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన టాప్-5 బ్యాటర్లుగా గుర్తింపు తెచ్చుకున్న ప్లేయర్లను గూర్చి తెలుసుకుంటే ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. వన్డేలో భారత్ తరపున అత్యధికపరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు మొత్తం 463 మ్యాచ్‌లోన 452 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 44.83 యావరేజ్‌తో 18,426 పరుగులు చేశాడు. 2010 ఫిబ్రవరిలో గ్వాలియర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో అత్యధిక స్కోరు 200 పరుగులు సాధించాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన మొదటి బ్యాటర్ సచిన్ టెండూల్కర్ రికార్డుల కెక్కాడు. ఇక వన్డేలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ రెండో స్థానంలో ఉన్నాడు 294 మ్యాచ్‌ల్లో 282 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 58.34 యావరేజ్‌తో 13,886 పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు, 72 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు సృష్టించాడు. 2012 మార్చిలో ఆసియా కప్‌లో మిర్పూర్‌లో పాకిస్థాన్‌పై కోహ్లీ అత్యధిక స్కోరు 183 పరుగులు సాధించాడు. ఇక అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో సౌరభ్ గంగూల మూడో స్థానంలో ఉన్నాడు. గంగూల ఇండియా తరపున 308 వన్డేల్లో 297 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 22 సెంచరీలు, 71 హాఫ్ సెంచరీలు చేశాడు. మొత్తంగా 40.95 యావరేజ్‌తో 11,221 పరుగులు చేశాడు. 1999 ప్రపంచ కప్‌లో శ్రీలంకతో టాంటన్‌లో జరిగిన మ్యాచ్‌లో గంగూలీ అత్యధిక స్కోరు 183 పరుగులు చేశాడు. అలాగే వన్డేల్లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ప్రస్తుత భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగో స్థానంలో ఉన్నాడు. 264 మ్యాచ్‌ల్లో 256 ఇన్నింగ్స్‌లు చేసిన రోహిత్ 31 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు చేశాడు. మొత్తంగా 49.23 యావరేజ్‌తో 10,831 పరుగులు చేశాడు. వన్డే చరిత్రలో మూడు డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక ఆటగాడిగా రికార్డులకెక్కాడు. 2014 నవంబరులో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో శ్రీలంకపై అతని అత్యధిక స్కోరు 264 పరుగులు చేశాడు. ఇక రాహుల్ ద్రవిడ్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. ద్రవిడ్ 340 వన్డేల్ల 314 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 12 సెంచరీలు, 82 హాఫ్ సెంచరీలు భాదాడు. 39.15 యావరేజ్‌తో మొత్తం 10,768 పరుగులు చేశాడు. 1999 నవంబరులో హైదరాబాద్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ద్రవిడ్ అత్యధికంగా 132 పరుగుల స్కోరు చేశాడు.



## ఇంగ్లండ్ చేతిలో శ్రీలంక చిత్తు
### తొలి టెస్టులో 5 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ బోణీ కొట్టింది. మాంచెస్టర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో శ్రీలంకపై 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఓవర్ నైట్ స్కోరు 204/6తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక 326 పరుగులకు ఆలౌటైంది.
కమిందు మెండిస్ 183 బంతుల్లో 113 పరుగులు, 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో సెంచరీతో రాణించి ప్రత్యర్థి ముందు మంచి లక్ష్యాన్ని నిర్దేశించేందుకు ప్రయత్నించాడు. ఇంగ్లడ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, మాథ్యూ పాట్స్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. అనంతరం 205 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 57.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. మాజీ కెప్టెన్ జో రూట్ 128 బంతుల్లో 62 పరుగులు, 2 ఫోర్లతో నాటౌట్‌గాను, జేమీ స్మిత్ 48 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్సర్, డాన్ లారెన్స్ 54 బంతుల్లో 34 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్సర్, హ్యారీ బ్రూక్ 68 బంతుల్లో 32 పరుగులు, 4 ఫోర్లతో తలా కొన్ని పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో, ప్రభాత్ జయసూర్య చెరో రెండు వికెట్లు పడగొట్టారు.
మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటి వరకూ రెండు జట్లు స్కోరును చూస్తే శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236/10, ఇంగ్లండ్ 358/10, సెకండ్ ఇన్నింగ్స్‌లో శ్రీలంక 326/10, ఇంగ్లండ్ స్కోరు 205/5గా ఉంది. కాగా ఇరు జట్ల మధ్య లార్డ్స్ వేదికగా ఈ నెల 29వ తేదీ నుండి రెండో టెస్టు మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి.



## టేబుల్ టెన్నిస్‌లో దబాంగ్ ఢిల్లీకి ఓటమి

**ఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో దబాంగ్ దిల్లీకి ఎదురు దెబ్బ తగిలింది. భారత్ స్టార్ ప్యాడ్లర్ సతియన్ జ్ఞానశేఖరన్ సంచలన ప్రదర్శనతో ప్రపంచ 20వ ర్యాంకు ఆటగాడు ఖ్వాద్రి అరుణను ఓడించినా, అతడు ప్రాతినిధ్యం వహిస్తున్న దబాంగ్ దిల్లీకి తొలి మ్యాచ్‌లో ఓటమి తప్ప లేదు. అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ)లో భాగంగా చెన్నైలో యూముంబాతో జరిగిన పోరులో 9-6తో దిల్లీ పారభవంతో ఈ సీజన్‌ను ప్రారంభించింది. పురుషుల సింగిల్స్‌లో సతియన్ 2-1తో ఖ్వాద్రిపై గెలిచినా, మహిళల సింగిల్స్‌లో ముంబై ప్యాడ్లర్ సురిత ముఖర్జీ దియా చిటాలెపై వరుసగా మూడు సెట్లలో గెలిచి ఆ జట్టును పోటీలోకి తెచ్చింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మానవ్ ఠక్కర్, మరియు ద్వయం 2-1తో సతియన్, ఒరవన్‌ను ఓడించారు. అనంతరం ఠక్కర్ 2-1తో అండ్రిస్‌ను చిత్తు చేశాడు. ఇక మహిళల సింగిల్స్‌లో మరియ 1-2తో ఒరవన్ చేతిలో ఓటమి పాలైంది.

## పాక్‌కు ఊహించని షాక్
### తొలి టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లా సంచలనం



**ఢిల్లీ:** టెస్ట్ క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. పాకిస్థాన్‌కు ఊహించని షాక్ తగిలింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న బంగ్లాదేశ్ మోనార్క్ పాకిస్థాన్ జట్టుకు ఝలక్ ఇచ్చి సంచలనం సృష్టించింది. రావాల్సిండి వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్టు మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 10 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 6 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. సౌద్ షకీల్ 141 పరుగులు, మహ్మద్ రిజ్వాన్ 171 పరుగులతో నాటౌట్‌గాను, హసన్ మహమూద్ 70 పరుగులతో రాణించారు. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బంగ్లాదేశ్ 565 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ముష్ఫికర్ అహ్మద్ 191 పరుగులు, షడ్మాన్ ఇస్లాం 93 పరుగులు, నసీం షా 93 పరుగులతో విధ్వంసం సృష్టించారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో బాంగ్లా బౌలర్లు చెలరేగడంతో పాక్ 146 పరుగులకే ఆలౌట్ అయింది. మొహ్మద్ రిజ్వాన్ 51 పరుగులు, మెహిది హసన్ 21 పరుగులు చేశారు. ఇక 30 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ వికెట్ నష్టపోకుండా విజయతీరాలకు చేరింది. పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్‌కు ఇది తొలి టెస్ట్ విజయం కావడం విశేషం. పాకిస్థాన్‌ను వారి సొంతగడ్డపై 10 వికెట్ల తేడాతో మట్టికరిపించిన తొలి జట్టు కూడా బంగ్లాదేశ్ కావడం రికార్డులకెక్కింది. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో బంగ్లాదేశ్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెంటో టెస్టు ఈ నెల 30వ తేదీన రావల్సిండి వేదికగా జరగనుంది.

## వరల్డ్ ఛాంప్‌లో భారత్ రెజ్లర్లకు నిరాశ

**ఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ పురుష రెజ్లర్లకు నిరాశ ఎదురవుతోంది. జోర్డాన్‌లో జరుగుతున్న అండర్-17 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ పురుష రెజ్లర్లు వైఫల్యం చెందుతున్నారు. పురుషుల ఫ్రీ స్టైయిల్ విభాగంలో ఐదుగురు బరిలోకి దిగితే రెండు రోజుల్లో ఒక్కరు తప్ప మిగిలినారెవ్వరూ కూడా క్వార్టర్స్‌కు చేరలేకపోయారు. రెండో రోజున కూడా అవే ఫలితాలు పునరావృతం అయ్యాయి.
110 కిలోల విభాగంలో జస్పూరన్ సింగ్ ఒక్కడే కాంస్య పోరుకు అర్హత సాధించాడు. అయితే తొలి రౌండ్‌లోనే అతడు జపాన్ ప్రత్యర్థి యుకీ యమమొటో చేతిలో ఓటమిపాలయ్యాడు. కానీ యుకీ ఫైనల్ చేరడంతో రెపిచేజ్ రౌండ్‌తో జస్పూరన్ కాంస్య పోరుకు దూసుకెళ్లాడు.

# ఇపిఎఫ్ఒలో పెట్టుబడితో లాభాలెన్నో..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఉద్యోగుల భవిష్య నిధి అంటే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ద్వారా నిర్వహించే పదవీ విరమణ ప్రయోజన పథకం. ఇపిఎఫ్ఒ పథకంలో ఉద్యోగి నిర్దిష్ట కంపెనీలో పనిచేస్తున్న సమయంలో యజమాని, ఉద్యోగి ఇద్దరూ ప్రతి నెలా కొంత మొత్తాన్ని విరాళంగా అందిస్తారు. అది పదవి విరమణ సమయంలో ఉద్యోగి చేతికి వస్తుంది. అయితే ఉద్యోగి తన సహకారంపై పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా పిఎఫ్ వడ్డీ రేటు ఇతర పొదుపు పథకాల కంటే అధికంగా వెళుతుంది. అయితే చాలా మంది ఉద్యోగులకు తెలియని విషయం ఏంటంటే ఉద్యోగులకు వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ (విపిఎఫ్) ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇపిఎఫ్ఒ వాటాలో 12శాతం కంటే ఎక్కువ తీసివేయమని వారి యజమానిని అడగవచ్చు. గరిష్ట విపిఎస్ సహకారం ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్‌లో 100శాతం వరకు ఉంటుంది. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో మీ స్వచ్ఛంద, ఒరిజినల్ ఇపిఎఫ్ విరాళాలు రూ.2.5 లక్షలకు మించి ఉంటే మీరు 10శాతం పెరుగుతూ ఉంటుంది. ప్రాథమిక వేతనం రూ.15వేలు ఉంటే ఇపిఎఫ్ సహకారం కింద నెలకు రూ.2300 కంపెనీ కట్ చేస్తుంది. ఇలా నెలకు రూ.2300, ప్రతి సంవత్సరం కాంట్రిబ్యూషన్‌లో 10శాతం పెరుగుదలతో ఇపిఎఫ్ కింద రూ.కోటి కార్పస్‌ను దాటడానికి 30 సంవత్సరాలు పడుతుంది. 55 సంవత్సరాల వయస్సులో వ్యక్తి 1.07 కోట్ల రూపాయలను విత్‌డ్రా చేసుకో వచ్చు.



ఉంటుంది. ప్రస్తుతం ఇపిఎఫ్ఒ ఉద్యోగులకు వారి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై 8.25శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇపిఎఫ్ఒలో పెట్టుబడి పెడితే బోలెడు లాభాలు. ఇపిఎఫ్ఒ నిబంధనల ప్రకారం ఉద్యోగులు తమ ప్రాథమిక వేతనం, డియర్ నెస్ అలెవన్స్ (డిఎ)లో 12శాతం ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్ఒ)కి జమ చేయవచ్చు. ఉద్యోగుల వాటాతో సమానంగా యాజమాన్యాలు కూడా 12శాతం విరాళం ఇస్తారు. అయితే యాజమాన్యం వాటాలో 8.33శాతం ఉద్యోగుల పెన్షన్ ఫండ్ (ఇపిఎస్)కి, 3.67శాతం ఇపిఎఫ్‌కి అదనపు మొత్తంపై సంపాదించిన వడ్డీపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. 25యేళ్ల వయస్సు ఉన్న వ్యక్తి నెలకు రూ.25వేలు ప్రాథమిక వేతనం రూ.15వేలతో సంపాదిస్తున్నాడనుకుంటే జీతం పెరుగుదల కారణంగా ప్రతి సంవత్సరం ఇపిఎఫ్ సహకారం

# మోసాలను అరికట్టేందుకు ట్రాయ్ కీలక చర్యలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ట్రాయ్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ముఖ్యంగా మెసేజ్‌ల ద్వారా మోసపూరిత కార్యకలాపాల నుంచి వినియోగదారులను రక్షించడానికి వారి విస్తృత ప్రయత్నాలలో భాగంగా నిపుణులు పేర్కొంటున్నారు. టెలిమార్కెటింగ్ కాల్‌లకు సంబంధించి ట్రాయ్ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. సెప్టెంబర్ 30 నుంచి అన్ని టెలిమార్కెటింగ్ కాల్‌లు తప్పనిసరిగా 30140తో ప్రారంభమయ్యే నంబర్‌ల నుంచి ప్రారంభం కావాలని స్పష్టం చేసిది. ఇంకా గత వారం, స్పామ్ కాల్‌లలో పాల్గొనే రిజిస్టర్ కాని వారిని గుర్తించే సామర్థ్యాన్ని పెంచడానికి ట్రాయ్ నవంబర్1 నుంచి పంపిన వారి నుంచి సీవర్ వరకు అన్ని సందేశాల మూలాన్ని గుర్తించడాన్ని తప్పనిసరి చేసింది. టెలికం కస్టమర్లకు ప్రమోషనల్ కాల్స్, మెసేజ్‌లు పంపే అనధికార టెలిమార్కెటింగ్ కంపెనీలను తగ్గించేందుకు ట్రాయ్ తీసుకున్న చర్యలు ముఖ్యమైనవని నిపుణులు చెబుతున్నారు. ప్రచార కంటెంట్‌ను నిర్వహించడం, వినియోగదారులను రక్షించడం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడానికి ట్రాయ్ నిబంధనల దుర్వినియోగాన్ని నిరోధించడా



టెలిమార్కెటర్ల టెలికం వనరులన్నింటినీ డిస్‌కనెక్ట్ చేయాలని, వాటిని రెండేళ్లపాటు బ్లాక్‌లిస్ట్ చేయాలని టెలికం కంపెనీలను ట్రాయ్ ఆదేశించింది. ఈ చర్యలు వినియోగదారుల భద్రతను పెంపొందించడంతో పాటు మోసపూరిత సమాచార ప్రసారాల ప్రభావాన్ని తగ్గించడంలో ట్రాయ్‌కు సంబంధించిన నిబద్ధతను ప్రతిబింబిస్తాయని వివరిస్తున్నారు. మెసేజ్ పంపిన నికి ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని పేర్కొంటున్నారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం ఒక కంపెనీ తన ప్రచార కంటెంట్‌ను తప్పు కేటగిరీకింద నమోదు చేస్తే అలాంటి కంటెంట్ వెంటనే బ్లాక్‌లిస్ట్ చేస్తారు. ఈ నిబంధనలను పదే పదే ఉల్లంఘిస్తే మరింత తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రాయ్ హెచ్చరించింది. పంపిన వారు నిబంధనలను విస్మరిస్తూ పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే, వారి సేవలు ఒక నెల మొత్తం నిలిపివేస్తామని స్పష్టం చేసింది.

## వాణిజ్యం

# చిన్న చిట్కాలతో క్రెడిట్ స్కోర్ పరుగులు..

**ముంబై, ఆగస్టు 25:** క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టిక్కెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టిక్కెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతి నెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించాలి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసి వేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియచేస్తుంది. దాన్ని మరింత పెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమంగా తప్పకుండా సమీక్షించాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్




ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించుకోవచ్చు.

# సెప్టెంబర్‌లో బ్యాంకు సెలవులు..

**ముంబై, ఆగస్టు 25:** ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) విడుదల చేస్తుంటుంది. వినియోగదారులు ఈ సెలవులను గమనించి తమ తమ బ్యాంకు పనులను చేసుకునేందుకు ప్లాన్ చేసుకోవడం మంచిది. లేకుండా మీ సమయం వృధా కావడంతో పాటు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. ఆర్‌బిఐ కేలెండర్ ప్రకారం, సెప్టెంబర్‌లో మొత్తం 14 సెలవులు ఉండనున్నాయి. ఇందు లో శని, ఆదివారాలు సెలవులున్నాయి. వినాయక చతుర్థి, ఈద్ మిలాద్ పండుగలు కూడా సెలవు జాబితాలో చేర్చారు. సెప్టెంబర్ 5, గురువారం శ్రీమంత శంకరదేవ తిథి అస్సోంలో సెలవు. సెప్టెంబర్ 7 శనివారం వినాయక చతుర్థి, సెప్టెంబరు 8 ఆదివారం సెలవు ఒడిషాలో నౌకై పండుగ, సెప్టెంబర్ 13, శుక్రవారం రామ్‌దేవ్ జయంతి, తేజ దశమి రాజస్థాన్‌లో సెలవు. సెప్టెంబరు 14 రెండవ శనివారం కేరళలో ఓనం. సెప్టెంబర్ 15 ఆదివారం సెలవు కేరళలోని తిరువోణం. సెప్టెంబర్ 16, సోమవారం ఈద్ మిలాద్, సెప్టెంబర్ 17, మంగళవారం ఇంద్ర జాత్ర సిక్కింలో సెలవు. సెప్టెంబర్ 18, బుధవారం శ్రీ నారాయణగురు జయంతి కేరళలో సెలవు. సెప్టెంబర్ 21 శనివారం శ్రీ నారాయణగురు సమాది కేరళలో సెలవు. సెప్టెంబర్ 22 ఆదివారం సెలవు. సెప్టెంబర్ 23, సోమవారం బలిదాన్ డే హర్యానాలో సెలవు. సెప్టెంబర్ 28 నాల్గవ శనివారం. సెప్టెంబర్ 29 ఆదివారం సెలవు.




# దేశంలో 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్‌స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం మరిన్ని ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బందిలేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింటన 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కిపైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పుణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటుకానున్నాయి. అలాగే ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఎలక్ట్రిక్ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో మరిన్ని కొత్త ఎలక్ట్రిక్ మోడళ్లను విడుదల చేయడానికి తన ఎలక్ట్రిక్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపచేస్తుందని, ఇది భారతీయ



కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.